సూర్య 19వ వసంతంలోకి ...
www.suryaa.com
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
మంగళవారం | 11 నవంబర్ 2025 | హైదరాబాద్
సంపుటి 19 | సంచిక 21
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...


☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం, కార్తీక మాసం బహుల పక్షం షష్టి ఉ.6.10 వరకు, పుష్యమి రా.12.39, వర్జ్యం ఉ.9.09 నుంచి 10.42 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.20 నుంచి 9.05 వరకు తిరిగి రా.10.29 నుంచి 11.19 వరకు

# ఢిల్లీలో భారీ పేలుడు

● ఐదు కార్లు ధ్వంసం.. ఒకరు మృతి ● భారీగా ఉగ్రవాదుల డంప్ స్వాధీనం ●12 సూట్ కేసులు, పేలుడు పదార్థం ఉన్న బకెట్, 20 టైమర్లు స్వాధీనం ● పుల్వామాకు చెందిన డాక్టర్ ముజమ్మల్‌తో సహా మరికొందరి అరెస్ట్



6లో

ఢిల్లీలోని చారిత్రక ఎర్రకోట (లాల్ ఖిలా) సమీపంలో సోమవారం సాయంత్రం కలకలం రేగింది. ఎర్రకోట మెట్రో స్టేషన్ వద్ద ఉన్న గేట్ నంబర్ 1 సమీపంలో పార్క్ చేసిన ఒక కారులో అకస్మాత్తుగా పేలుడు సంభవించింది. ఈ పేలుడులో ఒకరు మృతి చెందగా, పలువురు గాయపడ్డట్లు తెలుస్తోంది. ఈ పేలుడు ధాటికి ఆ కారు పూర్తిగా దగ్ధమైంది. అంతేకాకుండా, మంటలు వేగంగా వ్యాపించడంతో సమీపంలో పార్క్ చేసి ఉన్న మరో మూడు నుంచి నాలుగు వాహనాలకు కూడా మంటలు అంటుకుని దెబ్బతిన్నట్లు ఢిల్లీ అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపారు.

# ఆగిన 'అందెలు'

● ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ (64) హఠాన్మరణం ● హైదరాబాద్‌లోని నివాసంలో తీవ్ర అస్వస్థత ● గాంధీ ఆసుపత్రిలో చికిత్సకు ముందే కన్నుమూత ● అందెశ్రీ మృతిపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి ● ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు జరపాలని ఆదేశం



తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ జననీ జయ కేతనం రచించిన ప్రముఖ కవి అందెశ్రీ ఇక లేరు. మూడు రోజుల క్రితం ఆరోగ్యానికి గురైన అందెశ్రీని చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారు జామున అస్తమించారు.

వివరాలు లోపలి పేజీల్లో

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు

● సెన్సెక్స్ 319.07 పాయింట్ల నిఫ్టీ 82.05 పాయింట్లు ● 88.71గా డాలరుతో రూపాయి మారకం విలువ



5లో

## నా ప్రసంగం తారుమారు చేశారు : ట్రంప్

● ప్రసంగాన్ని తారుమారు చేయడం ప్రజాస్వామ్యంపై దాడి ● ట్రంప్ ప్రసంగాన్ని తారుమారు చేసినట్లు ఆరోణలు రావడంతో రాజీనామా చేసిన బీబీసీ అధికారులు



6లో

## భారీ పేలుడుతో ఉలిక్కిపడిన దేశ రాజధాని హైదరాబాద్‌లో హైఅలర్ట్

● అనుమానిత వ్యక్తులు, వస్తువులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలన్న పోలీసులు ● అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచన

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## ప్రముఖ కవి అందెశ్రీ ఆకస్మిక
# మృతిపట్ల సీఎం దిగ్భ్రాంతి

● తెలంగాణ సాహితీ శిఖరం నేలకూలిందని వ్యాఖ్య ● జాతిని జాగృతం చేసిన ఆయన కృషి చిరస్థాయిగా నిలిచి ఉంటుందన్న సీఎం ● అందెశ్రీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ● ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్ధన ● అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరపాలని అధికారులకు ఆదేశం

ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ ఆకస్మిక మృతి పట్ల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి చెందారు. తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణను రాసిన అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో, తెలంగాణ రాష్ట్ర సాధనలో జయ జయహే తెలంగాణ గేయం కోట్లాది ప్రజల గొంతుకై నిలిచిందని గుర్తు చేశారు. అందె శ్రీతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర గీతం కొత్త స్వరాలతో రూపకల్పన చేసుకున్నామని, అందెశ్రీతో కలిసి పంచుకున్న ఆలోచనలు, ఆయనతో తనకున్న అనుబంధాన్ని సీఎం ఈ సందర్భంగా స్మరించుకున్నారు.



3లో

## అంతా ఇంతే!




నెలకో ఉప ఎన్నిక వస్తే బాగుండు కడుపు నిండా మద్యం చేతినిండా డబ్బు దొరికేది !

# నేడే ఉప ఎన్నిక పోలింగ్

● ప్రతిష్ఠాత్మకంగా జూబ్లీహిల్స్ ఎన్నికలు.. ● ఈసారైన ఓటింగ్ శాతం పెరిగేనా? ● ఏ పార్టీకి ఓటరు పట్టం కడుతాడనే ఉత్కంఠ ● నవంబర్ 14న తేలనున్న అభ్యర్థుల భవితవ్యం ● అన్నిపార్టీల నేతలు పైరవీలు, తాయితాలతో రాత్రంతా బిజీ బిజీ



రాష్ట్రంలో పలు సందర్భాల్లో ఉప ఎన్నికలు వచ్చాయి. గెలిచేవారు గెలిచారు, ఓడేవారు ఓడారు. అయితే ప్రస్తుతం ఉప ఎన్నిక జరగనున్న జూబ్లీహిల్స్ వీటన్నింటికీ భిన్నం. ఈ ఉప ఎన్నికలో గెలుపు కోసం ప్రధాన రాజకీయ పార్టీలు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ హోరాహోరీగా ప్రచారం నిర్వహించాయి. ఈ ఎన్నికల్లో ఏ పార్టీకి జూబ్లీహిల్స్ ఓటరు పట్టం కడుతాడనేది నవంబర్ 14వ తేదీన వెల్లడికానుంది.జూబ్లీహిల్స్ బైపోల్ రాష్ట్ర రాజకీయాలనే మార్చేస్తుందన్నట్లుంది పార్టీల పంతం చూస్తుంటే. సిట్టింగ్ సీటుని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది బీఆర్ఎస్. రెండేళ్ల పాలనలో కాంగ్రెస్ పార్టీ కి ఈ ఉప ఎన్నిక ఓ విధంగా రెఫరెండమే. ఇక అర్బన్‌లో బలపడుతున్న బీజేపీకి జూబ్లీహిల్స్‌లో గెలిస్తే అది బోనస్సే.


## ELECTRONICS MART INDIA LIMITED

Electronics Mart India Limited

CIN - L52605TG2018PLC126593
**Regd. Office:** D.No: 6-1-91/10, Ground Floor, Telephone Bhavan
Secretariat Road, Saifabad, Hyderabad, Telangana - 500 004
**Email:** communications@bajajelectronics.in, **Ph** : 040-23230244

**Extract of Standalone and Consolidated Financial Results for the First Half-Year and Second Quarter ended 30th Sept 2025**

(Amount in millions of ₹ unless otherwise stated)

| Particulars | STANDALONE | | | | | | CONSOLIDATED | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | Quarter ended | | | Half Year ended | | Year ended | Quarter ended | | | Half Year ended | | Year ended |
| | 30-Sep-25 (Unaudited) | 30-Jun-25 (Unaudited) | 30-Sep-24 (Unaudited) | 30-Sep-25 (Unaudited) | 30-Sep-24 (Unaudited) | 31-Mar-25 (Audited) | 30-Sep-25 (Unaudited) | 30-Jun-25 (Unaudited) | 30-Sep-24 (Unaudited) | 30-Sep-25 (Unaudited) | 30-Sep-24 (Unaudited) | 31-Mar-25 (Audited) |
| Total Income from Operations | 15,926.36 | 17,406.50 | 13,378.07 | 33,332.86 | 32,666.51 | 67,404.13 | 15,926.44 | 17,406.51 | 13,378.15 | 33,332.95 | 32,666.64 | 67,404.46 |
| Profit / (Loss) before tax, after exceptional items | 216.31 | 289.27 | 310.10 | 505.58 | 1,341.77 | 2,160.78 | 216.27 | 288.98 | 310.03 | 505.25 | 1,341.63 | 2,160.43 |
| Profit / (Loss) after tax | 161.46 | 216.46 | 234.17 | 377.92 | 1,003.34 | 1,605.21 | 161.42 | 216.17 | 234.10 | 377.59 | 1,003.20 | 1,604.86 |
| Total comprehensive income for the period | 160.79 | 215.80 | 237.68 | 376.59 | 1,010.35 | 1,602.55 | 160.75 | 215.51 | 237.61 | 376.26 | 1,010.21 | 1,602.20 |
| Equity share capital | 3,847.49 | 3,847.49 | 3,847.49 | 3,847.49 | 3,847.49 | 3,847.49 | 3,847.49 | 3,847.49 | 3,847.49 | 3,847.49 | 3,847.49 | 3,847.49 |
| Other equity | - | - | - | - | - | 11,341.33 | - | - | - | - | - | 11,340.08 |
| **Earnings per equity share (EPES) (Refer Note 8) (Face value of ₹10/- each):** | | | | | | | | | | | | |
| Basic (In absolute ₹ terms) | 0.42 | 0.56 | 0.61 | 0.98 | 2.61 | 4.17 | 0.42 | 0.56 | 0.61 | 0.98 | 2.61 | 4.17 |
| Diluted (In absolute ₹ terms) | 0.42 | 0.56 | 0.61 | 0.98 | 2.61 | 4.17 | 0.42 | 0.56 | 0.61 | 0.98 | 2.61 | 4.17 |

**NOTES:**

1 The unaudited Standalone and Consolidated Financial Results for the Second Quarter ended 30th September 2025 and year-to-date results for the period 01st April 2025 to 30th September 2025 were reviewed by the Audit Committee and approved by the Board of Directors of the Company at their meetings held on Monday, 10th November 2025.

2 The unaudited Standalone and Consolidated financial results for the Second quarter ended 30th September 2025 and year-to-date results for the period 01st April 2025 to 30th September 2025 presented were subjected to a "Limited Review" by the Statutory Auditors of the Company. An unqualified report was issued by them thereon.

3 These unaudited Standalone and Consolidated Financial Results have been prepared in accordance with the recognition and measurement principles laid down in the Indian Accounting Standards (Ind AS) prescribed under Section 133 of the Companies Act, 2013 ('the Act') read with the relevant rules issued thereunder, other accounting principles generally accepted in India and is in compliance with the presentation and disclosure requirements of regulation 33 of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015 (as amended).

4 The Group Company operates in a single reportable segment, viz. Retail and Wholesale sales of consumer durables and electronics products through its retail stores and online platforms. The Chief Operating Decision Maker ('CODM') reviews the results as a whole when making decisions about allocating resources and assessing the performance of the Group.

5 On 29th May 2025, a fire incident occurred at one of the Company's Godowns, resulting in significant damage to inventory valued at ₹81.72 million. The Company lodged an insurance claim for the full amount and recorded the loss as an exceptional item in the previous quarter. In the current quarter, the Company received full and final settlement for ₹75.27 million against the claim, which is recognised as an exceptional item in the Statement of Profit and Loss.

6 The Company, during the quarter, transferred its four "IQ" retail stores located in the states of Telangana and Andhra Pradesh, along with the related trademarks and certain immovable assets, but excluding inventory, for a total consideration of ₹80 million. The gain on disposal of such assets of ₹76.65 million has been recognised as an exceptional item in the Statement of Profit and Loss.

7 From the previous period, the Company has reclassified sell-out scheme incentives and cash discounts received from suppliers from 'Revenue from operations Other operating income' to reduction from 'Purchases of Stock in Trade' in the Standalone & Consolidated Profit and Loss Statement and receivables pertaining to such incentives and discounts from 'trade receivables' to 'other non-financial current assets" in the Standalone & Consolidated Balance Sheet in accordance with the applicable accounting standards, since such incentives and discounts are directly associated with inventory purchases and are not in exchange for any distinct goods or services by the Company to the such suppliers. The consequent adjustments made to the comparative financial information are not considered material to these financial results.

8 The EPES for quarters and half years are not annualised.

9 The detailed Un-Audited Standalone and Consolidated Financial results are available on the websites of the Stock exchanges (www.nseindia.com and www.bseindia.com) and the website of the Company at https://investors.electronicsmartindia.com/financials.

**By Order of the Board of Directors**
**for Electronics Mart India Limited**

**Sd/-**
**Pavan Kumar Bajaj**
Chairman & Managing Director
DIN: 07899635

**Date :** 10th November 2025
**Place:** Hyderabad

BAJAJ ELECTRONICS | KITCHEN STORIES | AUDIO & BEYOND | ELECTRONICS MART | EASY KITCHENS

https://electronicsmartindia.com



"ప్రశ్నించడం విజ్ఞానానికి మొదటి అడుగు."
- ఐజాక్ న్యూటన్



"జ్ఞానం అన్వేషణతో పెరుగుతుంది."
- గలిలియో గలిలీ



"కల్పన శాస్త్రానికి ఇంధనం."
- ఆల్బర్ట్ ఐన్‌స్టీన్



# నేడే ఉప ఎన్నిక పోలింగ్

● ప్రతిష్టాత్మకంగా జూబ్లీహిల్స్ ఎన్నికలు.. ● ఈసారైన ఓటింగ్ శాతం పెరిగేనా? ● ఏ పార్టీకి ఓటరు పట్టం కడుతాడనే ఉత్కంఠ
● నవంబర్ 14న తేలనున్న అభ్యర్థుల భవితవ్యం ● అన్నిపార్టీల నేతలు పైరవీలు, తాయితాలతో రాత్రంతా బిజీ బిజీ



హైదరాబాద్ : రాష్ట్రంలో పలు సందర్భాల్లో ఉప ఎన్నికలు వచ్చాయి. గెలిచేవారు గెలిచారు, ఓడేవారు ఓడారు. అయితే ప్రస్తుతం ఉప ఎన్నిక జరగనున్న జూబ్లీహిల్స్ వీటన్నింటికీ భిన్నం. ఈ ఉప ఎన్నికలో గెలుపు కోసం ప్రధాన రాజకీయ పార్టీలు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ హోరాహోరీగా ప్రచారం నిర్వహించాయి. ఈ ఎన్నికల్లో ఏ పార్టీకి జూబ్లీహిల్స్ ఓటరు పట్టం కడుతాడనేది నవంబర్ 14వ తేదీన వెల్లడికానుంది.

అన్ని పార్టీలకు ప్రతిష్టాత్మకమే

జూబ్లీహిల్స్ బైపోల్ రాష్ట్ర రాజకీయాలనే మార్చేస్తుందన్నట్లుంది పార్టీల పంతం చూస్తుంటే. సిట్టింగ్ సీటుని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది బీఆర్ఎస్. రెండేళ్ల పాలనలో కాంగ్రెస్ పార్టీ కి ఈ ఉప ఎన్నిక ఓ విధంగా రెఫరెండమే. ఇక అర్బన్‌లో బలపడుతున్న బీజేపీకి జూబ్లీహిల్స్‌లో గెలిస్తే అది బోనస్సే. ఒక్క నియోజకవర్గ ఎన్నిక తెలంగాణ రాష్ట్ర రాజకీయాన్ని ప్రభావితం చేస్తోందనడంలో సందేహం లేదు. జూబ్లీహిల్స్ బైపోల్ కొత్త సమీకరణాలకు తెరలేపనుంది. అన్ని పార్టీల నేతలూ ప్రచారాన్ని హోరెత్తించారు. ఈ ఎన్నికను చావోరేవో అన్నట్లే తీసుకున్నాయి ప్రధాన రాజకీయపక్షాలు..ఓట్ ప్లీజ్ అంటూ జూబ్లీహిల్స్‌లో ప్రతీ ఇంటి తలుపు తట్టాయి ప్రధానపార్టీలు. బస్తీలు, వార్డులను చుట్టేశాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో జరుగుతున్న ఉప ఎన్నికను మూడుపార్టీలూ సవాలుగా తీసుకున్నాయి. సిట్టింగ్ సీటు కావటంతో సెంటిమెంట్‌తో కొడుతోంది బీఆర్ఎస్. గోపీనాథ్ సతీమణి సునీతకు టికెట్ ఇచ్చిన బీఆర్ఎస్‌కి ఈ ఎన్నిక అత్యంత కీలకంగా మారింది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చాక జరిగిన కంటోన్మెంట్ బైపోల్‌లో.. సిట్టింగ్ సీటుని దక్కించుకోలేకపోయింది బీఆర్ఎస్. అందుకే జూబ్లీహిల్స్ విషయంలో ఆ పార్టీ పట్టుదలగా ఉంది. గత ఎన్నికల్లో మద్దతిచ్చిన ఎంఐఎం ఈసారి కాంగ్రెస్‌వైపు ఉండటంతో.. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రచారాన్ని హోరెత్తిస్తోంది గులాబీపార్టీ. బీఆర్ఎస్ ముఖ్యనేతలంతా ప్రచారంలోకి దిగిపోయారు. ఈ ఉప ఎన్నికల్లో గెలిచి.. తమ సత్తా చాటాలని నిర్ణయించింది. అంతేకాదు.. జూబ్లీహిల్స్‌లో గెలుపు ద్వారా రేవంత్ ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందని ప్రజల్లోకి తీసుకు వెళ్లాలనే విధంగా ఆ పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. ఆ క్రమంలో రేవంత్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించింది. అంతేకాదు.. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనల్లో విశ్వనగరం హైదరాబాద్ పరిస్థితి ఎలా ఉందనే అంశాన్ని ఆ పార్టీ ప్రజల్లోకి చాలా బలంగా తీసుకు వెళ్లింది. అదే విధంగా బీజేపీ సైతం తమ అభ్యర్థి గెలుపు కోసం గట్టిగానే ప్రచారం నిర్వహించింది. మరి ఏ పార్టీ అభ్యర్థి గెలుస్తారనేది తెలియాలంటే మాత్రం నవంబర్ 14 వ తేదీ వరకు ఆగాల్సిందే.

కాంగ్రెస్, బీఆర్ఎస్ ఫైట్‌లో సమీకరణాలు కలిసొస్తే తమకు బోనస్సేనకుంటోంది బీజేపీ. కమలంపార్టీ ముఖ్యనేత లంతా జూబ్లీహిల్స్‌లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. పదేళ్ల అధికారంలో బీఆర్ఎస్ చేసిందేమీ లేదని, రెండేళ్లలో కాంగ్రెస్ హామీలు నిలబెట్టుకోలేకపోయిందని ప్రజల్లోకెళ్తున్నారు. కాంగ్రెస్ పార్టీ మైనారిటీ ఓటర్లపై నమ్మకం పెట్టుకుంటే.. దానికి రివర్స్ స్ట్రాటజీలో వెళ్తున్నారు కమలంపార్టీ నేతలు. జూబ్లీహిల్స్ బైపోల్‌లో 58మంది అభ్యర్థులు బరిలో ఉన్నా.. మూడుపార్టీల మధ్యే గట్టి పోటీ నడుస్తోంది. గ్రేటర్ సిటీకి గుండెకాయలాంటి నియోజకవర్గంలో ఎలాగైనా పాగా వేయాలన్న పట్టుదలతో వ్యూహాలకు పదునుపెడుతున్నాయి ప్రధానపార్టీలు..

4 లక్షల మంది ఓటర్లు

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో ఓటింగ్ శాతం ఈసారి కీలకంగా మారనుంది. ఈ నియోజకవర్గంలో సుమారు 4 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. అయితే ఈ సంఖ్య పూర్తి స్థాయిలో పోలింగ్ జరిగే రోజును బట్టి ఆధారపడి ఉంటుంది. సాధారణంగా ఆదివారం రోజున పోలింగ్ జరిగితే, ప్రజలు ఎక్కువగా పాల్గొనే అవకాశం ఉంటుంది. కానీ ఈసారి మంగళవారం రోజున పోలింగ్ జరుగుతుండటంతో ఉద్యోగులు, వ్యాపారవేత్తలు వంటి వర్గాలు ఓటు వేయడానికి పెద్ద ఎత్తున రావడం కష్టమేనని అంచనా వేస్తున్నారు.

సామాజిక వర్గాల వారిగా..

నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు: 4,01,365కాగా వీరిలో బీసీలు: 1.50-1.80 లక్షలు, ముస్లింలు: 96,500, ఎస్సీలు: 26,000, కమ్మ: 17,000, రెడ్డి: 18,000, యాదవులు: 15,000, క్రిస్టియన్లు: 10,000, పురుషులు: 2,08,561, మహిళలు: 1,92,779, నోటిఫికేషన్ తర్వాత పెరిగిన ఓటర్లు: 2,383, అసెంబ్లీ ఎన్నికల తర్వాత పెరిగిన ఓటర్లు16,100, ఇతరులు: 25 ,కొత్త ఓటర్లు: 12,380 (18-19 ఏళ్లు) 30 ఏళ్ల లోపు ఓటర్లు: 29,880, సెటిలర్లు: 34000-4000

రాష్ట్రంలోని మిగతా ప్రాంతాలతో పోలిస్తే నగరంలోని నియోజకవర్గాల్లో ఎప్పుడూ ఓటింగ్శాతం తక్కువగానే నమోదవుతూ వస్తోంది. అయితే, రేపు జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఈ సీన్రిపీట్కాకుండా ఉండేందుకు ఎన్నికల అధికారులు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేశారు. 2023 సాధారణ ఎన్నికల్లో ఇక్కడ 48.42 శాతం పోలింగ్ నమోదైంది. అర్బన్ ప్రాంతాల్లోని కొన్ని నియోజకవర్గాల్లో తక్కువ పోలింగ్ శాతం నమోదవడం సాధారణమే అయినా..జూబ్లీహిల్స్‌లో మరీ 50 శాతాని కంటే తక్కువ నమోదవడం ఆశ్చర్యపరిచింది.

జూబ్లీహిల్స్లో గత పోలింగ్సరళి ఇలా..

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో 2009లో జరిగిన ఎన్నికల్లో 52.77 శాతం పోలింగ్ నమోదైంది. అప్పుడు ఓటర్లు 2,59,416 మంది ఉండగా, 1,36,893 ఓట్లు పోలయ్యాయి. 2014 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఓటర్లు 3,29,522 మంది ఉండగా, 1,65,368 ఓట్లు పోలయ్యాయి. 50.18 శాతం పోలింగ్ నమోదైంది. అయితే, 2018 ఎన్నికల్లో ఒక్కసారిగా 45.59 శాతానికి తగ్గింది. ఆ ఎన్నికలప్పుడు 3,41,537 ఓటర్లుండగా, 1,55,729 ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో 3,75,430 ఓటర్లకు 1,83,312 మంది ఓట్లు వేశారు. అప్పుడు 48.82 శాతం నమోదైంది. ప్రస్తుతం జరగనున్న బై పోల్ లో ఓటర్ల సంఖ్య- 4,01,365 కాగా, ఇందులో పురుషులు- 2,08,561 మంది, మహిళలు- 1,92,779 మంది, ఇతరులు- 25 మంది ఉన్నారు. గత ఎన్నికల కంటే సుమారు 25వేల మంది పెరగడంతో పర్సంటేజీ పెరుగుతుందనే ఆశతో అధికారులు ఉన్నారు.

మాస్ ఓటింగే కీలకం

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో క్లాస్, మాస్ ఏరియాలున్నాయ్. ఓ వైపున సంపన్నులుంటే.. మరోవైపు సాధారణ ప్రజలు ఉంటారు. ఇక్కడ ఎన్నికలొస్తే.. పోలింగ్ బూత్ దాకా వచ్చే వారి సంఖ్య చాలా తక్కువగా ఉంటోంది. మరోవైపు.. స్లమ్ ఏరియాలు, పేదలు నివసించే ప్రాంతాలు కూడా ఎక్కువే ఉన్నాయి. ఇక్కడి ఓటర్లే.. ఎక్కువ సంఖ్యలో పోలింగ్‌లో పాల్గొంటున్నారు. అయితే.. తెలంగాణ వచ్చిన తర్వాత జూబ్లీహిల్స్‌కు తొలిసారి ఉప ఎన్నిక వచ్చింది. మరి.. ఈ బైపోల్ విషయంలోనైనా.. జూబ్లీహిల్స్ ఓటర్ల తీరు మారుతుందా? లేక.. ఎప్పటిలాగే మెజారిటీ ఓటర్లు ఈ ఉపఎన్నికని కూడా లైట్ తీసుకుంటారా? అనే చర్చ మొదలైంది. పార్టీల గెలుపోటముల గురించి ఇప్పుడు ఎంత చర్చ జరుగుతుందో.. పోలింగ్ శాతంపై కూడా అంతే డిబేట్ నడుస్తోంది. జూబ్లీహిల్స్ బరిలో ఉన్న ప్రధాన పార్టీల నాయకులంతా.. ఓటర్లని పోలింగ్ స్టేషన్ల దాకా తీసుకొచ్చేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు కనిపిస్తోంది. ముఖ్యంగా.. మాస్ ఏరియాల్లో బీసీ, ముస్లిం ఓటర్లు గణనీయంగా ఉన్న ప్రాంతాల్లోని ఓటర్లను.. పోలింగ్‌కు రప్పించడానికి పార్టీలు మరింత ఫోకస్ చేసే అవకాశం ఉంది. క్లాస్ ఏరియాల్లో నివసించే వారు.. పోలింగ్‌లో పాల్గొనేలా చూసేందుకు.. పార్టీల అభ్యర్థులు, కార్యకర్తలు ఇప్పటికే పర్సనల్ అప్పీల్స్ చేస్తున్నారు. ఇంటింటికీ వెళ్లి.. వారు ఓటు వేయాలని కోరుతున్నారు. కానీ.. వాళ్లంతా పోలింగ్ కేంద్రాల దాకా వస్తారా? లేదా? అనేదే.. ఇప్పుడు మోస్ట్ ఇంట్రస్టింగ్ పాయింట్.

## సాంస్కృతిక, మేధో ప్రపంచంలో పూడ్చలేని లోటు..
## డా.అందెశ్రీ మరణంపై స్పందించిన ప్రధాని మోదీ



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో పుట్టి, తన అద్భుతమైన సాహిత్యం ద్వారా ప్రజా కవిగా పేరొందిన డాక్టర్ అందెశ్రీ నేడు ఉదయం కన్నుమూశారు. జనగాం జిల్లా, మద్దూరు మండలం, రేబర్తి గ్రామంలో అందె ఎల్లయ్య అనే అసలు పేరుతో జన్మించిన ఆయన జీవిత ప్రయాణం ఎంతో మందికి స్ఫూర్తిదాయకం. అందెశ్రీ అనాథగా పెరిగారు.. కనీసం చదువుకునే అవకాశం కూడా ఆయనకు దక్కలేదు. ఆయన జీవితం మొదట్లో గోడ్ల కాపరిగా ప్రారంభమైంది. అయితే, ఒకరోజు ఆయన పాడుతుండగా విన్న శృంగేరి మఠానికి చెందిన స్వామీ శంకర్ మహారాజ్ చేరదీయడంతో అతడి జీవితంలో కీలక మలుపు తిరిగింది. చదువుకోకపోయినా, ఆయన కవిత్వ ప్రతిభను గుర్తించిన కాకతీయ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేటును అందించింది. ఇక, తెలంగాణ మలిదశ ఉద్యమంలో కవిగా అందెశ్రీ కీలక పాత్రను పోషించారు. ఆయన కేవలం పాటలకే పరిమితం కాకుండా.. తెలంగాణ ధూం ధాం కార్యక్రమ రూపశిల్పిగా 10 జిల్లాల్లోని ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలించారు. ప్రజాకవి అందెశ్రీ తన పాటల ద్వారా తెలంగాణ ప్రజల గుండెల్లో ఎప్పటికీ నిలిచి ఉంటారు. అందెశ్రీ మరణం పట్ల దేశ ప్రధానితో సహా పలువురు రాజకీయ ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ప్రధాన మంత్రి తమ ట్వీట్‌లో.. అందెశ్రీ మరణం మన సాంస్కృతిక, మేధో ప్రపంచంలో పూడ్చలేని లోటు అని పేర్కొన్నారు. ఆయన ఆలోచనలు తెలంగాణ ఆత్మను ప్రతిబింబిస్తాయి. ఒక గొప్ప కవి, మేధావి అయిన ఆయన, ప్రజల పోరాటాలకు, ఆకాంక్షలకు, అకుంఠిత స్ఫూర్తికి గొంతుకగా నిలిచారు ఆయన సామాజిక స్పృహను, సాహితీ సౌందర్యంతో మిళితం చేసిన విధానం అద్వితీయం అని ప్రధాని కొనియాడారు. వారి కుటుంబసభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ "ఓం శాంతి" అని ముగించారు.

ఇక మరోవైపు ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే సంతాపం: ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే సంతాపం తెలుపుతూ.. అందెశ్రీ మరణం తెలంగాణ సాంస్కృతిక, సాహిత్య రంగంలో లోటును మిగిల్చిందని అన్నారు. పేదల పక్షాన, అట్టడుగు వర్గాల పక్షాన నిలబడిన నేల బిడ్డ, ప్రతిభావంతుడైన కవి అయిన ఆయన మాటలు తెలంగాణ ఉద్యమానికి గుండె చప్పుడుగా మారాయి. "జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం" పాట ద్వారా తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని ఎప్పటికీ ప్రతిధ్వనించే రాష్ట్ర గీతాన్ని ఆయన అందించారని ఖర్గే నివాళులు అర్పించారు.

# భారీ పేలుడుతో ఉలిక్కిపడిన దేశ రాజధాని హైదరాబాద్‌లో హైఅలర్ట్

● అనుమానిత వ్యక్తులు, వస్తువులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలన్న పోలీసులు ● అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచన



హైదరాబాద్ : దేశ రాజధాని ఢిల్లీలో భారీ పేలుడు సంభవించింది. ఎర్రకోట మెట్రో స్టేషన్ గేట్ 1 వద్ద పార్కింగ్ స్థలంలో నిలిపి ఉంచిన ఓ కారులో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో పలువురు మృతి చెందగా.. పదుల సంఖ్యలో గాయపడ్డారు. పేలుడు నేపథ్యంలో ఎర్రకోటతో పాటు ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో హైఅలర్ట్ ప్రకటించారు. పేలుడు ధాటికి చుట్టుపక్కనే ఉన్న పలు కార్లు, ద్విచక్ర వాహనాలు ధ్వంసమయ్యాయి. కారులో ఉంచిన పేలుడు పదార్థాలను దూరం నుంచి ఎవరైనా రిమోట్ కంట్రోల్ సాయంతో పేల్చి ఉంటారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

హైదరాబాద్‌లో హై అలర్ట్

మరోవైపు కేంద్ర ప్రభుత్వం సైతం ఈ ఘటనపై రియాక్ట్ అయ్యింది. ఢిల్లీ సహా దేశంలోని ప్రధాన నగరాల్లో హై అలర్ట్ ప్రకటించింది. ఆయా నగరాల్లో సెక్యూరిటీని కట్టుదిట్టం చేసింది. కేంద్రం అలర్ట్‌తో ప్రధాన నగరాల్లో పోలీసులు అప్రమత్తం అయ్యారు. పేలుడుపై స్పందించిన ఢిల్లీ పోలీసులు.. ఉగ్రవాద చర్యలను తోసిపుచ్చలేమంటున్నారు. ఢిల్లీలో భారీ పేలుడు నేపథ్యంలో హైదరాబాద్‌లో హై అలర్ట్ ప్రకటించారు. రేపు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక జరగనున్న నేపథ్యంలో ఇప్పటికే రాజధాని నగరంలో కట్టుదిట్టమైన భద్రతా ఉన్నప్పటికీ ఉగ్రచర్య నేపథ్యంలో భద్రతను మరింత పెంచనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. నగరంలోని మూడు కమిషనరేట్ల పరిధిలో హై అలర్ట్ ప్రకటించింది. అనుమానిత వ్యక్తులు, అనుమానిత వస్తువులు, వాహనాలు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని నగర సీపీ సజ్జనార్ సూచిస్తున్నారు. గుంపులు గుంపులుగా తిరగవద్దని వీలయినంతవరకు ఇంటికి పరిమితం కావడం మంచిదని సూచిస్తున్నారు.

హైదరాబాద్ తో పాటు మిగతా ప్రాంతాల్లోనూ తనిఖీలు పెంచారు. రాష్ట్రంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరక్కుండా ముందస్తు చర్యలు చేపట్టారు. నగరంలోని పాతబస్తీలో విస్తృత తనిఖీలు చేపట్టారు. రద్దీ ప్రాంతాల్లో వాహనాల తనిఖీలు, నాకాబంధీ నిర్వహించాలని నగర సీపీ సజ్జనార్ ఆదేశాలు జారీ చేశారు.మరోవైపు రాష్ట్రంలోని అన్ని పోలీస్ స్టేషన్లకు కీలక ఆదేశాలు జారీచేశారు. సున్నిత ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని పోలీస్ ఉన్నతాధికారులు ఆదేశిస్తున్నారు.

## దేశ విద్యా రంగానికి పునాదులు

### జాతీయ విద్యా దినోత్సవం మైనారిటీ సంక్షేమ దినోత్సవం నేపథ్యంలో సీఎం రేవంత్ నివాళి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : స్వతంత్ర భారత దేశ తొలి విద్యా శాఖ మంత్రిగా పని చేసి దేశ విద్యా రంగానికి పునాదులు వేసిన ఘనత మౌలానా అబుల్ కలాం ఆజాద్ కే దక్కుతుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కొనియాడారు. దేశ తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి (జాతీయ విద్యా దినోత్సవం మైనారిటీ సంక్షేమ దినోత్సవం ) సందర్భంగా విద్యారంగ ప్రగతికి ఆజాద్ చేసిన సేవలను ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. సెంట్రల్ అడ్వైజరీ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ చైర్మన్‌గా, వయోజన అక్షరాస్యత, సార్వత్రిక ప్రాథమిక విద్య, 14 సంవత్సరాల్లోపు బాలబాలికలందరికీ నిర్బంధ ఉచిత విద్య, వృత్తి శిక్షణ తో పాటు యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ ఏర్పాటు వంటి విభిన్న విధానాలతో దేశంలో విద్యారంగ అభివృద్ధికి ఆజాద్ ఎంతగానో కృషి చేశారని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. ఆయన జయంతి రోజును (నవంబరు 11వ తేదీ) జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. మౌలానా ఆజాద్ స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందన్నారు.

అందులో భాగంగానే గ్రామీణ, నిరుపేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో నాణ్యమైన ఉచిత విద్య అందించేందుకు ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఐటీఐలను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా అప్ గ్రేడ్ చేశామని, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుతో పాటు ఉపాధ్యాయులు, లెకర్చర్ల నియామకంతో రాష్ట్రంలో విద్యాభివృద్ధికి పాటుపడుతున్నామని సీఎం తెలిపారు. జాతీయోద్యమంలో పాల్గొనడంతో పాటు అఖిల భారత కాంగ్రెస్ కమిటీకి అధ్యక్షునిగా ఆజాద్ ఎనలేని సేవలు అందించారని సీఎం కొనియాడారు. ఖిలాఫత్ ఉద్యమములో పాల్గొని బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకముగా పోరాడారని, జాతీయోద్యమములో హిందూ ముస్లిం ఐక్యతను కోరుకొని దేశ విభజనను వ్యతిరేకించారని సీఎం గుర్తు చేసారు. స్వాతంత్ర అనంతరం మైనారిటీలకు గొంతు క గా నిలిచారని, ఆజాద్ జయంతిని మైనార్టీ సంక్షేమ దినోత్సవంగా జరుపుకుంటున్నామని,ప్రజా ప్రభుత్వంలో మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేయడం జరిగిందన్నారు. మైనార్టీల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం నూతనంగా ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన' 'రేవంతన్నా కా సహారా' కింద ఫకీర్, పథకాలు ప్రారంభించి రూ. 30 కోట్ల నిధులు కేటాయించడం జరిగిందన్నారు.

# చలికి వణుకుతున్నతెలంగాణ

● ఉత్తర తెలంగాణ జిల్లాల్లో అధిక ప్రభావం ● కనిష్ఠ ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు తక్కువ నమోదు
● నాలుగైదు రోజుల్లో చలి తీవ్రత మరింత పెరుగుతుందంటున్న వాతావరణ కేంద్రం



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో శీతల గాలులు వీస్తున్నాయని, వాటి ప్రభావంతో చలి తీవ్రత పెరిగిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఉత్తర తెలంగాణ జిల్లాలపై చలి ప్రభావం అధికంగా ఉందని వాతావరణ శాఖ అధికారి ధర్మరాజు తెలిపారు. సాధారణం కన్నా రెండు నుంచి మూడు డిగ్రీలు తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు తెలిపారు. నాలుగైదు రోజుల్లో చలి తీవ్రత మరింత పెరుగుతుందంటున్న వాతావరణ శాఖ అధికారి ధర్మరాజుతో ఈటీవీ ముఖాముఖిలో తెలుసుకుందాం.

ఈరోజు ఆదిలాబాద్లో కనిష్ఠ ఉష్ణోగ్రత 12.5 డిగ్రీలుగా నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారి ధర్మరాజు తెలిపారు. రానున్న నాలుగు రోజుల్లో మరింతగా తగ్గుతాయని స్పష్టం చేశారు. పొగ మంచు, శీతల గాలుల కారణంగా రాత్రి పూట చలి ఎక్కువగా ఉంటుందన్నారు. నవంబర్ నెల నివేదిక ప్రకారం పగటి పూట ఉష్ణ తీవ్రత తగ్గి రాత్రి కనిష్ఠ ఉష్ణోగ్రతలు పెరుగుతాయని రిపోర్టులో ఉన్నట్లు వివరించారు. తమకు వచ్చినటువంటి లాంగ్ రేంజ్ అంచనాల ప్రకారం వాతావరణ పరిస్థితులు ఎలా ఉంటాయని నెలలో ప్రతి రోజు నివేదిక రూపంలో వివరాలు వస్తాయని తెలిపారు.

ఉదయం 4 గంటలకు చలి తీవ్రత : గతంలో నైరుతి రుతుపవనాల కారణంగా ఆగస్టు-సెప్టెంబరు నెలలో వర్షాల ప్రభావం ఎక్కువగా ఉంటుందని చెప్పినట్లు వాతావరణ శాఖ అధికారి ధర్మరాజు గుర్తుచేశారు. అలాగే ప్రతి సీజన్కు తమ వద్ద సంభావ్యతతో కూడిన అంచనాలుంటాయన్నారు. దాని ప్రకారం చూస్తే రాత్రి ఉష్ణ తీవ్రత తగ్గినప్పటికీ కనిష్ఠ తీవ్రత కొంచెం అధికంగా ఉండి పగటి పూట గరిష్ఠ ఉష్ణోగ్రతల స్థాయి తగ్గుముఖం పట్టే అవకాశమున్నట్లు తెలిపారు. అలాగే ఉదయం కూడా దీని తీవ్రత ఎక్కువగా ఉంటుందని నివేదిక సారాంశంలో ఉందన్నారు. రాత్రి కంటే ఉదయం 4 గంటల ప్రాంతంలో చలి ఎక్కువగా నమోదవుతున్నట్లు గణాంకాల ద్వారా తెలుస్తుందని చెప్పారు. ఈ నెలలో పొడి వాతావరణం ఉంటుందని భావించినప్పటికీ 1 నుంచి 3 రోజులు చలి అధికంగా ఉండే అవకాశం కనిపిస్తుందన్నారు.

"తెలంగాణలో చలి, వర్షం, ఎండాకాలాల ప్రభావం ఎక్కువగా ఉత్తర తెలంగాణ జిల్లాలపైనే ఉంటుంది. ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల్లో చలి తీవ్రత అధికంగా ఉంటుంది. పొగ మంచు, చలి ప్రభావం ఎక్కువగా ఉదయం 4:30 గంటల నుంచి 7:00 గంటల వరకు చలి తప్పదు. హైదరాబాద్ నగర శివారు ప్రాంతం పటాన్చెరులో దట్టమైన పొగమంచు కురిసే అవకాశం కనిపిస్తోంది. కాకపోతే ఎండ కారణంగా పొగమంచు 2 గంటలకు మించి ఉండదు. ఆదివారం హైదరాబాద్లో 29.2 డిగ్రీల వరకు ఉష్ణోగ్రత నమోదైంది. అధిక ఉష్ణోగ్రతల్లో చూస్తే ఖమ్మం జిల్లాలో 32.4 డిగ్రీల వరకు కొనసాగుతుంది" - ధర్మరాజు, వాతావరణ శాఖ అధికారి

శరీరాన్ని వెచ్చగా ఉంచుకోవాలి : చలి కారణంగా వృద్ధులు, చిన్నారులు, బీపీ ఉన్నవారు శరీరాన్ని వెచ్చగా ఉంచేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అన్ని రకాల వాహనదారులు రహదారులపై ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఈ ఏడాది మొదట సరిగా వర్షాలు కురవనప్పటికీ తరువాత ఊహించిన దాని కంటే ఎక్కువగా పడ్డాయని పేర్కొన్నారు. ప్రస్తుతానికి మాత్రం వర్షాకాలం ముగిసిందని, పొడి వాతావరణమే కొనసాగుతుందని తెలిపారు.

## సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ నివాళి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ప్రముఖ రచయిత, తెలంగాణ గీత రచయిత అందెశ్రీ ఆకస్మిక మరణం పట్ల సిపిఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తున్న దని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తున్నామన్నారు. పలు పురస్కారాలు అందుకున్న అందెశ్రీ అనేక అభ్యుదయ గీతాలు రచించారన్నారు. ఈ కాలపు వాగ్గేయకారులలో అందెశ్రీ ఒకరు అని వారి మరణం సాహిత్య రంగానికి తీరని లోటు అని జాన్ వెస్లీ వెల్లడించారు.

# టిటిడికి పంపిన నెయ్యి నకిలీదే

● టీటీడీ నకిలీ నెయ్యి వివాదంలో కీలక పరిణామం ● నకిలీ నెయ్యి సరఫరా చేసినట్లు తేల్చిన సీబీఐ
● పామాయిల్‌కు రసాయనాలు కలిసి.. ఆవునెయ్యి మాదిరిగా కనిపించేలా చేసారు
● సువాసన వచ్చేలా మరిన్ని రసాయనాలు వాడారు ● కోర్టుకు నివేదిక అందజేసిన సీబీఐ




తిరుమల: టీటీడీ నకిలీ నెయ్యి వివాదంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. టీటీడీకీ నకిలీ నెయ్యి సరఫరా చేసినట్లు సీబీఐ తేల్చింది. పామాయిల్‌కు రసాయనాలు కలిసి..ఆవునెయ్యి మాదిరిగా కనిపించేలా, సువాసన వచ్చేలా చేసి.. టిటిడి కి సరఫరా చేశారని కోర్టుకు సిబిఐ నివేదిక అందజేసింది.టిటిడి తో పాటు ఏపీలోని ప్రముఖ ఆలయాలైన కాణిపాకం, శ్రీకాళహస్తి.. శ్రీశైలం, విజయవాడ, ద్వారకా తిరుమల...పెనుగంచిప్రోలు తిరుపతమ్మ ఆలయాలకు నకిలీ నెయ్యి సరఫరా చేసినట్లు సీబీఐ గుర్తించింది. రూ.250 కోట్ల నకిలీ నెయ్యి సరఫరా చేసినట్లు గుర్తించింది.సుమారు ఐదేళ్ల పాటు నకిలీ నెయ్యి సరఫరా కొనసాగింది. భోలే బాబా డెయిరీ ఒక్క చుక్క పాలు సేకరించకుండానే 68 లక్షల కిలోల నకిలీ నెయ్యి సరఫరా చేసిందని సీబీఐ నివేదకలో వెల్లడించింది. 2022లో బ్లాక్ లిస్టులో పెట్టినప్పటికీ ఇతర డెయిరీల ద్వారా సరఫరా చేసినట్లు సీబీఐ గుర్తించింది.

మరోవైపు కల్తీ నెయ్యి విషయంలో నాటి టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పాత్ర అనుమానాస్పదంగా ఉందని సిట్ పేర్కొంది. సుబ్బారెడ్డి, ఆయన సతీమణి స్వర్ణలతారెడ్డి బ్యాంకు లావాదేవీలను పరిశీలించేందుకు అనుమతి కోరుతున్నట్లు సిట్ కోర్టుకు తెలిపింది. ఆ ఇద్దరూ దాఖలు వేసిన వ్యాజ్యాన్ని కొట్టివేయాలని సిట్ కౌంటర్ దాఖలు చేసింది. ఈ కేసులో ఇప్పటికే వైవీ సుబ్బారెడ్డి పీఏను అరెస్ట్ చేసిన సిట్.. తాజాగా సుబ్బారెడ్డి పాత్రపై అనుమానాస్పదంగా ఉందంటూ హైకోర్టులో కౌంటర్ దాఖలు చేసింది. కేసు దర్యాప్తును ఓ కొలిక్కి తీసుకురావడానికి సుబ్బారెడ్డి, ఆయన సతీమణి బ్యాంకు లావాదేవీల వివరాలు కోరుతున్నట్లు పేర్కొంది. నేర ఘటనతో బ్యాంకు లావాదేవీలు ముడిపడి ఉన్నట్లు దర్యాప్తు అధికారికి అనుమానం వస్తే ఆ బ్యాంకు ఖాతా వివరాలను పరిశీలించే అధికారం ఉంటుందని కోర్టుకు తెలిపింది. వైవీ సుబ్బారెడ్డి 2019-2023 మధ్య టీటీడీ ఛైర్మన్‌గా పని చేసిన విషయం తెలిసిందే. ఛైర్మన్ హోదాలో ఆయన అనామక ఫిర్యాదును 2022 మే 16న టీటీడీ ప్రొక్యూర్‌మెంట్ జీఎం ఆర్ఎస్ఎస్వీఆర్ సుబ్రహ్మణ్యానికి అప్పగించడంతో పాటు భోలేబాబా ఆర్గానిక్ డెయిరీ మిల్క్ ప్రైవేట్ లిమిటెడ్‌పై విచారణ జరిపించాలని కోరినట్లు పేర్కొంది.

కాగా, తిరుమలలోని ఛైర్మన్ క్యాంపు కార్యాలయంలో వైవీ సుబ్బారెడ్డిని 2022 మే 20న సుబ్ర హ్మణ్యం కలిసినప్పుడు నెయ్యి నమూనాలను పరీక్ష కోసం మైసూరులోని %జఖీ=×% ల్యాబ్‌కు పంపించాలని పురమాయించినట్లు తెలిపింది. దీంతో ప్రీమియర్ అగ్రి ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, వైష్ణవి డెయిరీ స్పెషాల్టీస్ లిమిటెడ్, భోలేబాబా డెయిరీలు సరఫరా చేసిన నెయ్యి నమూనాలను 2022 జూన్‌లో ల్యాబ్‌కు పంపారని వివరించింది. నెయ్యి నమూనా పరీక్ష ఫలితాలు 2022 ఆగస్టులో వచ్చాయని. బీటా సిటోస్టెరాల్ పరీక్ష ప్రకారం అన్ని నెయ్యి నమూనాల్లో విజిటబుల్ ఆయిల్ కల్తీ జరిగినట్లు తేలినట్లు వివరించింది. ఈ విషయాన్ని సుబ్రహ్మణ్యం వైవీ సుబ్బారెడ్డి దృష్టికి తీసుకెళ్లినా ఆ నెయ్యి సరఫరా చేసినవారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొంది. పైగా 2024 వరకు ప్రీమియర్ అగ్రి ఫుడ్స్, వైష్ణవి డెయిరీ స్పెషాల్టీస్ సంస్థలను టీటీడీకి నెయ్యి సరఫరా చేసేందుకు అనుమతించారని వివరించింది.కాగా, భోలేబాబా డెయిరీ నుంచి 2022 అక్టోబర్ వరకు నెయ్యి సరఫరాకు అనుమతించారని పేర్కొంది.

ఇక కల్తీ నెయ్యి కేసులో %ూ%-3గా ఉన్న భోలేబాబా డెయిరీ డైరెక్టర్ పొమిల్ జైన్, కైలాష్ చంద్, శ్రీనివాసన్ 2022 మే 25న వైవీ సుబ్బారెడ్డిని హైదరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో లిశారని హైకోర్టులో వేసిన కౌంటర్‌లో సిట్ పేర్కొంది. సుబ్బారెడ్డి పీఏ చిన్నఅప్పన్న కిలో నెయ్యి సరఫరాకు 25 రూపాయలు డిమాండ్ చేస్తున్నారని ఈ సందర్భంగా సుబ్బారెడ్డికి పొమిల్ జైన్ ఫిర్యాదు చేశారని తెలిపింది. ఏడాది పాటు తన ప్లాంటులో ఎలాంటి తనిఖీలు నిర్వహించకుండా సుబ్బారెడ్డిని పొమిల్ జైన్ విజ్ఞప్తి చేశారని వెల్లడించింది. ఈ మొత్తం వ్యవహారంలో వైవీ సుబ్బారెడ్డి పాత్ర అనుమానాస్పదంగా కనిపిస్తోందని సిట్ ఐవో హైకోర్టుకు నివేదించారు. దర్యాప్తులో అన్ని విషయాలను పరిశీలించాల్సి ఉందని కౌంటర్ వివరించారు.

## మీడియా రిలేషన్స్ పోర్టల్ ప్రారంభం




అమరావతి,10 నవంబరు:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు 2026-2027 రెండేళ్ళ కాలపరిమతితో కూడిన అక్రిడిటేషన్లు జారీ చేసేందుకు సంబంధించి మీడియా రిలేషన్స్ పోర్టల్(వైబ్ సైట్)ను సోమవారం సమాచార పౌర సంబంధాలు,గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్ధసారథి లాంచనంగా ప్రారంభించారు. ఈమేరకు ఎపి సచివాలయం ప్రచార విభాగంలో జరిగిన మీడియా సమావేశంలో మీడియా రిలేషన్స్ వెబ్ సైట్ ను సమాచారశాఖ సంచాలకులు కెఎస్.విశ్వనాధన్ తోకలిసి ప్రారంభించారు.గతంలో జారీ చేసిన జర్నలిస్టుల అక్రిడిటేషన్ల గడువు ఈనెల 30వ తేదీతో ముగియనున్న నేపథ్యంలో రానున్న 2026-2027 రెండేళ్ల కాలానికి నూతన అక్రిడిటేషన్లు జారీకి వివిధ మీడియా సంస్థల్లో పనిచేసే ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల నుండి ధరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతోంది.రాష్ట్ర మరియు జిల్లాస్థాయి అక్రిడిటేషన్లకై అర్హులైన మీడియా ప్రతినిధులు అందరూ ఈపోర్టల్ లో ధరఖాస్తు చేసుకోవచ్చును.ఈపోర్టల్ లో ధరఖాస్తు చేసుకున్న జర్నలిస్ట్ లు తమ అప్లికేషన్ స్టేటస్ ఏ దశలో ఉందో కూడా ఈవైబ్ సైట్ ద్వారా తెల్సుకోవచ్చును.ఈపోర్టల్ లో ఏవిధంగా ధరఖాస్తు చేసుకోవాలనే విధి విధానాలను మంగళవారం ప్రత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడం జరుగుతుంది.

సూర్య
హైదరాబాద్
మంగళవారం
11 నవంబర్ 2025





"శోధన ఎప్పుడూ ఆగకూడదు."
- మేరీ క్యూరీ



"విజ్ఞానం అజ్ఞానాన్ని తొలగిస్తుంది."
- స్టీఫెన్ హాకింగ్



"ప్రతీ అనుమానం కొత్త నిజాన్ని చూపుతుంది."
- రిచర్డ్ ఫైన్మాన్

# ప్రముఖ కవి అందెశ్రీ ఆకస్మిక మృతిపట్ల సీఎం దిగ్భ్రాంతి

● తెలంగాణ సాహితీ శిఖరం నేలకూలిందని వ్యాఖ్య ● జాతిని జాగృతం చేసిన ఆయన కృషి చిరస్థాయిగా నిలిచి ఉంటుందన్న సీఎం ● అందెశ్రీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ● ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థన ● అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరుపాలని అధికారులకు ఆదేశం



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ ఆకస్మిక మృతి పట్ల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి చెందారు. తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణను రాసిన అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో, తెలంగాణ రాష్ట్ర సాధనలో జయ జయహే తెలంగాణ గేయం కోట్లాది ప్రజల గొంతుకై నిలిచిందని గుర్తు చేశారు. అందె శ్రీతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర గీతం కొత్త స్వరాలతో రూపకల్పన చేసుకున్నామని, అందెశ్రీతో కలిసి పంచుకున్న ఆలోచనలు, ఆయనతో తనకున్న అనుబంధాన్ని సీఎం ఈ సందర్భంగా స్మరించుకున్నారు. తెలంగాణ సాహితీ శిఖరం నేలకూలిందంటూ... ఆయన మరణం పట్ల ముఖ్యమంత్రి తన సంతాపాన్ని వ్యక్తం చేశారు. స్వరాష్ట్ర సాధనలో, జాతిని జాగృతం చేయడంలో ఆయన చేసిన కృషి చిరస్థాయిగా నిలిచి ఉంటుందన్నారు. అందెశ్రీ కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. నేడు ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ అంత్యక్రియలకు హాజరుకానున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఘట్కేసర్ ఎన్ఎఫ్‌సి నగర్ లో అందెశ్రీ అంత్యక్రియలు అంత్యక్రియలకు హాజరై అందెశ్రీ పార్థీవ దేహానికి నివాళులు అర్పించనున్న సీఎం. అందెశ్రీ ఆప్తులు, అభిమానులతో కలిసి అంతిమ యాత్రలో పాల్గొననున్న సీఎం రేవంత్ రెడ్డి.

# పత్తి, మొక్కజొన్న కొనుగోళ్లపై మంత్రుల సమీక్ష

● పత్తి రైతుల ఇబ్బందులను తెలిపిన జిల్లా కలెక్టర్లు
● నవంబర్ నెల పంటల సేకరణకు కీలకమన్న మంత్రులు తుమ్మల, ఉత్తమ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ధాన్యం కొనుగోళ్లలో సమస్యలపై జిల్లా కలెక్టర్లతో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు ఈ మేరకు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ కార్యక్రమంలో సీఎస్ రామక్రిష్ణారావు, ఇతర అధికారులు కూడా హాజరయ్యారు. పత్తి, మొక్కజొన్న, సోయాచిక్కుడు తదితరాలతో పాటు ధాన్యం కొనుగోళ్ల పైనా వారు ఆరా తీశారు. ముఖ్యంగా పలు జిల్లాల వారీగా పత్తి మొక్కజొన్న సోయాచిక్కుడు కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్ల అభిప్రాయాలు తెలుసుకున్నారు.

మొక్కజొన్న కొనుగోలులో ఎకరాకు 18.5 క్వింటాలు నుంచి 25 క్వింటాళ్ల వరకు పరిమితి పెంచడం వల్ల రైతులు సంతోషంగా ఉన్నారని జిల్లా కలెక్టర్లు మంత్రి తుమ్మలకు తెలిపారు. పత్తి కొనుగోలులో ఎల్1 ఎల్2 నిబంధనలు వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్లు మంత్రి తుమ్మల గారికి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎకరాకు 7 క్వింటాలు పత్తి మాత్రమే కొనుగోలు చేయాలని సీసీఐ నిబంధన ఎత్తివేసి 12 క్వింటాలు కొనుగోలు చేయాలని కేంద్ర ప్రభుత్వం మీద రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తెస్తామని మంత్రి తుమ్మల తెలిపారు. వర్షాలవల్ల రంగుమారిన సోయాచిక్కుడు కొనుగోలు చేయాలని కేంద్రానికి ప్రతిపాదన పంపినట్లు జిల్లా కలెక్టర్లకు మంత్రి తుమ్మల తెలిపారు. పంటల సేకరణకు ఈ నవంబర్ నెల కీలకమని జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని మంత్రి తుమ్మల దిశానిర్దేశం చేశారు.

## డిసెంబర్‌లో హైదరాబాద్ పర్యటనకు రానున్న

# ఫుట్‌బాల్ దిగ్గజం మెస్సీ!

హైదరాబాద్ : ఫుట్‌బాల్ ఐకాన్ లియోనెల్ మెస్సీ వచ్చే నెలలో హైదరాబాద్‌కు రానున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానం మేరకు తెలంగాణకు ఆయన రావడం ఇదే తొలిసారి. ఈ లెజెండరీ ఆటగాడు భారత్ ఫ్యూచర్ సిటీని సందర్శించి, అక్కడ క్రీడాకారులు, విధాన నిర్ణేతలతో (పాలసీ మేకర్స్‌తో) సమావేశమవుతారు. హైదరాబాద్‌లో ప్రపంచ స్థాయి క్రీడా నగరాన్ని అభివృద్ధి చేయడంపై ఆయన తన అంతర్దృష్టులను పంచుకుంటారు. ముఖ్యంగా తెలంగాణలో అగ్రశ్రేణి ప్రతిభను పెంపొందించడం, భారత ఫుట్‌బాల్‌ను ప్రపంచ పోటీ ప్రమాణాలకు పెంచడంపై మెస్సీ నిపుణుల మార్గదర్శకత్వం అందిస్తారు.

ఈ చారిత్రక పర్యటన, తెలంగాణను ప్రపంచ క్రీడా కేంద్రంగా నిలపడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన దార్శనిక చొరవకు నిదర్శనం. మెస్సీ చ%వశ్రీఖఅస్త్రుఖఅ్ఖ=అంఅఅస్త్ర%కు గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండటానికి అంగీకరించారు. ఈ నిర్ణయం ప్రపంచ వేదికపై రాష్ట్రం పెరుగుతున్న ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుంది. సౌదీ అరేబియా అంతర్జాతీయ ప్రముఖులను ఉపయోగించుకొని తమ బ్రాండ్‌ను ఎలా నిర్మించుకుందో.. అదే విధంగా తెలంగాణ కూడా వినూత్న నాయకత్వం ద్వారా భారీ పెట్టుబడులను, ప్రపంచ దృష్టిని ఆకర్షించడానికి వ్యూహాత్మకంగా కృషి చేస్తోంది. క్రీడా దౌత్యం ద్వారా దేశ నిర్మాణానికి ఇంతటి సాహసోపేతమైన విధానాన్ని భారతదేశంలో మరే నాయకుడు చేపట్టలేదు. మెస్సీ డిసెంబర్ పర్యటన తెలంగాణకు గర్వకారణం. ఇది యువతను ప్రేరేపించడంతో పాటు హైదరాబాద్ గతిశీల పెట్టుబడి గమ్యస్థానంగా ఉద్భవిస్తున్నట్లు సంకేతమిస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ అనేది కేవలం నినాదం కాద.. ప్రపంచ ఉద్యమని అంటున్నారు.

## అజారుద్దీన్‌కు మంత్రి పొన్నం శుభాకాంక్షలు



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః సచివాలయంలో మైనారిటీ వెల్ఫేర్,పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ మంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించిన అజారుద్దీన్ కు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు పొన్నం ప్రభాకర్ , వాకిటి శ్రీహరి. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. 15 వ లోకసభ లో మా సహచర ఎంపీ భారత క్రికెట్ జట్టు కి నాయకత్వం వహించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లో కేబినెట్ మంత్రి గా ప్రమాణ స్వీకారం చేసి ఈరోజు బాధ్యతలు స్వీకరించిన అజారుద్దీన్ కు అభినందనలు శుభాకాంక్షలు. వారి రాక ద్వారా తెలంగాణ లో పూర్తి స్థాయి మైనార్టీ లకు సంబంధించిన అన్ని అంశాలు ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తూ అన్ని రకాల వారికి న్యాయం జరుగుతుంది.. ఎస్సీ ,ఎస్టీ ,బీసీ,మైనార్టీ భవిషత్ కి సంబంధించి ప్రభుత్వ,రాజకీయ కార్యక్రమాలు అందరం కలిసి పని చేస్తాం అని మంత్రి పొన్నం తెలిపారు.

## అందెశ్రీ ఆత్మకు శాంతి చేకూరాలి

**సమాజాన్ని చదవిన కవి రచనా ప్రస్థానం ప్రతి ఒక్కరినీ ఆకట్టుకొంటుంది -ఉప ముఖ్యమంత్రి**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కవి, తెలంగాణ రాష్ట్ర గీతాన్ని రచించిన శ్రీ అందెశ్రీ హఠాన్మరణం దిగ్భ్రాంతి కలిగించిందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు.. అందెశ్రీ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానన్నారు.. ఆయన రచనా ప్రస్థానం ప్రతి ఒక్కరినీ ఆకట్టుకొంటుందని, గొర్రెల కాపరిగా, భవన నిర్మాణ కూలీగా జీవితం మొదలుపెట్టి అక్షర యాత్ర చేశారన్నారు. తెలంగాణ జానపదాలపై, మాండలికంపై పట్టు కలిగిన రచయిత ఆయనని, పలు సినీ గీతాలు రచించారన్నారు.. 'మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు...' గీతం వింటే సమాజాన్ని అందెశ్రీ ఎంతగా చదివారో అర్థమవుతుందని అన్నారు. 'జయ జయహే తెలంగాణ జననీ జయ కేతనం' అంటూ తెలంగాణ రాష్ట్ర గీతాన్ని అందించారని. అందెశ్రీ కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నానని పేర్కొన్నారు. .



## టెక్నో-కల్చరల్ ఫెస్టివల్‌కు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్



● 55 లక్షల రూ. నిధులు మంజూరు ● హైదరాబాద్ వేదికగా 'కల్చరల్ సావరినిటీ త్రూ సినిమా' ఉత్సవం ● తెలంగాణను కళలకు నిలయంగా.. సినిమా కేంద్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం ● మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ-నార్త్ ఈస్ట్ ఇండియా కనెక్ట్, టెక్నో-కల్చరల్ ఫెస్టివల్ - కల్చరల్ సావరినిటీ త్రూ సినిమా" అనే విభిన్న సాంస్కృతిక-సినిమాటోగ్రఫీ ఉత్సవం నిర్వహణకు రూ. 55 లక్షల నిధులను మంజూరు చేసిందనీ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. జి.ఓ.ఆర్.టి.నెం.1551 ప్రకారం, ఈ కార్యక్రమాన్ని తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈ నెలలో హైదరాబాద్‌లోని ప్రసాద్ మల్టీప్లెక్స్ మరియు హైటెక్స్ కన్వెన్షన్ సెంటర్ వేదికగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నాయకత్వం వహిస్తున్నారు. ఆయన సారథ్యంలో తెలంగాణ ప్రభు త్వం, రాష్ట్ర సినీ-సాంస్కృతిక రంగాన్ని దేశవ్యాప్తంగా విస్తరించాలనే దిశగా ముందడుగు వేస్తోంది. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ "తెలంగాణను దేశంలోని కళ, సంస్కృతి, సినిమాటోగ్రఫీ రంగాల కేంద్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం. ఈ ఫెస్టివల్ ద్వారా ఈశాన్య రాష్ట్రాలతో సాంస్కృతిక, సృజనాత్మక బంధాలు మరింత బలపడతాయి," అన్నారు. ఈ ఫెస్టివల్‌లో జాతీయ అవార్డు గెలుచుకున్న చిత్రాల ప్రదర్శనలు, ప్యానెల్ చర్చలు, సాంస్కృతిక ప్రదర్శనలు జరుగుతాయి. తెలంగాణ రాష్ట్రం కల్చరల్ ఎక్స్ఛేంజ్‌కి కేంద్ర బిందువుగా ఎదుగుతున్నదని తెలిపారు.

## 139 డ్రోన్స్ నిఘాలో పోలింగ్ కేంద్రాలు..

### ప్రైవేటు డ్రోన్స్‌కు నో పర్మిషన్..!

హైదరాబాద్ : జూబ్లీహిల్స్ శాసనసభ ఉప ఎన్నిక సందర్భంగా భద్రత, పర్యవేక్షణ విషయంలో ఎన్నికల అధికారులు కీలక చర్యలు చేపట్టారు. ఈ ఎన్నికల నిర్వహణలో మొదటిసారిగా డ్రోన్లను వినియోగించనున్నారు. పోలింగ్ లొకేషన్లలో 139 డ్రోన్లను ఉపయోగించి సెక్యూరిటీ మానిటరింగ్ చేయాలని అధికారులు నిర్ణయించారు. డ్రోన్ల నుంచి వచ్చే ఫీడ్ లైవ్ స్ట్రీమింగ్ ద్వారా కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం కానుంది. ఈ మేరకు కోట్ల విజయ భాస్కర్ రెడ్డి స్టేడియంలో ఏర్పాటు చేసిన డ్రోన్ల ఏర్పాట్లను చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి, జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ పరిశీలించారు. ఈ అంశమై సుదర్శన్ రెడ్డి (చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్) మాట్లాడుతూ.. ఉప ఎన్నికకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, 139 లొకేషన్లలో డ్రోన్స్‌తో పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు. డ్రోన్‌లను ఎగురవేయడానికి సివిల్ ఏవియేషన్, పోలీస్ డిపార్ట్‌మెంట్ నుండి అధికారిక అనుమతులు తీసుకున్నామని.. ప్రైవేటు వ్యక్తులు డ్రోన్‌లు ఎగరేయడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు కల్పించామని, ఏవైనా సమస్యలుంటే ప్రజలు 1950 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయవచ్చని తెలిపారు. అలాగే ఆర్వీ కర్ణన్ (జిల్లా ఎన్నికల అధికారి) మాట్లాడుతూ.. మొత్తం 407 సెంటర్లకు ఎన్నికల సామాగ్రిని పంపించామని, ఈ ఎన్నికల విధుల్లో 2,600 మంది ఎన్నికల సిబ్బంది పాల్గొంటారని తెలిపారు. 2,000 మంది పోలీసు సిబ్బందితో కలిపి మొత్తం 5,000 మంది ఎన్నికలలో పాల్గొనబోతున్నారని వివరించారు. పోలింగ్ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు జరుగుతుందని.. పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్ ద్వారా నిఘా ఉంటుందని ఆయన తెలిపారు.

## అందెశ్రీ మృతి తెలంగాణకు తీరని లోటు : మంత్రి కొండా సురేఖ

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః తెలంగాణ బుద్ధిజీవి, ప్రముఖ రచయిత అందెశ్రీ అకాల మృతి పట్ల రాష్ట్ర మంత్రి కొండా సురేఖ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణను రాసిన అందెశ్రీ ఆకస్మిక మరణం తెలంగాణకు... రాష్ట్ర సాహిత్య ప్రపంచానికి తీరని లోటని అభిప్రాయ పడ్డారు. ఆయన తన స్వహస్తాలతో రాసిన జయ జయహే తెలంగాణ గేయం కోట్లాది ప్రజల గుండెల్లో గూడు కట్టుకొని తెలంగాణ ఉద్యమ భావోద్వేగాన్ని సజీవంగా ఉంచిందని ఆమె వ్యాఖ్యానించారు. అందే శ్రీ ఆత్మకి శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు.

## 28 కులాలను కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్పించండి

### సీఎస్‌కు తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి వినతి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలో బీసీ జాబితాలో ఉండి కేంద్రంలోని ఓబీసీ జాబితాలో లేని 28 కులాలను కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చాలని తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి ప్రభుత్వాన్ని కోరింది. సోమవారం నాడు సచివాలయంలో ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ కే. రామకృష్ణారావును కలిసి వినతిపత్రం అందజేసింది. సంఘం రాష్ట్ర అధ్యక్షులు బెల్లాపు దుర్గారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బోరెడ ప్రవీణ్ కుమార్, రాష్ట్ర సహాయ కార్యదర్శి జాజేరావు వేదాకర్, బీ. శ్రీకాంత్ చారి ల నేతృత్వంలోని ప్రతినిధి బృందం తెలంగాణ సచివాలయంలో ఈ మేరకు సీఎస్ కు వినతిపత్రం అందజేసి తమ డిమాండ్లను విన్నవించారు. దశాబ్దాల పర్యంతం సామాసికంగా ఆర్థికంగా అత్యంత వెనుక బడిన 17 సంచార సామాజిక వర్గాలు ఈ జాబితాలో ఉన్నాయని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. ఈ మౌన కులాల గోష కు లెక్క కట్టి బాసటగా నిలిచి విద్యా ఉపాధికి దూరం అవుతున్న నిరుద్యోగ యువతకు అండగా నిలవండని మనవి చేస్తున్నామన్నారు. విద్యా ఉద్యోగాల కల్పనకై కేంద్ర ప్రభుత్వం సత్వరమే తీసుకువెళ్లి కేంద్ర ఓబీసీ జాబితాలో సత్వరమే చేర్చే విధంగా కేంద్రంతో చర్చించి సహకరించాలని కోరారు.

కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చాలని కోరుతున్న సామాజిక వర్గాల వివరాలను వారు సీఎస్ కు అందజేశారు. ఈ కులాలలో శ్రీ క్షత్రీయ రామజోగి, సారోళ్లు , సోమవంశ క్షత్రీయ, వీర శైవ లింగాయత్, తోలుబొమ్మల, భాగవతులు , బైలి కమ్మరి , సొండి, తెర చీరలా, ఆహీర్ యాదవ్, గౌళి, బుక్క అయ్యవారు, గోత్రాల, ఆరె మరాటీ, ఆరోళ్లు, లాగముదిన్, వరాల, గౌడ జెట్టి, పట్నం వారు, బొందిలి, శిష్టకరణం, ఏటీటీ, కాకిపడగల , ఓడ్, సొన్నాయిల, గంజికూటివారు, అడ్డపువారు తదితర 28 కులాలను కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్పించండని తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి విన్నవించింది.

# మల్లోజుల, ఆశన్నలు ముమ్మాటికీ ద్రోహులే..

● మావోయిస్టు పార్టీ సంచలన లేఖ ● మావోయిస్టు పార్టీని మోసం చేసిన సోను సతీష్‌ల లొంగుబాటు నిర్ణయం ● వాళ్ళ దిగజారుడు తనానికి నిదర్శనం ● మా పార్టీ పంథాను తప్పు పట్టే హక్కు లేదని స్పష్టీకరణ

హైదరాబాద్ : మావోయిస్టు పార్టీని మోసం చేసిన సోను సతీష్‌ల లొంగుబాటు నిర్ణయం వాళ్ళ దిగజారుడు తనానికి నిదర్శనమని మావోయిస్టు పార్టీ ఆరోపించింది. రాజకీయంగా దిగజారిన ద్రోహులు సోను, సతీష్ లకు మా పార్టీ పంథాను తప్పు పట్టే హక్కు లేదని భారత కమ్యూనిస్టు పార్టీ మావోయిస్టు స్పష్టం చేసింది. మావోయిస్టు పార్టీ దీర్ఘకాలిక ప్రజా యుద్ధ పంథానే కొనసాగిస్తుందని స్పష్టం చేసింది. ఈ మేరకు మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరుతో తాజాగా లేఖను విడుదల చేసింది.

సోను అలియాస్ మల్లోజుల వేణుగోపాల్, సతీశ్ అలియాస్ ఆశన్నలు అవకాశవాదంతో విచ్ఛిన్నకర వైఖరితో కేడర్?ను మోసగించి వారిని వెంట తీసుకువెళ్లి మహారాష్ట్ర, ఛత్తీస్ గఢ్ ప్రభుత్వాల ఎదుట లొంగిపోయారని అభయ్ ఆరోపించారు. మల్లోజుల, ఆశన్నలు ప్రభుత్వాలతో ముందుగానే సంప్రదింపులు జరిపి ఒప్పందం చేసుకుని పథకం ప్రకారం లొంగిపోయారని, వీరి సంప్రదింపుల మేరకే రెండు రాష్ట్రాల సరిహద్దులో ఇంద్రావతి నది తీరం, దాని సమీప ప్రాంతాల్లో అక్టోబర్ 13 నుంచి అక్టోబర్ 16వ తేదీల్లో వీరు లొంగిపోయే వరకు పెద్ద ఎత్తున బలగాలను మోహరించి లొంగుబాటుకు మార్గం సుగమం చేశాయని అభయం ఆ లేఖలో ఆరోపించారు. గడిచిన దశాబ్దాల తమ రాజకీయ ప్రజా జీవితాన్ని మల్లోజుల, ఆశన్నలు ప్రభుత్వంతో కుమ్మక్కై ఈ రకంగా ముగించుకున్నారని విమర్శించారు.దాదాపు 3 నెలల క్రితమే మహారాష్ట్ర ముఖ్యమంత్రి సోను లొంగిపోయేందుకు తమతో సంప్రతించారని పత్రికా ముఖంగా ప్రకటించారు. సతీష్ పాత్రికేయుల ద్వారా ఛత్తీస్ గఢ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రితో సంప్రదింపులు జరిపారు. ఈ సంప్రదింపుల మేరకు, కొద్ది కాలం పాటు ఈ ప్రాంతాలలో ఆపరేషన్ లను నిలిపి వేస్తున్నట్టుగా గఢ్ చిరోలి జిల్లా పోలీసు అధికారి బహిరంగంగా ప్రకటించారని అభయ్ అన్నారు. భారత రాజ్యానికి లొంగిపోయిన సోను, సతీష్ తమ రాజకీయ దిగజారుడును కప్పి పుచ్చుకునేందుకు పార్టీ పంథాను తప్పు పడుతున్నారు. ప్రస్తుత దేశ కాల పరిస్థితులలో వచ్చిన మార్పుల కారణంగా దీర్ఘకాలిక ప్రజా యుద్ధ వ్యూహానికి కాలం చెల్లిందని, అందువల్ల సాయుధ పోరాటాన్ని తాత్కాలికంగా విరమిస్తున్నామని, బహిరంగంగా ప్రజా పోరాటాలలో పాలు పంచుకుంటామని చెబుతున్నారు. అలాగే మా పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ నంబాళ్ల కేశవరావ్ అమరుడు కావడానికి ముందు ఆయుధాలు విడిచిపెట్టి శాంతి చర్చలకు సిద్ధం కావాలని అన్నారని చెబుతున్నారు. ఇది శుద్ధ తప్పు. సోను. సతీష్ లు వాస్తవాలను వక్రీకరించి చెబుతున్న విషయాలివి.వాస్తవానికి, శాంతి చర్చలకు సంబంధించి సతీష్ అవగాహనలో ఉన్న లోపాలను వివరిస్తూ అమరుడు కామ్రేడ్ నంబాళ్ల కేశవరావ్ అతనికి ఉత్తరాలు రాశారన్నారు.

ఆపరేషన్ కగార్?లో ఎదుర్కొంటున్న నష్టాలను నివారించేందుకు కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరో 2024 ఫిబ్రవరి, ఆగస్టులలో రూపొందించిన ఎత్తుగడలను అమలు చేసేందుకు దృఢంగా పూనుకోవాలని వివరించారు. కాబట్టి ఆయుధాలు విడిచిపెట్టి శాంతి చర్చలకు వెళదామన్నది నంబాళ్ల అభిప్రాయం కాదని అభయ్ స్పష్టం చేశారు. నాడు చెప్పకుండా నేడు విమర్శలా?ప్రపంచీకరణ కారణంగా దేశ కాల పరిస్థితులలో వచ్చిన మార్పుల గురించి కేంద్ర కమిటీ 2021లోనే చర్చించి 'భారత దేశంలో ఉత్పత్తి సంబంధాలలో మార్పులు- మన రాజకీయ కార్యక్రమం' దస్తావేజును రూపొందించిందని ఈ దస్తావేజుతో మల్లోజుల, ఆశన్న నాడు విభేదం వ్యక్తం చేయకుండా ఇప్పుడు తమ అభిప్రాయాలను దస్తావేజుకు భిన్నంగా బహిరంగంగా మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. నిజానికి వారు దేశ పరిస్థితులను అధ్యయనం చేసి తగిన సూచనలు, సలహాలు ఇచ్చి ఉంటే పార్టీకి ఉపయోగపడేది. పార్టీలో అంతర్గత చర్చ కొనసాగించి ఉంటే ఆరోగ్యకరంగా ఉండేది. కానీ తాామున్న బాధ్యతాయుత స్థానాలను, కేడర్ లలో రాజకీయ అధ్యయనంలో ఉన్న బలహీన తలను వినియోగించుకుని కేడర్ ను తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. కొందరు ఎస్?జడ్?సీ సభ్యులు కూడా ఈ తప్పుడు సూత్రీకరణలను ఆమోదించి వీరితో కలిసి లొంగిపోవడం వారిలో అధ్యయన లేమిని తెలియజేస్తోందని విమర్శించారు.

లిదేశ కాల పరిస్థితులలో మార్పుల గురించి చర్చించిన కేంద్ర కమిటీ 2021లో 'భారత దేశంలో ఉత్పత్తి సంబంధాలలో మార్పులు-మన రాజకీయ కార్యక్రమం' దస్తావేజును రూపొందించింది. దేశంలో భూస్వామ్యం ఒక మేరకు బలహీనపడినప్పటికీ, ఇప్పటికీ భూస్వామ్యమే ప్రధాన వైరుధ్యంగా ఉన్నదని స్పష్టం చేసింది. అలాగే పెట్టుబడిదారీ సంబంధాలలో గతంతో పోల్చుకున్నప్పుడు కొన్ని మార్పులు చోటు చేసుకున్నప్పటికీ, మెజారిటీ ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని, భూమి సమస్య మౌలికమైనదని, కాబట్టి దీర్ఘకాలిక ప్రజా యుద్ధ పంథాను కొనసాగించాలని వివరించింది. దేశంలో గడచిన దశాబ్దాలలో సామ్రాజ్యవాద ప్రపంచీకరణ కారణంగా వచ్చిన మార్పులను వివరంగా చర్చించి, ఎత్తుగడలలో మార్పులను రూపొందించింది. ఆయా ప్రాంతాలలో నిర్దిష్ట పరిస్థితులను బట్టి ఎత్తుగడలు ఎక్కడికక్కడ చేపట్టాలన్న మార్గదర్శకత్వం అందించింది.

ఈ దస్తావేజుపై వచ్చిన ప్రశ్నలకు జవాబులు ఇచ్చింది. ఈ దస్తావేజుతో సోను కానీ సతీష్ కానీ విభేదం వ్యక్తం చేయలేదు. ఇప్పుడు తమ అభిప్రాయాలను దస్తావేజుకు భిన్నంగా బహిరంగంగా మాట్లాడుతున్నారు.

నిజానికి దేశ పరిస్థితులను అధ్యయనం చేసి వారు తగిన సూచనలు, సలహాలు ఇచ్చి ఉంటే పార్టీకి ఉపయోగపడేది.

పార్టీలో అంతర్గత చర్చ కొనసాగించి ఉంటే ఆరోగ్యకరంగా ఉండేది. కానీ, వారు తాామున్న బాధ్యతాయుత స్థానాలను, కేడర్ లలో రాజకీయ అధ్యయనంలో ఉన్న బలహీనతను వినియోగించుకుని కేడర్ లను తప్పు దోవ పట్టించారు. బాధ్యతా రహితంగా వ్యవహరించి కర్తవ్యాలను ఉల్లంఘించారు.

కొందరు ఎస్ జడ్ సీ సభ్యులు కూడా ఈ తప్పుడు సూత్రీకరణలను ఆమోదించి వారితో కలిసి లొంగిపోవడం వారిలో అధ్యయన లేమిని తెలియజేస్తుంది.భారత దేశంలో కానీ మరే దేశంలో కానీ విప్లవోద్యమంలో ఉద్యమం పురోగమిస్తున్నందుకే దోపిడీ పాలక వర్గాలు నిర్బంధ క్యాంపెయిన్ లు చేపడతాయి. ఈ క్రమంలో విప్లవోద్యమం ఆటుపోట్లకు, ఎగుడు దిగుడులకు, మలుపులు మెలికలకు గురి అవుతుంది. కేడర్ లలో పారుబోతుతనం వస్తుంది. ప్రజలలో బలహీనుల నుంచి రాజ్యానికి ఉపయోగపడే శక్తులు తయారవుతాయి. తీవ్రమైన నష్టాలు ఎదురవుతాయి. అయితే వీటి వల్ల పార్టీలు వ్యూహం మార్చుకోవు.వ్యూహం దేశ కాల పరిస్థితులపై మాత్రమే ఆధారపడి ఉంటుంది.సోను, సతీష్ లు మారిన పరిస్థితులంటున్న విషయానికి వివరణ ఇవ్వాలి.

పైపై మాటలు రాజకీయ చర్చ కాదు. వారి అవగాహన, ద్రోహం ప్రాణ భయంతో వచ్చినవే తప్ప మరేమీ కాదు.పార్టీ ఎన్నడూ తన లోపాలను, పొరపాట్లను కప్పి పుచ్చుకోదు, కప్పి పుచ్చుకోలేదు.

పార్టీ, ప్రజా సైన్యం, ఐక్య సంఘటన అనే మూడు అద్భుత ఆయుధాలతో భారత కార్మికవర్గ అగ్రగామిగా విప్లవోద్యమానికి మార్గదర్శకత్వం వహించడంలో జరిగిన పొరపాట్లను కాంగ్రెస్ అనంతర 14 సంవత్సరాల కార్యాచరణను సంశ్లేషించి, విశ్లేషించిన కేంద్ర కమిటీ 2020లో రూపొందించిన కేంద్ర రాజకీయ నిర్మాణ సమీక్షలో పేర్కొంది.

వివిధ సర్కులర్ లలో పేర్కొంది.

వీటి గురించి పార్టీలో సభ్యుల వద్ద నుంచి పై స్థాయి కమిటీల వరకు ఎవరికైనా చర్చించే హక్కు, మార్పులు, చేర్పులు చేసే హక్కు ఉంటుంది. పార్టీ నిబంధనావళిని



అనుసరించి ఈ రకమైన చర్చ చేయడం బాధ్యత గల కార్యకర్తలు చేయవలసిన పని. సోను, సతీష్ లు ఒక మేరకు ఈ చర్చ చేసి ఉండవచ్చు. కానీ దస్తావేజుతో తమకు భిన్నాభిప్రాయం ఉన్నదని అనలేదు.

ఇప్పుడు 'కేంద్ర కమిటీ అన్నీ తప్పులే చేసిందం 'టూ సోను ప్రజలకు క్షమాపణలు చెప్పడం, 'ఇక పార్టీ ఏం చేయలేదు, అందరం చచ్చిపోతాం, లేదా సరెండర్ చేయించుకుంటాడం'టూ సతీష్ ఏప్రిల్ నాటి నుంచి మాట్లాడడం ఒక కొసకు వెళ్లి ఆలోచించడం. వారు ఇంతకాలం నమ్మిన మార్క్సిస్టు తత్వశాస్త్ర గతితార్కిక నియమానికి విరుద్ధం.

నిజమైన కమ్యూనిస్టులు గతితార్కిక భౌతికవాద దృష్టితో చూస్తారు. అప్పుడే ప్రతి అంశంలోను ఉన్న పాజిటివ్, నెగిటివ్ అంశాలు అర్థం చేసుకోగలుగుతారు. అనుకూలతలు ఉన్న కాలంలో రాబోయే ప్రతికూలతలను అంచనా కడతారు, అలాగే ప్రతికూలతలలో అనుకూలతలను చూడగలుగుతారు. ఇలా చేయకపోతే పెడధోరణి పట్టి, ఒక కొసకు వెళ్లిపోతారు. సోను, సతీష్ లు చేసినదిదే. పరిస్థితులకు తగిన విధంగా తమ్ము తాము ఎదిగించుకోకపోవడం వల్లనే సోను, సతీష్ లు పెడతోవ పట్టారు.

వారిలో సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న సైద్ధాంతిక, రాజకీయ, నిర్మాణపర, వ్యవహారపర లోపాలను పై, తమ, కింది స్థాయి కమిటీల నుంచి వస్తున్న విమర్శలను స్వీకరించి, సరిదిద్దుకోవాలన్న నిజాయితీ కొరవడడంతో నేడు ఈ స్థితికి చేరుకున్నారని అభయ్ విమర్శించారు.

. ప్రాణాలు అర్పించాలన్న అంకిత భావంతో విప్లవంలోకి వచ్చిన వారు చివరి వరకు కొనసాగుతారని అలా కాకుండా విప్లవానికి ద్రోహం తలపెట్టాలని కుటిల బుద్ధితో ఉన్నవారు విప్ల సిద్ధాంతంపై, రాజకీయ పంథాపై పార్టీపై తప్పుడు మాటలు మాట్లాడుతూ ప్రజలను, కేడర్ ను గందరగోళానికి గురి చేస్తారని పేర్కొన్నారు. తెలిసీ తెలియకుండా తప్పుదోవ పట్టిన వారు సరైన పద్ధతిలో ఆలోచిస్తే ఎప్పటికైనా తిరిగి విప్లవం పక్షం వస్తారని, వర్గ రాజకీయాలను గుర్తించిన విప్లవ కేడర్ లు ప్రజలు ఈ అవకాశవాదుల మూర?పు మాటలు నమ్మరని పేర్కొన్నారు.

దేశంలో మావోయిస్టు పార్టీ సమసమాజ స్థాపనతో అంతిమంగా విజయం సాధించే దిశగా ప్రయాణం చేస్తూనే ఉంటుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

దేశంలో పీడిత ప్రజలు, సమూహాలు, ప్రజాస్వామికవాదులు, ప్రగతి కాముకులు, పాత్రికేయులు, ప్రజలూ అందరూ ఈ విషయాలను అర్థం చేసుకుంటూ తమ వంతు కర్తవ్యంగా విప్లవంలో భాగస్వాములుగా కొనసాగుతారని ఆశిస్తున్నాం. భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) దేశంలో వ్యవసాయ విప్లవం ద్వారా నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని పరిపూర్తి చేసి, ప్రజల రాజ్యాధికారం సాధించి, సమసమాజ స్థాపన దిశగా అంతిమంగా కమ్యూనిజం సాధించే దిశగా ప్రయాణం చేస్తూ ఉంటుందని ఈ సందర్భంగా మరోసారి తెలియజేస్తున్నామని అభయ్ స్పష్టం చేశారు.

AU SMALL FINANCE BANK

Registered Office:19-A Dhuleshwar Garden, Jaipur, Rajasthan, India, 302001. www.aubank.in

**LOAN AGAINST GOLD - AUCTION NOTICE ON "AS IS WHERE IS" BASIS**

The below mentioned borrower/s have been issued notices to pay their outstanding amounts towards the loan against gold facilities availed from AU Small Finance Bank Limited ("Bank"). Since the borrower/s has/have failed to repay his/their dues, we are constrained to conduct an auction of pledged gold items/articles on **11 December 2025 between 11:00 AM – 3:00 PM (Time)** at below mentioned branches according to the mode specified therein. In the case of deceased borrowers, all conditions will be applicable to legal heirs. Please note that in the event of failure of the above auction, the bank reserves its right to conduct another auction without prior intimation.

**E-Auction Branch Details (E-auction will be conducted by using Weblink - https://gold.samil.in**

HANAMKONDA - WARANGAL -25660000111097 25660000161902 25660000584945 24660002520234|HUSNABAD -25660000138076|HUZURABAD -25660000150123 25660000086753|JAGTIAL -25660000098330 25660000077860 25660000106937|JOGIPET -25660000153707 25660000075824|KHAMMAM -25660000154965|KODAD -25660000098620 25660000069505|KORUTLA -25660000210791 25660000163898|KOTHAGUDEM -25660000883673|MANTHANI -25660000140552|NAGARKURNOOL -25660000487008|NARAYANAPET -25660000502632 25660000084926|NARAYANKHED -25660000219205|PARKAL -25660000137618 25660000488606 25660000109302|PEDDAPALLE -25660000095115|SIDDIPET -25660000126189|SURYAPET -25660000108924|VEMULAWADA -25660000163618

**Note:** The auction is subject to certain terms and conditions mentioned in the bid form, which is made available before the commencement of auction.

Sd/-
Manager
AU Small Finance Bank Limited

సూర్య
హైదరాబాద్
మంగళవారం
11 నవంబర్ 2025

# సంపాదకీయం



## ప్రతిజ్ఞలు కాదు కార్యాచరణ కావాలి!

క్యూటో నుండి షర్మ్ ఎల్ షేక్ వరకు దశాబ్దాలుగా జరిగిన తీర్మానాలు, వార్షిక సదస్సుల తర్వాత కూడా మన భూమి నిరంతరం వేడెక్కుతూనే ఉంది. ఈ క్లిష్ట సమయంలో, ప్రభుత్వాలపై, పెద్ద వ్యాపార సంస్థలపై చర్యలు తీసుకోవాలని %-% కేవలం చర్చలు కాకుండా %-% ఒత్తిడి గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగింది. సరిగ్గా ఈ నేపథ్యంలో, ప్రపంచంలోనే అతిపెద్ద ఉష్ణమండల వర్షారణ్యానికి సరిహద్దులో ఉన్న బ్రెజిల్లోని బెలెం నగరంలో 'కాప్ 30'సమావేశం నేడు, నవంబర్ 10, 2025న ప్రారంభమైంది. అమెజాన్ ప్రాంతం వాతావరణంలో అత్యంత ముఖ్యమైన కార్బన్ సింక్గా ఉంది. ఇది అడవుల నరికివేత మరియు వాతావరణ మార్పులకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో అగ్రగామిగా నిలబడడం, ఈ సదస్సు యొక్క ప్రాముఖ్యతను స్పష్టం చేస్తోంది. అందువల్ల, ఈ ఏడాది సమావేశం కేవలం మరో వార్షిక కార్యక్రమంగా కాకుండా, ఒక మలుపుగా, సత్య పరీక్షగా పరిగణించబడుతోంది. పారిస్ ఒప్పందంలో నిర్దేశించిన 1.5ిీ%జ% ఉష్ణోగ్రత పరిమితిని ప్రపంచం తాత్కాలికంగా ఉల్లంఘించే మార్గంలో ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్న కఠినమైన నేపథ్యంలో ఈ శిఖరాగ్ర సమావేశం మొదలైంది.

ఐక్యరాజ్యసమితి సెక్రటరీ-జనరల్ ఆంటోనియో గుటెర్రస్ నాయకుల శిఖరాగ్ర సమావేశంలో చేసిన ప్రకటనలో ఎటువంటి మొహమాటం లేదు: "ఇక సంప్రదింపులకు సమయం లేదు. కార్యాచరణ, కార్యాచరణ, కార్యాచరణకు మాత్రమే సమయం ఉంది." ఈ కఠినమైన వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకుని, బ్రెజిల్ అధ్యక్షతన జరుగుతున్న ఈ కాప్ 30, 30 ముఖ్య లక్ష్యాలతో కూడిన ఒక కార్యాచరణ అజెండా చుట్టూ తిరగనుంది. ఈ ప్రయత్నాన్ని బ్రెజిల్ ఒక దేశీయ పదం అయిన 'ముతిరావో' అంటే "సామూహిక కృషి" గా అభివర్ణించింది. వాతావరణ సమస్యపై ప్రపంచ పోరాటంలో స్థానిక నాయకత్వాన్ని, భాగస్వామ్యాన్ని పెంచాలనే బ్రెజిల్ లక్ష్యాన్ని ఇది ప్రతిబింబిస్తుంది. స్థానిక తెగల నుండి వ్యాపార ప్రముఖుల వరకు అన్ని వర్గాలు గతంలో ఇచ్చిన వాతావరణ వాగ్దానాలను నెరవేర్చడానికి సహాయపడాలని ప్రభుత్వం కోరుకుంటోంది. అయినప్పటికీ, కాప్ లలో రూపొందించే కార్యాచరణ అజెండాలు చట్టపరమైన బైండింగ్ కాకుండా, స్వచ్ఛంద ప్రతిజ్ఞలపైనే ఆధారపడి ఉంటాయి, ఇది ప్రధాన లోపం. ఈ సదస్సులో జరగబోయే చర్చల్లో అత్యంత ప్రధానమైన అంశం నిధుల సమీకరణ. వాతావరణ మార్పులను ఎదుర్కోవడానికి, శుద్ధ ఆర్థిక వ్యవస్థకు మారడానికి 2035 నాటికి ప్రతి సంవత్సరం కనీసం $1.3 ట్రిలియన్ల వాతావరణ పెట్టుబడులు అవసరం. కానీ ప్రస్తుత నిధుల కొరత ఆశించినంత ఎక్కువగా ఉంది. ఈ సదస్సు కేంద్ర బిందువు నిలవనున్న 'బాకు-టు-బెలెం $1.3 ట్రిలియన్ రోడ్మ్యాప్' నివేదిక, వనరులు సమీకరించడానికి ఐదు ప్రాధాన్యతలను నిర్దేశించింది. వీటిలో బహుళ-పక్ష వాతావరణ నిధులను పెంచడం, కాలుష్య కార్యకలాపాలపై పన్ను విధించడంలో సహకారాన్ని బలోపేతం చేయడం మరియు సార్వభౌమ రుణాన్ని వాతావరణ పెట్టుబడిగా మార్చడం వంటి కీలక చర్యలు ఉన్నాయి. ఇలాంటి చర్యల ద్వారా అభివృద్ధి చెందుతున్న దేశాలకు $100 బిలియన్ల వరకు నిధులను అందించే అవకాశం ఉంది. ఈ నివేదిక, ప్రభుత్వాలు వాతావరణ విధానాలపై కఠిన నిర్ణయాలు తీసుకున్నప్పుడు కార్పొరేషన్లు తమపై దావా వేయడానికి వీలు కల్పించే పెట్టుబడి ఒప్పంద నిబంధనలను రద్దు చేయాలని కూడా విజ్ఞప్తి చేసింది. ఎందుకంటే, ఇలాంటి వివాదాలు ఇప్పటికే ప్రభుత్వాలకు %ు%83 బిలియన్ల భారం కలిగించాయి.

కాప్ 30 అజెండాలో ఉన్న మరో కీలక అంశం, ప్రతి దేశం యొక్క జాతీయ వాతావరణ ప్రణాళికలు. 1.5 C పరిమితిని కాపాడాలంటే, 2030 నాటికి ప్రపంచ ఉద్గారాలు 60% తగ్గాలి, కానీ ప్రస్తుత ఎన్ డి సిలు కేవలం 10% కోతనే లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ భారీ అంతరాన్ని బెలెం సదస్సు పూడ్చాల్సి ఉంది. అంతేకాకుండా, వాతావరణ మార్పులకు అనుగుణంగా దేశాలు మారడానికి అవసరమైన ప్రోగ్రెస్ ట్రాక్ చేయడానికి 100 అంతర్జాతీయ సూచికలను ఆమోదించాలని ప్రతినిధులు భావిస్తున్నారు. ప్రస్తుతం 172 దేశాలలో కనీసం ఒక అనుసరణ విధానం ఉన్నప్పటికీ, నిధుల కొరత తీవ్రంగా ఉంది. అభివృద్ధి చెందుతున్న దేశాల అవసరాలను తీర్చడానికి అనుసరణ నిధులు 2035 నాటికి పన్నెండు రెట్లు పెరగాలని యుఎన్ ఈ పి హెచ్చరిస్తోంది. ఈ నేపథ్యంలో, వాతావరణ చర్యల అనుసానతలను మరింత పెంచకుండా చూసే జస్ట్ ట్రాన్సిషన్ వర్క్ ప్రోగ్రామ్ ముందుకు తీసుకెళ్లడం కూడా ఈ సమావేశంలో అత్యంత కీలకం.

బ్రెజిల్లోని బెలెం వేదికగా ప్రారంభమైన కాప్ 30 సమావేశం, ప్రపంచ భవిష్యత్తుకు కేవలం ముఖ్యం అనడం కంటే, ఇది జీవన్మరణ సమస్య అని చెప్పడం అతిశయోక్తి కాదు. వాతావరణ మార్పుల పోరాటంలో గత మూడు దశాబ్దాలుగా ఎన్నో తీర్మానాలు, ఎన్నో వాగ్దానాలు విన్నాం. కానీ, 1.5ిీ%జ% ఉష్ణోగ్రత పెరుగుదల పరిమితి అంచున ప్రపంచం నిలబడి ఉన్న ఈ తరుణంలో, ఈ సమావేశం యొక్క ఫలితాలు రాబోయే తరాల విధిని శాశ్వతంగా నిర్ణయిస్తాయి. ఇది కేవలం వాతావరణ నిపుణుల సమావేశం కాదు; ఇది భూమి యొక్క మనుగడకు సంబంధించిన అంతిమ పరీక్ష.

ఈ సమావేశం అత్యంత కీలకం కావడానికి మరో ప్రధాన కారణం ఆర్థిక న్యాయం (క్లైమేట్ ఫైనాన్స్). అభివృద్ధి చెందుతున్న దేశాలకు వాతావరణ మార్పులను ఎదుర్కోడానికి అవసరమైన %డు%1.3 ట్రిలియన్ల నిధులను సమీకరించడానికి 'బాకు-టు-బెలెం రోడ్మ్యాప్' ఇక్కడ చర్చకు రానుంది. నిధుల కొరత అనేది కేవలం ఆర్థిక సమస్య కాదు; ఇది ధనిక దేశాలు పేద దేశాల పట్ల చూపుతున్న చారిత్రక బాధ్యతారాహిత్యం. ధనిక దేశాలు తమ కర్తవ్యాన్ని నిజాయితీగా నిర్వర్తించకపోతే, పేద దేశాలు పాత, కాలుష్యభరితమైన ఇంధన వనరుల నుండి బయటపడలేవు. తద్వారా ప్రపంచ ఉష్ణోగ్రత పెరుగుదలను అరికట్టాలనే సమిష్టి లక్ష్యం విఫలమవుతుంది. వాతావరణ విపత్తుల వల్ల ఇప్పటికే నష్టపోయిన దేశాలకు పరిహారం అందించే 'నష్టాలు మరియు నష్టం' నిధినిబలోపేతంచేయడంకూడా గ్లోబల్ సాలిడారిటీకి (ప్రపంచ సమైక్యతకు) ఒక పరీక్ష. బ్రెజిల్లోని బెలెం నగరంలో జరుగుతున్న కాప్ 30 సదస్సు కేవలం ప్రభుత్వాల మరియు నిధుల నిర్ణేతలబాధ్యత మాత్రమే కాదు.ఇది భూమిపై నివసించే ప్రతి ఒక్కరి సమిష్టి బాధ్యత. ఈ కీలకమైన తరుణంలో, ప్రపంచం ఈ సమావేశానికి కేవలం ప్రేక్షక పాత్ర వహించకుండా, క్రియాశీలకంగా, తీవ్రమైన మార్పులతో కూడిన స్పందనను ఇవ్వాలి. ప్రతి దేశం, ప్రతి పౌరుడు మరియు ప్రతి వ్యాపార సంస్థ వాతావరణ మార్పులను కేవలం "పర్యావరణ సమస్య"గా కాకుండా, మానవ హక్కుల సమస్యగా మరియు సామాజిక న్యాయ సమస్యగా గుర్తించాలి.

ప్రపంచ ప్రభుత్వాలు గత తీర్మానాల పరిధిని దాటి, నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాలి. శిలాజ ఇంధనాల వినియోగాన్ని దశలవారీగా తొలగించడానికి ఒక స్పష్టమైన, కఠిన మైన కాలపరిమితిని నిర్ణయించాలి. పునరుత్పాదక శక్తి ఉత్పత్తిని కేవలం లక్ష్యాలుగా కాకుండా, ఆచరణలో మూడు రెట్లు పెంచేందుకు తక్షణ పెట్టుబడులు పెట్టాలి. అభివృద్ధి చెందిన దేశాలు తమ చారిత్రక బాధ్యతను గుర్తించి, పేద దేశాలకు వాతావరణ మార్పుల నుండి రక్షణ కోసం మరియు శుద్ధ ఇంధన వనరుల వైపు మారడానికి అవసరమైన %డు%1.3 ట్రిలియన్ల నిధులను నిజాయితీగా సమకూర్చడంపై ఒక పారదర్శకమైన రోడ్మ్యాప్ ప్రకటించాలి. అంతేకాకుండా, వాతావరణ విపత్తుల వల్ల నష్టపోయిన దేశాలకు పరిహారం అందించే 'నష్టాలు మరియు నష్టం' నిధికి భారీగా నిధులు సమకూర్చాలి. న్యాయం కోసం నిలబడాలి.

పెద్ద కార్పొరేషన్లు, ముఖ్యంగా శిలాజ ఇంధన పరిశ్రమలు, 'గ్రీన్ వాషింగ్' ప్రచారాలను తక్షణమే మానుకోవాలి. కేవలం లాభాల గురించి ఆలోచించడం మానేసి, తమ ఉద్గారాలను తగ్గించడానికి తక్షణ మరియు కొలవదగిన చర్యలు తీసుకోవాలి. తమ వ్యాపార నమూనాలను పూర్తిగా శుద్ధ శక్తి మరియు సుస్థిరత ఆధారంగా మార్చాలి. సంస్థాగత పెట్టుబడిదారులు, బ్యాంకులతో సహా, శిలాజ ఇంధన ప్రాజెక్టులకు పెట్టుబడి మానేసి, పునరుత్పాదక శక్తి మరియు వాతావరణ అనుకూల సాంకేతికతలలోకి నిధులను మళ్లించాలి. తమ సప్లై చెయిన్లలో కూడా వాతావరణ అనుకూలతను పాటించేలా కఠిన నియమాలను అమలు చేయాలి.

ప్రపంచ పౌర సమాజం మరియు ప్రతి పౌరుడు ఈ చర్యలను కేవలం వార్తలుగా చూడకుండా, తమ హక్కుగా భావించి, ప్రభుత్వాలు మరియు సంస్థలను నిలదీయాలి. స్థానిక స్థాయిలో వాతావరణ అనుకూల జీవనశైలిని అవలంబించాలి %-% అంటే, ప్రజారవాణా పద్ధతులు, ఆహారపు అలవాట్లు మరియు వ్యర్థాల నిర్వహణ వంటి వాటిలో మార్పులు తీసుకురావాలి. అడవుల రక్షణ మరియు స్థానిక (ఇండిజినస్) ప్రజల హక్కుల కోసం జరుగుతున్న ఉద్యమాలకు మద్దతు ఇవ్వాలి. 'ముతిరావో' స్ఫూర్తిని అనుసరించి, ప్రజలు తమ కమ్యూనిటీలలో స్థానిక 'సామూహిక కృషి' ద్వారా వాతావరణ మార్పులకు అనుగుణంగా మారే ప్రయత్నాలు మొదలు పెట్టాలి. ఈ నిరంతర ఒత్తిడి మరియు జవాబుదారీతనం మాత్రమే కాప్ 30 లో తీసుకోబోయే నిర్ణయాలను వాస్తవంలోకి తీసుకురాగలవు.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు
క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక
ఎటిటోరియల్ మెయిల్ ఐడికి గాని
పంపవలసినదిగా మనవి
మెయిల్ : suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185,
M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar,
AyyappaSociety Opp: Hi-Tech City, Hyderabad - 500 072.



# 'క్రిప్టో రేసు'లో భారత్ వెనుకంజ!

- దేశ ఆర్థిక విధానంలో సాంకేతిక అవిష్కరణలకు పెద్దపీట వేస్తున్న థాయ్
- పన్ను భారం లేకపోవడం వల్ల వెల్లువెత్తనున్న అంతర్జాతీయ పెట్టుబడిదారులు
- పలు దేశాలలో క్రిప్టో లాభాలపై పన్నులు లేకుండా లేదా చాలా తక్కువ పన్నులతో నియంత్రణ
- ప్రపంచ క్రిప్టో హబ్బుగా అభివృద్ధి చెందుతున్న పలు దేశాలు
- భారత్లో మాత్రం అనిశ్చిత వైఖరితో అధిక పన్ను భారం- వెనక్కి తగ్గుతున్న దేశీయ పెట్టుబడిదారులు

తేజస్విని
హైదరాబాద్

థాయిలాండ్ ప్రభుత్వం క్రిప్టోకరెన్సీల అమ్మకం ద్వారా వచ్చే మూలధన లాభాలపై సున్నా శాతం పన్ను విధిస్తున్నట్లు ప్రకటించడం ప్రపంచ డిజిటల్ ఆర్థిక రంగంలో ఒక సంచలనాత్మక చర్య. ఈ నిర్ణయం కేవలం పన్ను రాయితీ మాత్రమే కాదు, దేశ ఆర్థిక విధానంలో సాంకేతిక ఆవిష్కరణలకు పెద్దపీట వేయాలనే థాయిలాండ్ యొక్క గట్టి సంకల్పాన్ని తెలియజేస్తుంది. ఈ చర్య థాయిలాండ్ను ఆసియాలోనే అత్యంత ఆకర్షణీయమైన క్రిప్టో హబ్గా మార్చే సామర్థ్యాన్ని కలిగి ఉంది. మూలధన లాభాలపై పన్ను భారం లేకపోవడం వల్ల అంతర్జాతీయ పెట్టుబడిదారులు మరియు పెద్ద క్రిప్టో ట్రేడింగ్ కంపెనీలు తమ కార్యకలాపాలను ఇక్కడికి తరలించడానికి మొగ్గు చూపుతాయి. తత్ఫలితంగా, దేశీయంగా ద్రవ్యత పెరుగుతుంది, స్థానిక ఎక్స్ఛేంజీలు బలపడతాయి మరియు కొత్త బ్లాక్చెయిన్ స్టార్టప్లు, ఆవిష్కరణలు పుంజుకుంటాయి. థాయిలాండ్ తీసుకున్న ఈ నిర్ణయం, క్రిప్టోను ఆస్తిగా కాకుండా, ఆర్థిక వృద్ధికి దోహదపడే ఒక సాంకేతిక సాధనంగా చూడాలనే సందేశాన్ని ప్రపంచ దేశాలకు పంపింది.

ఇటువంటి సున్నా లేదా తక్కువ పన్ను విధానాలను ఇప్పటికే అనేక దేశాలు అమలు చేయడం ద్వారా క్రిప్టో పెట్టుబడులను ఆకర్షించడంలో విజయం సాధించాయి. ఉదాహరణకు, మాల్టాను 'బ్లాక్చెయిన్ ఐలాండ్'గా అభివర్ణిస్తారు, ఎందుకంటే ఇక్కడ క్రిప్టో ట్రేడింగ్పై సున్నా మూలధన లాభాల పన్ను ఉంది. అలాగే, పోర్చుగల్లో కూడా వ్యక్తిగత క్రిప్టో లాభాలపై పన్ను దాదాపుగా లేదు. ఇక దుబాయ్ (యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్) మరియు సింగపూర్ వంటి దేశాలు క్రిప్టో లాభాలపై పన్నులు లేకుండా లేదా చాలా తక్కువ పన్నులతో నియంత్రణ స్పష్టతను అందించడం ద్వారా ప్రపంచ క్రిప్టో హబ్బులుగా అభివృద్ధి చెందాయి. ఈ దేశాలు ప్రధానంగా క్రిప్టో పెట్టుబడుల ద్వారా తమ ఆర్థిక వ్యవస్థలో ఫైనాన్షియల్ టెక్నాలజీ ఆవిష్కరణలను, వైవిధ్యాన్ని పెంపొందించడానికి కృషి చేస్తున్నాయి. ఈ ప్రపంచ ధోరణిని భారతదేశం గమనించకుండా, కేవలం భయం మరియు సందేహాల చట్రంలో ఇరుక్కుపోవడం అత్యంత ఆందోళన కలిగించే విషయం.

**భారత్ ఎందుకు వెనుకబడింది ?** ఈ థాయిలాండ్ యొక్క సరళీకృత పన్ను విధానంతో పోలిస్తే, భారతదేశం యొక్క వైఖరి అధిక పన్నుల భారం, కఠినమైన నిబంధనలతో కూడి ఉంది. మన దేశంలో, క్రిప్టోకరెన్సీలు సహా "వర్చువల్ డిజిటల్ ఆస్తుల" ఐదిటీ ద్వారా వచ్చే లాభాలపై 30% ఫ్లాట్ పన్ను (అదనపు సెస్/సర్చార్జీలతో సహా) విధించబడుతోంది. అంతేకాకుండా, ఈ అధిక పన్నుతో పాటు, క్రిప్టో లాభాలను వ్యతిరేకంగా ఇతర లాభాలను సర్దుబాటు చేసుకునే అవకాశం లేదు, మరియు నష్టాలను ముందుకు తీసుకెళ్లడానికి కూడా అనుమతించడం లేదు. లావాదేవీల రుసుముల వంటి ఇతర ఖర్చులను కూడా మినహాయించుకోవడానికి సాధారణంగా వీలు ఉండదు. నిర్దిష్ట పరిమితికి మించిన విడిఏ బదిలీలపై 1% టీడీఎస్ కూడా వర్తిస్తుంది. క్రిప్టో లావాదేవీలపై పన్ను విధింపు విషయంలో భారత్ స్పష్టత ఇచ్చినది నిజమే అయినప్పటికీ, ఈ భారీ నిర్బంధం పెట్టుబడిదారులను నిరుత్సాహపరుస్తోంది.

భారతదేశం క్రిప్టో విషయంలో ఇంకా అనిశ్చిత వైఖరిని ప్రదర్శిస్తోంది. అధిక పన్ను భారం దేశీయ పెట్టుబడిదారులు మరియు వ్యాపారాలను విదేశీ ఎక్స్ఛేంజీలకు తరలిపోయేలా చేసింది, తద్వారా భారత్ భారీగా పన్ను ఆదాయాన్ని కోల్పోతోంది. ఈ అనిశ్చితికి ప్రధాన కారణం, ఆర్బీఐ డిప్యూటీ గవర్నర్ వంటి కీలక ఆర్థిక అధికారులు క్రిప్టోకరెన్సీల పట్ల వ్యక్తం చేస్తున్న తీవ్ర వ్యతిరేకత. క్రిప్టోకు అంతర్గత విలువ లేదని, ఇది పూర్తిగా ఊహాజనితమని, మరియు దేశ ద్రవ్య స్థిరత్వానికి ముప్పు కలిగించవచ్చని ఆర్బీఐ పదేపదే హెచ్చరిస్తుంది. అయితే, ఈ ప్రతికూల దృక్పథం ఇకపై తొలగిపోవాల్సిన అవసరం ఉంది. క్రిప్టోను కేవలం ఒక ప్రమాదకరమైన 'ఆస్తి'గా చూడటం మానేసి, దాని వెనుక ఉన్న బ్లాక్చెయిన్ టెక్నాలజీ అందించే అపారమైన అవకాశాలను ప్రభుత్వం గుర్తించాలి.

**వ్యతిరేకత :** ఆర్బిఐ అధికారులు , ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన ఇతర నిపుణులు క్రిప్టోకరెన్సీలను వ్యతిరేకంగా గట్టిగా మాట్లాడారు. వారిలో ముఖ్యులు ఆర్బీఐ మాజీ గవర్నర్ శక్తికాంత దాస్ మరియు ప్రస్తుత డిప్యూటీ గవర్నర్ టి. రవి శంకర్. క్రిప్టో అనేది ఊహాజనిత అంశం అని, దీనికి ఎలాంటి అంతర్లీన విలువ లేదని శక్తికాంత దాస్ చాలాసార్లు స్పష్టం చేశారు. ఒక సందర్భంలో, క్రిప్టో కరెన్సీలు ఆర్థిక వ్యవస్థకు, దేశ ద్రవ్య విధాన స్థిరత్వానికి పెద్ద ప్రమాదం కలిగి స్తాయని, ఈ ఆస్తులను అనుమతిస్తే తదుపరి ఆర్థిక సంక్షోభం ఇక్కడి నుండే రావచ్చని కూడా ఆయన హెచ్చరించారు. అదేవిధంగా, ఆర్బీఐ డిప్యూటీ గవర్నర్ టి. రవి శంకర్ కూడా క్రిప్టో యొక్క ప్రతికూలతలపై పదేపదే మాట్లాడారు. క్రిప్టోను అనుమతించడం అనేది దేశ ఆర్థిక వ్యవస్థలో డాలరీకరణ కు దారితీయవచ్చునని, మరియు దేశ ద్రవ్య విధాన సార్వభౌమాధికారం ను బలహీనపరుస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వీరిద్దరూ ఈ వ్యవస్థలో ఫైనాన్షియల్ మార్కెట్ల అస్థిరత మరియు పెట్టుబడిదారుల రక్షణ లేమి గురించి ప్రధానంగా దృష్టి సారించారు. ఈ ఆర్బీఐ అధికారుల వైఖరికి మద్దతుగా, కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖలోని కొందరు అధికారులు మరియు పార్లమెంట్ స్థాయి కమిటీలు కూడా క్రిప్టో పట్ల తమ అనుమానాలను వ్యక్తం చేశాయి. క్రిప్టో అనేది కేవలం "పొంజీ స్కీమ్" మాదిరిగా ఉందని, పెట్టుబడిదారులకు ఎటువంటి రక్షణ ఉండదని, మరియు ప్రధానంగా మనీ లాండరింగ్ మరియు టెర్రర్ ఫైనాన్సింగ్ వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు ఇది ఉపయోగపడుతుందని ఆర్థిక నిపుణులు హెచ్చరించారు. ఈ ప్రతికూల ప్రకటనల కారణంగానే, ప్రభుత్వం క్రిప్టో లాభాలపై 30% అధిక పన్ను మరియు 1% టీడీఎస్ ను విధించింది. ఈ కఠినమైన చర్యలు కేవలం క్రిప్టో పట్ల దేశ ద్రవ్య స్థిరత్వానికి ఎదురయ్యే ముప్పును మరియు పెట్టుబడిదారులు కోల్పోయే ప్రమాదాన్ని తగ్గించడమే తమ లక్ష్యమని ఆర్బీఐ మరియు ఆర్థిక వ్యవస్థ సంబంధిత అధికారులు స్పష్టం చేశాయి.

ప్రపంచంలోనే అత్యధిక యువ జనాభా, అపారమైన సాంకేతిక నైపుణ్యం ఉన్న భారతదేశం క్రిప్టోకరెన్సీ మరియు బ్లాక్చెయిన్ ఆవిష్కరణలను అందిపుచ్చుకోవడంలో అనుసరిస్తున్న నిదానమైన, కఠినమైన వైఖరి దేశ ఆర్థిక భవిష్యత్తుకు తీవ్రమైన ముప్పును కలిగిస్తోంది. థాయిలాండ్ సున్నా పన్ను నిర్ణయం, అమెరికా మరియు యూరోపియన్ యూనియన్ వంటి దేశాల నియంత్రణ స్పష్టత కారణంగా భారతీయ సాంకేతిక నిపుణులు మరియు క్రిప్టో స్టార్టప్లు తమ కార్యకలాపాలను విదేశాలకు తరలించడానికి మొగ్గు చూపుతున్నారు. ఈ "ఫ్లైట్ ఆఫ్ క్యాపిటల్ అండ్ టాలెంట్" (పెట్టుబడులు మరియు ప్రతిభ తరలిపోవడం) అనేది దీర్ఘకాలంలో దేశీయ ఆర్థిక వృద్ధికి, ఉద్యోగ కల్పనకు మరియు పన్ను ఆదాయానికి పెద్ద నష్టాన్ని కలిగిస్తుంది.నియంత్రణపరమైన అనిశ్చితి, మరియు క్రిప్టో ఆస్తులపై తరచుగా వ్యక్తం చేయబడు తున్న ప్రతికూల దృక్పథం కారణంగా, ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడి సంస్థలు కూడా భారతదేశ క్రిప్టో మార్కెట్లో భారీగా పెట్టుబడి పెట్టడానికి వెనుకాడుతున్నాయి. పొరుగు దేశాలు మరియు గల్ఫ్ దేశాలు సరళీకృత పన్ను మరియు స్పష్టమైన నియంత్రణ విధానాల ద్వారా కొత్త సాంకేతిక కేంద్రాలుగా మారుతున్నప్పుడు, భారత్ ఈ రేసులో వెనుకబడి పోవడం వల్ల ప్రపంచ ఆర్థిక వేదికపై తన సామర్థ్యాన్ని కోల్పోతోంది.

ప్రపంచం వెబ్ 3 మరియు డీసెంట్రలైజ్డ్ ఫైనాన్స్ వైపు వేగంగా అడుగులు వేస్తున్న ప్రస్తుత తరుణంలో, ఈ రంగంలో అగ్రగామిగా నిలవాల్సిన భారత్, కేవలం అంతర్జాల మరియు అపోహల కారణంగా తన అవకాశాలను చేజేతులా జారవిడుచుకుంటుందనే ఆందోళన నిపుణులలో బలం గా ఉంది.ఈ ప్రతికూలత మరియు అధిక పన్నుల భారం తొలగిపోయి, భారత్ క్రిప్టో రంగంలో ఒక ముందడుగు వేసే మార్పుని ఏర్పరుచుకోవాలి. మొదటగా, ప్రభుత్వం పన్ను రేటును ప్రపంచ దేశాలకు అనుగుణంగా హేతుబద్ధీకరించి , 30% నుండి 10% లేదా 15% స్థాయికి తగ్గించాలి. తద్వారా, దేశీయ పెట్టుబడి దారులు తిరిగి భారతీయ ఎక్స్ఛేంజీలకు వచ్చి, ప్రభుత్వానికి పన్ను ఆదాయాన్ని పెంచుతారు. రెండవది, క్రిప్టోను నిషేధించడం లేదా కేవలం అధిక పన్నులు విధించడం కాకుండా, సమతుల్యమైన మరియు స్పష్టమైన నియంత్రణ చట్టం తీసుకురావాలి. ఈ చట్టపరమైన స్పష్టత పెట్టుబడిదారులకు భద్రతను అందిస్తుంది , మోసాలను అరికడుతుంది మరియు చట్టవిరుద్ధ కార్యకలాపాలను నియంత్రి స్తుంది. ఆర్బీఐ అభివృద్ధి చేస్తున్న సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ పై దృష్టి పెడుతూనే, ప్రైవేట్ క్రిప్టో ఆస్తులకు సంబంధించిన ఆవిష్కరణలను కూడా అణచివేయకుండా ప్రోత్సహించాలి. 'టెక్నాలజీ ఫస్ట్, ట్యాక్స్ నెక్స్ట్' అనే విధానాన్ని అనుసరిస్తేనే, భారత్ ప్రపంచ క్రిప్టో ఆవిష్కరణల రేసులో ముందుండటమే కాకుండా, తన యువతకు, ఆర్థిక వ్యవస్థకు కొత్త అవకాశాల ద్వారాలు తెరుస్తుంది.

గ్లోబల్ క్రిప్టో రేసులో ఇతర దేశాలు దూకుడు థాయిలాండ్ తన సున్నా క్యాపిటల్ గెయిన్ ట్యాక్స్ నిర్ణయం ద్వారా పెట్టుబడులను ఆకర్షిస్తున్న ప్రస్తుత తరుణంలో, క్రిప్టో మరియు బ్లాక్చెయిన్ టెక్నాలజీల విషయంలో అమెరికా, పాకిస్తాన్ సహా ఇతర ప్రపంచ దేశాలు విభిన్న వ్యూహాలతో వేగంగా ముందుకు సాగుతున్నాయి. క్రిప్టోను నియంత్రించడమేగాక అవిష్కరణలను ప్రోత్సాహించడం అనే లక్ష్యాల మధ్య సమతుల్యత సాధించడానికి ప్రతి దేశం ప్రయత్నిస్తోంది.

**అమెరికా:** అమెరికా ప్రపంచంలోనే అతిపెద్ద క్రిప్టో మార్కెట్లలో ఒకటి. ఇక్కడ వాతావరణం నియంత్రణ స్పష్టత మరియు విస్తృత ఆవిష్కరణల అనే రెండు అంశాల మధ్య తిరుగుతోంది. అమెరికా ఆర్థిక నియంత్రణ సంస్థలు - సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ మరియు కమొడిటీ ఫ్యూచర్స్ ట్రేడింగ్ కమిషన్ - క్రిప్టో ఆస్తులను ఏ విధంగా వర్గీకరించాలి (సెక్యూరిటీలా లేదా కమొడిటీస్) అనే దానిపై చట్టపరమైన స్పష్టత తీసుకురావడానికి కృషి చేస్తున్నాయి. ముఖ్యంగా, క్రిప్టో పెట్టుబడిదారుల మరియు ఎక్స్ఛేంజీలకు భద్రత కల్పించడానికి, ఫెడరల్ స్థాయి నియంత్రణ చట్టాన్ని రూపొందించడంపై దృష్టి సారించింది. అదే సమయంలో, ప్రపంచంలోనే అత్యధికంగా బ్లాక్చెయిన్ స్టార్టప్లు మరియు వెంచర్ క్యాపిటల్ ఫండింగ్ను అమెరికాలో ఉన్నాయి. ఇటీవల, స్పాట్ బిట్కాయిన్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్లు ఆమోదం పొందడం, క్రిప్టోను ప్రధాన ఆర్థిక వ్యవస్థలోకి తీసుకురావడంలో అమెరికా ఎంత వేగంగా ఉందో తెలియజేస్తుంది. ఈ చర్యలు అమెరికాను కేవలం క్రిప్టో మార్కెట్గా కాకుండా,బ్లాక్చెయిన్ సాంకేతిక కేంద్రం గా నిలబెట్టాయి.

**పాకిస్తాన్:** పాకిస్తాన్ యొక్క క్రిప్టో వైఖరి గతంలో నిషేధం మరియు అనిశ్చితితో కూడి ఉన్నప్పటికీ, ప్రస్తుతం ఆ దేశం బ్లాక్చెయిన్ టెక్నాలజీ యొక్క సామర్థ్యాన్ని అందిపుచ్చుకోవడానికి వేగంగా ప్రయత్నిస్తోంది. ప్రభుత్వ స్థాయిలో క్రిప్టోకరెన్సీల ట్రేడింగ్ను నియంత్రించడంపై ఇంకా స్పష్టమైన ఏకాభిప్రాయం రానప్పటికీ, పాకిస్తాన్ సెంట్రల్ బ్యాంక్ బ్లాక్చెయిన్ను ఉపయోగించి బ్యాంకింగ్ మరియు డిజిటల్ చెల్లింపుల రంగంలో ఆవిష్కరణలను ప్రోత్సహించడంపై దృష్టి పెట్టింది. ముఖ్యంగా, పాకిస్తాన్ ప్రభుత్వం మరియు రాష్ట్ర బ్యాంకులు డిజిటల్ కరెన్సీ పై పరిశోధన చేస్తూ, ఫైనాన్షియల్ సర్వీసెస్లో బ్లాక్చెయిన్ అనువర్తనాల కోసం సాండ్బాక్స్ నిబంధనలను రూపొందించాయి. దీని ప్రధాన లక్ష్యం యువతకు సాంకేతిక ఉద్యోగావకాశాలను కల్పించడం మరియు సరిహద్దుల మధ్య జరిగే రెమిటెన్స్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా మార్చడం.

**యూరోపియన్ యూనియన్:** యూరోపియన్ యూనియన్ క్రిప్టోకరెన్సీలను నియంత్రించే విషయంలో ప్రపంచంలోనే అత్యంత సమగ్రమైన విధానాన్ని అనుసరిస్తోంది. మార్కెట్స్ ఇన్ క్రిప్టో అసెట్స్ అనే సమగ్ర నియంత్రణ చట్టాన్ని ఆమోదించడం ద్వారా, ఈయు ఈ రేసులో నియంత్రణ స్పష్టత విషయంలో ముందంజలో ఉంది. ఈ మికా చట్టం క్రిప్టో ఆస్తులు, సర్వీస్ ప్రొవైడర్లు (ఎక్స్ఛేంజీలు), మరియు స్టేబుల్కాయిన్ల నిర్వహణకు ఒక సామరస్యపూర్వకమైన మరియు కఠినమైన నియమాలను ఏర్పాటు చేస్తుంది. ఈ చట్టం యూరోపియన్ ఆర్థిక వ్యవస్థలోని పెట్టుబడిదారులకు మరియు వినియోగదారులకు అధిక రక్షణ కల్పించడంతో పాటు, క్రిప్టో కంపెనీలు ఈయులోని ఏ దేశంలోనైనా కార్యకలాపాలు నిర్వహించడానికి ఒక ప్రామాణిక మార్గాన్ని అందిస్తుంది. ఈ కఠినమైన నియంత్రణ వ్యవస్థ పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పెంచి, చట్టబద్ధతను సుస్థిరం చేస్తుంది, తద్వారా ఈయును సురక్షితమైన మరియు స్థిరమైన క్రిప్టో కేంద్రంగా మారుస్తుంది.

(మిగతా రేపటి సంచికలో)

# "రైల్వే సంస్కరణలు - సేవల ముసుగులో వ్యాపార ధోరణి"

- దేశ ఐక్యత, చౌకైన ప్రయాణం, గ్రామీణ ప్రగతి, కార్మిక జీవనాధారంగా రైల్వేలు
- గత పదేళ్లుగా కేంద్రంలో ఉన్న మోదీ ప్రభుత్వం "సంస్కరణలు"
- జనం సేవలు మాత్రం మృగ్యమవుతున్న పరిణామాలు
- వందే భారత్, తేజస్, బుల్లెట్ ట్రైన్ వంటి లగ్జరీ ప్రాజెక్టులపై నే ప్రభుత్వం దృష్టి
- ఏసీ భోగీలు పెరగటం-సాధారణ స్లీపర్ కోచ్ల సంఖ్య తగ్గించడంతో ప్రయాణీకుల బెంబేలు




డా. అప్పన్న గొనప
9440733620

భారత రైల్వేలు దేశ ఆర్థిక, సామాజిక అభివృద్ధి యొక్క ప్రాణాధారంగా శతాబ్దాలుగా ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకున్న సంస్థ. ప్రతి రోజు సుమారు 2.3 కోట్ల మంది రైలు ద్వారా ప్రయాణం చేస్తారు. 1853లో ప్రారంభమైన ఈ వ్యవస్థ దేశ ఐక్యత, చౌకైన ప్రయాణం, గ్రామీణ ప్రగతి, కార్మిక జీవనాధారం వంటి అనేక రంగాలకు మూలస్తంభంగా నిలిచింది. కానీ గత పదేళ్లుగా కేంద్రంలో ఉన్న మోదీ ప్రభుత్వం తీసుకున్న "సంస్కరణలు" రైల్వే వ్యవస్థను వాణిజ్యపరమైన దిశలో మలుస్తూ, సామాన్య ప్రజల సేవల నుండి దూరం చేస్తున్నాయన్న అభిప్రాయం పెరుగుతోంది."సంస్కరణ" అనే పదం ఆధారంలో సాంకేతికత, సమర్థత, పారదర్శకతను సూచించడం చేసి. కానీ భారత రైల్వేల్లో ఆ పదం ప్రస్తుతం "ప్రైవేటీకరణ"కు సమానార్థకమైపోయింది. ప్రభుత్వ పబ్లిక్ సెక్టార్ ఆత్మను దెబ్బతీస్తూ, రైల్వే వ్యవస్థను కార్పొరేట్ దిశగా నడిపించేందుకు మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్టు నిర్ణయాలు చూపుతున్నాయి. టికెట్ ధరల పెరుగుదల, సాధారణ స్లీపర్ కోచ్ల సంఖ్య తగ్గించడం, రిజర్వేషన్ సౌకర్యాల కుదింపు, ప్రైవేట్ భాగస్వామ్యాల విస్తరణ %-% ఇవన్నీ సాధారణ ప్రజల లక్షు ప్రతికూలంగా మారాయి.గత 10 ఏళ్ల గణాంకాలను పరిశీలిస్తే, 2014లో దేశవ్యాప్తంగా ప్యాసింజర్ ట్రైన్లలో స్లీపర్ కోచ్ల సంఖ్య సుమారు 47,000 ఉండగా, 2024 నాటికి అది 38,000కు తగ్గింది. అదే సమయంలో ఎయిర్కండిషన్ (%ూజ%) కోచ్ల సంఖ్య 19,000 నుండి 32,000కు పెరిగింది. అంటే సామాన్యుడు ఉపయోగించే స్లీపర్ సీట్లు 20% తగ్గి, ధనవంతులకు అనువైన %ూజ% సీట్లు 68% పెరిగాయి. వందే భారత్, తేజస్, బుల్లెట్ ట్రైన్ వంటి లగ్జరీ ప్రాజెక్టులపై ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించడం ఈ మార్పుకు కారణమైంది. ఇది "సబ్కా సాథ్ సబ్కా వికాస్" అనే నినాదానికి విరుద్ధంగా ఉంది.

రైల్వే బడ్జెట్ 2017లో సాధారణ బడ్జెట్లో విలీనం చేయడం కూడా పారదర్శకతను దెబ్బతీసింది. అప్పటి నుండి రైల్వే ఆదాయం, ఖర్చులు, సామాజిక సేవా రాయితీలపై స్వతంత్ర చర్చలు జరగడం తగ్గిపోయాయి. %జూఉ%ుశ్రీశ్రీశ్రీ%ు% భఙూ %ుబుూఈ%ుశ్ (జుూ%) నివేదిక ప్రకారం, ప్యాసింజర్ 'సేవల నుండి వచ్చే ఆదాయం మొత్తం రైల్వే రాబడిలో 2014లో 43% ఉండగా, 2023లో అది 29%కు పడిపోయింది. ఫ్రైట్ (సరకు రవాణా) ఆదాయం 63% కు పెరిగింది. అంటే రైల్వేలు ప్రజా రవాణా కంటే వాణిజ్య రవాణావైపే దృష్టి పెట్టాయి.మోదీ ప్రభుత్వం ప్రారంభించిన "స్టేషన్ రీడెవలప్మెంట్", "రైల్-పీపుల్ మానిటైజేషన్", "ప్రైవేట్ ట్రైన్ ఆపరేటర్ స్కీమ్" వంటి సంస్కరణలు ప్రజా సేవ కంటే ఆదాయ వనరుల పెంపుపై ఎక్కువగా కేంద్రీకృతమై ఉన్నాయి. సుమారు 150 ట్రైన్ రూట్లు ప్రైవేట్ ఆపరేటర్లకు ఇవ్వాలన్న ప్రణాళిక ఉంది, వాటి టికెట్ ధరలు ప్రస్తుత సాధారణ రేట్లకంటే 25%-%35% ఎక్కువగా ఉండే అవకాశం ఉంది.ఇక స్లీపర్ కోచ్ల తగ్గింపు వల్ల గ్రామీణ మరియు మధ్యతరగతి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. %×జుఙ% డేటా ప్రకారం, 2023-24 సంవత్సరంలో రిజర్వేషన్ వేటింగ్ లిస్ట్లో ఉన్న ప్రయాణికుల సంఖ్య 4.2 కోట్లకు చేరింది. ఈ సంఖ్య 2015లో 2.8 కోట్లుగా ఉండేది. అంటే సీట్లు తగ్గి, డిమాండ్ పెరిగిపోయింది. పేద ప్రజలు తక్కువ ధరలో ప్రయాణించే అవకాశం కోల్పోతున్నారు.డైనమిక్ ప్రైసింగ్ విధానం (విమాన టికెట్ల తరహా చార్జీలు) కూడా సాధారణ ప్రజల భారం పెంచుతోంది. ఒకే రైలులో ఒకే కోచ్కి భిన్నమైన ధరలు వసూలు చేయడం వల్ల పేద ప్రయాణికులు వెనక్కు తగ్గుతున్నారు. సీనియర్ సిటిజన్, విద్యార్థులు, రోగులు వంటి వర్గాలకు ఇచ్చే కన్సెషన్లు కూడా 2020 తర్వాత నిలిపివేయబడ్డాయి. గణాంకాల ప్రకారం, 2019లో 11.5 కోట్ల మంది కన్సెషన్ పొందగా, 2023లో అది 2.3 కోట్లకు పడిపోయింది.మరోవైపు, ఉద్యోగ నియామకాల తగ్గింపు కూడా గమనార్హం. 2015లో రైల్వేలో 15.3 లక్షల మంది పనిచేస్తుండగా, 2024లో అది 12.5 లక్షలకు తగ్గింది. సుమారు 3 లక్షల ఉద్యోగాలు "వాన్టెడ్"గా పేరుతో రద్దు అయ్యాయి. స్థానంలో అవుట్సోర్సింగ్ పెరిగింది. ఈ చర్యలు భద్రతా ప్రమాణాలపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. 2023లో రైల్వే ప్రమాదాల సంఖ్య 275 కాగా, 2014లో అది 160 మాత్రమే. అంటే భద్రతా అంశాలు సాంకేతిక సంస్కరణల వెనుక మరుగుపడిపోతున్నాయి.ఇక మోదీ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్న "వందే భారత్" ప్రాజెక్ట్ దేశవ్యాప్తంగా 100 రైళ్లు నడుస్తున్నాయి. కానీ వీటిలో ప్రయాణించే వారిలో 90% మంది మధ్యతరగతికి పైబడినవారు. సాధారణ స్లీపర్ ప్రయాణికులు వీటికి దూరంగా ఉన్నారు. ఆ రైళ్ల టికెట్ ధరలు సాధారణ ఎక్స్ప్రెస్ రైళ్లకంటే సగటున 60% ఎక్కువగా ఉన్నాయి. ఒక విశ్లేషణ ప్రకారం, సికింద్రాబాద్ నుండి విశాఖపట్నం వందే భారత్ సీటు ధర రూ.1640 ఉండగా, అదే మార్గంలోని సాధారణ రైలు స్లీపర్ టికెట్ రూ.460 మాత్రమే. ఈ వ్యత్యాసం మోదీ ప్రభుత్వ రైల్వే విధాన దిశను స్పష్టంగా తెలియజేస్తుంది.ప్రభుత్వం "సంస్కరణల" పేరుతో తీసుకుంటున్న నిర్ణయాల వల్ల సామాన్యుల రైలు ప్రయాణం నుండి క్రమంగా దూరమవుతున్నారు. %చీజుశ్రీజుశ్రీ ాఙజూఈ%ు ాబఙేజుణ (చీూ%) 2023 గణాంకాల ప్రకారం, గ్రామీణ ప్రాంతాల 62% ప్రజలు రైల్వే బదులు బస్సులు లేదా ఇతర వాహనాలను ఎంచుకుంటున్నారు. 2014లో ఈ సంఖ్య 41% మాత్రమే. కారణాలు %-% టికెట్ ధరలు, సీట్ల లభించకపోవడం, ఆన్లైన్ సాంకేతిక అడ్డంకులు, సౌకర్యాల లేమి.భద్రత పరంగా కూడా పరిస్థితి ఆందోళనకరం. సిగ్నల్ మానిటరింగ్, పాయింట్ మెషిన్ మెయింటెనెన్స్ వంటి విభాగాల్లో సిబ్బంది తగ్గిపోవడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయి. అయినప్పటికీ, ప్రైవేట్ కంపెనీలకు మెయింటెనెన్స్ కాంట్రాక్టులు ఇవ్వడం భద్రతా ప్రమాణాలను మరింత ప్రమాదంలో పడేస్తోంది.ఇక స్టేషన్ డెవలప్మెంట్ ప్రాజెక్టుల పేరుతో ప్రధాన నగరాల్లోని రైల్వే భూములను వాణిజ్య అవసరాల కోసం కేటాయించడం జరుగుతోంది. న్యూ ఢిల్లీ, ముంబై, లక్నో వంటి నగరాల్లో రైల్వే భూముల విలువ రూ.2.3 లక్షల కోట్లుగా అంచనా వేయబడగా, వాటిలో పెద్ద భాగం కార్పొరేట్ ఒప్పందాలకు కేటాయించబడింది. ఈ విధమైన సంస్కరణలు రైల్వేలను ప్రజా సేవా రంగం నుండి "రెవెన్యూ జనరేటింగ్ కార్పొరేట్ మోడల్"గా మార్చుతున్నాయి.అన్ని మార్పుల మధ్య సామాన్యుడు ఎదుర్కొంటున్న ప్రైవిధన ఇబ్బందులు ప్రభుత్వ దృష్టికి రావడం లేదు. రిజర్వేషన్ పొందలేక రైలు బోగీలలో కిటకిటలాడే జనాలు, టికెట్ రేట్ల భారంతో వెనక్కు వెళ్లే విద్యార్థులు, స్టేషన్లో తాగునీరు లేదా టాయిలెట్ లేని పరిస్థితుల్లో ప్రయాణించే గ్రామీణ ప్రజలు ఇవన్నీ మోదీ ప్రభుత్వం గర్వంగా చెప్పుకునే "అమృత్ కాలం"కి విరుద్ధమైన దృశ్యాలు.అంతిమంగా చెప్పాలంటే, రైల్వే సంస్కరణలు అవసరమే, కానీ అవి సేవా ధోరణిని నశింపచేయకుండా ఉండాలి. స్లీపర్ కోచ్ల తగ్గింపు, ధరలు పెంచడం, ప్రైవేటీకరణ పెరగడం %-% ఇవన్నీ ప్రజా సేవకు బదులు లాభదాయక వ్యాపార వైపు తీసుకెళ్తున్న సూచనలు. ప్రజల విశ్వాసం కోల్పోతే రైల్వే గాడి తరుగుడు.రైల్వేలు భారత ప్రజాస్వామ్యపు జనప నాడి. మోదీ ప్రభుత్వం తీసుకుంటున్న సంస్కరణలు నిజంగా అభివృద్ధి దిశగా నడుస్తున్నాయా లేక ప్రజల సేవా దిశ నుండి తప్పిపోయాయా అనే ప్రశ్నకు సమాధానం ఇప్పుడు ప్రజల అనుభవంలోనే దాగి ఉంది. రైల్వే చక్రం గిరిటిదుతూ ఉండాలంటే, దాని దిశ ప్రజల వైపు ఉండాలి ౼ లాభాల వైపు కాదు.

# ప్రజలతో ఉన్నవారికే నాయకత్వ పగ్గాలు

న్యూయార్క్ నగరానికి పిన్నవయస్కుడైన జోహ్రాన్ మందానీ ఎన్నిక కావడం చాలా కోణాల్లో శుభ సంకేతం. అంతే కాదు ఒక కొత్త చరిత్ర. వందేళ్ళ తర్వాత అతి తక్కువ వయసులో ఎన్నికైన 34 ఏళ్ళ ఆ యువకుడు ట్రంప్ విధానాలకు వ్యతిరేకం.దక్షిణాసియా మూలాలు,ఇంకా చెప్పాలంటే భారత మూలాలు కలిగి ఆ నగరంలో అత్యున్నత పదవికి ఎన్నికైన మొదటి వ్యక్తి.అక్కడ వాళ్ళు దేశీయంగ పోయినా,అంతగా ఇష్ట పడని మతానికి చెందిన వ్యక్తి. సంపన్నులు, పెట్టుబడి దారు లు శాసించే రాజకీయ రంగంలో నిలదొక్కుకున్న సాధారణ పౌరుడు మరియు వారికి దుదుంచని ప్రజా భావాలు కలిగిన,ప్రచారం చేసిన యువ కుడు. ఇన్ని విశేషాలతో గెలవడమే కాదు ' ఆయన ఎన్నికైతే ఫెడరల్ నిధుల్ని న్యూయార్క్ అందనివ్వను' ప్రస్తుత అధ్యక్షుడు,ప్రత్యర్థి పార్టీ పెద్ద,ట్రంప్ నేరుగా భయ" ఎట్టినా ప్రజామోదం పొందిన నాయకుడు.ఆయన గెలుపుతో అమెరికా పౌర సమాజం ప్రజాస్వామ్య వ్యవస్థ గొప్పదనాన్ని మరోమారు చాటింది.కొత్త తరహా రాజకీయ లక్షణ.చైతన్యవంతులైన యువత ఓ ప్రజాస్వామ్య విధానంలో ఎప్పుడూ దోపి తగ్గదని నిరూపించింది.అత్యంత శక్తివంతులైనవట్టుడు తన స్థాయి తగ్గించుకుని బెదిరింపులకు పాల్పడ్డా,ప్రజల ఆదరణ ముందు అవి తాటాకు చప్పుళ్లు గానే మిగిలాయి.జోహ్రాన్ ప్రజలకు అవసరమైన విషయాలే ప్రచారంలో మాట్లాడారు. ఎక్కువమందిని తిండి,గూడు, ప్రజారవాణా ఛార్జీలు తదితర మౌలికావసరాలు,వాటిపై స్పష్టమైన హామీ లిచ్చారు.అమెరికాలో పెరిగిన కలుపుకుపోయే ధోరణి చూపించారు.ప్రత్యర్థి తప్పులెంచి వాదించారు తప్ప అనవసర ప్రసంగాలు చెయ్యలేదు.



నిధుల లేమి వల్ల ప్రచారంలో వెనకబడి పోకుండా, సామాజిక మాధ్యమాల్ని,నేరుగా ఓటర్లను కలిసే మార్గాల్ని ఎంచుకున్నారు. వీటితో బాటు ప్రజలు కూడా డిసైడ్ అయ్యారు.ట్రంప్ కి హితబోధ అవసరం పడింది.ఆయన విధానాల వల్ల పెరుగుతున్న ధరలు,నిరుద్యోగం,ఫెడరల్ షట్ డౌన్ లు ప్రభావం చూపాయి.ఒక రకంగా స్థానికమైనా ఈ ఎన్నికలు ఆయనకి రెఫరెండం.మిగతా నగరాల్లో కూడా ఇదే తరహాలో ఎన్నికల ఫలితాలు ఆయన పార్టీకి వ్యతిరేకంగానే ఉన్నాయి.పెట్టుబడిదారీ సమాజంలో సామ్యవాద భావాల యువకుడు గెలిచాడని పత్రికలు రాస్తున్నాయి.అంటే జనం విషయమేమిటంటే ఎప్పుడైనా ప్రజలకు అవసరం చూపని వాడు భావాలు వినేవారే నాయకుడు.కొంచెం భరోసా ఇస్తే పట్టం కడతారు. ముఖ్యంగా ప్రజాస్వామ్యం లోని అందం కూడా అదే.

డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ. 9440836931.

# బంగారం ధరలు తగ్గాయి, తులానికి ప్రస్తుతం స్థిరం

ఇటీవల బంగారం ధరల్లో పెద్దప్రమాణంలో తగ్గుదల వచ్చింది. గత నెల రోజులుగా ధరలు నిరంతరం పతనమవుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లు మరియు దేశీయ పరిస్థితులు దీని ప్రభావం చూపుతున్నాయి. వెండి ధర కూడా ఇంతకుముందు భారీగా పతనమైంది.బంగారం ప్రధానంగా పండుగలు, వేడుకలు, వివాహాలు, ఇతర శుభకార్యాల సందర్భాల్లో మహిళలు ధరించడం ఇష్టం పడే వస్తువుగా ఉంది. సమాజంలో హోదా, ఆభరణాల విలువను ప్రతిబింబించేలా బంగారం అవుతుంది. పెట్టుబడుల కోసం కూడా ప్రజలు బంగారాన్ని సురక్షిత సాధనంగా చూడటం జరుగుతోంది.గత కొన్ని రోజులుగా దేశీయంగా బంగారం, వెండి రేట్లు స్థిరంగా ఉన్నాయి. పూర్వం వరుసగా తగ్గుతూ వచ్చినప్పటికీ ఇప్పుడు కొంత స్థిరంగా ఉంటోంది. అంతర్జాతీయ పరిస్థితుల తగ్గుదల, డాలర్ స్థిరీకరణ వంటి కారణాల వల్ల ఇది సాధ్యమైంది.హైదరాబాద్ మార్కెట్లో 22 క్యారెట్ల బంగారం తులానికి రూ. 1,11,850 వద్ద ఉంది. 24 క్యారెట్ల మేలిమి బంగారం ధర 10 గ్రాములు రూ. 1,22,020 గా ఉంది. కొత్త ధరలతో పాటు కొనుగోలు చేసే ముందు మార్కెట్ పరిస్థితులను తెలుసుకోవడం మంచిది.బంగారం ధరల తగ్గుదలతో వినియోగదారులకు కొంత ఉపశమనం లభిస్తుంది. ఎక్కువ కాలంగా ధరలు పెరుగుతూ వచ్చిన కారణంగా కొంతమంది బంగారం కొనుగోలు చేయడానికి ఆలస్యం చేశారు. ఇప్పుడు ధరలు స్థిరమవడంతో, కొంతమంది పండగల, వేడుకల కోసం బంగారం కొనుగోలు చేయడానికి సౌకర్యవంతమైన అవకాశం ఏర్పడింది.అంతర్జాతీయంగా, యూఎస్ డాలర్ పుంజుకోవడం బంగారం ధరల పతనానికి ప్రధాన కారణంగా నిలిచింది. ఆర్థిక స్థిరత్వం, సాంకేతిక కారణాలు, మార్కెట్ అంచనాలు కూడా ధరలకు ప్రభావం చూపాయి.



ఇలాంటి పరిణామాల వల్ల పెట్టుబడిదారులు బంగారం కొనుగోలు లేదా విక్రయ నిర్ణయాలను సావధానంగా తీసుకుంటున్నారు.భారతీయ మార్కెట్లో కూడా స్టాక్ మార్కెట్, ముద్రాల, నాణ్యాల అందుబాటు పరిస్థితులు బంగారం ధరలను ప్రభావితం చేశాయి.

## టైటాన్ ఈవోక్ 2.0: ఫ్యాషన్‌తో టెక్ మేళవింపు




టైటాన్ స్మార్ట్ తాజాగా ఆవిష్కరించిన ఈవోక్ 2.0 ఆధునిక ఫ్యాషన్‌కి సాంకేతిక నూతనతను మేళవించిన ప్రీమియం స్మార్ట్‌వాచ్‌గా నిలిచింది. టైటాన్ యొక్క సంప్రదాయ గడియార నైపుణ్యాన్ని ఆధునిక టెక్నాలజీతో కలిపి రూపొందించిన ఈ డిజైన్ వ్యక్తిత్వం, శైలి, జీవనశైలికి ప్రతిబింబంగా ఉంటుంది. 43 మిల్లీమీటర్ల లోహ కవర్, 1.32 అంగుళాల సూపర్ అమోలెడ్ తెర, 1000 నిట్స్ ప్రకాశం వంటి ఫీచర్లు దీని ప్రత్యేకత. తేలికైన రూపకల్పన, మాగ్నెటిక్ డ్యుటోన్ పట్టీలు, రొటర్ క్రౌన్, కస్టమ్ బటన్‌లతో సులభ నియంత్రణలు అందిస్తుంది. అధునాతన ప్రాసెసర్‌తో నిత్యచలన అనుభవం, 3డి డైనమిక్ వాచ్‌ఫేస్‌లతో వ్యక్తిగతీకరణ సౌకర్యం కలిగిస్తుంది. టైటాన్ స్మార్ట్ యాప్‌తో సమగ్ర ఆరోగ్య పర్యవేక్షణ, హృదయ స్పందన, రక్త ఆక్సిజన్, నిద్ర విశ్లేషణ వంటి సదుపాయాలు అందుబాటులో ఉంటాయి. రూ. 8499 ధరలో గ్రేపిన్ బ్లూ, బ్లైట్ బ్లూ, కోకో బ్రౌన్ రంగుల డ్యుటోన్ లోహ పట్టీలతో ఈ సేకరణ టైటాన్ వరల్డ్, ఫాస్టాక్, హెలియోస్ స్టోర్లలో మరియు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంది.

## ఇకాషి గ్రూప్: ఆర్థిక శక్తిని ప్రపంచానికి చాటిన తెలుగు దృష్టి



కేవలం పదేళ్లలోనే ఎల్. ప్రసాద్ రెడ్డి నేతృత్వంలో ఇకాషి గ్రూప్ రూ.120 కోట్లకు పైగా విలువ కలిగిన భారతదేశంలోని అగ్రగామి ఫిన్‌టెక్ సంస్థగా ఎదిగింది. హైదరాబాదు, పుణే, మాల్యాపూర్ కేంద్రాల తరువాత విశాఖపట్నంలో కొత్త శాఖ ప్రారంభానికి సిద్ధమవుతుండగా, సంస్థ అంతర్జాతీయంగా తొలి అడుగుగా సింగపూర్ విస్తరణను ప్రకటించింది. ఆర్థిక విద్య లోపంతో ఉన్న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ప్రజలకు నమ్మకమైన పెట్టుబడి మార్గదర్శకత్వం అందించాలనే ప్రసాద్ లక్ష్యంగా పనిచేస్తున్నారు. ఈ దృష్టితో భాగంగా "ఇకాషి వెల్త్" ప్లాట్‌ఫాం ద్వారా స్టాక్‌లు, ఇటిఎఫ్ పోర్ట్‌ఫోలియోలు, పరిశోధన ఆధారిత పెట్టుబడి సూచనలు, వ్యక్తిగత సంపద వ్యూహాలను అందిస్తోంది. చిన్న పెట్టుబడిదారుల కోసం స్మాల్‌కేస్ భాగస్వామ్యంతో లక్ష్యాధారిత పెట్టుబడులను సులభతరం చేస్తోంది. సింగపూర్ విస్తరణతో ఇకాషి గ్లోబల్ స్థాయిలో విశ్వసనీయ ఆర్థిక బ్రాండ్‌గా ఎదగడానికి పునాది వేసింది. జ్ఞానం, వ్యూహం, విశ్వాసం ఆధారంగా పెట్టుబడిదారులను శక్తివంతం చేయడమే సంస్థ యొక్క ప్రధాన లక్ష్యం.

### భారత్ కనెక్ట్‌లో ఫారెక్స్ సేవలు ఎన్‌బిబిఎల్-సీసీఐఎల్ నూతన భాగస్వామ్యం

NBBL
NPCI Bharat BillPay Ltd.

నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అనుబంధ సంస్థ అయిన ఎన్‌పీసీఐ భారత్ బిల్‌పే లిమిటెడ్ క్లియరింగ్ డీలింగ్ సిస్టమ్స్ (సిసిఐఎల్ అనుబంధ సంస్థ)తో భాగస్వామ్యంగా భారత్ కనెక్ట్ ప్లాట్‌ఫామ్‌లో కొత్తగా "ఫారెక్స్ సేవల" వర్గాన్ని ప్రారంభించింది. గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2025లో ఆర్బీఐ ఉపగవర్నర్ టి. రబి శంకర్ సమక్షంలో ఈ సేవను ప్రారంభించారు. ఈ సదుపాయంతో వినియోగదారులు తమ మొబైల్ బ్యాంకింగ్ లేదా యూపీఐ యాప్‌ల ద్వారా అమెరికా డాలర్ల కొనుగోలు, ఫారెక్స్ కార్డ్ రీలోడ్, లేదా అంతర్జాతీయ రెమిటెన్స్ లావాదేవీలు పూర్తిగా డిజిటల్‌గా నిర్వహించవచ్చు. ఎఫ్ఎక్స్ రిట్రైల్ ప్లాట్‌ఫామ్ ద్వారా అందించే రియల్ టైమ్ మార్కెట్ ధరల ఆధారంగా అత్యుత్తమ రేట్లు పొందే అవకాశం లభిస్తుంది. ఈ సదుపాయం ఆర్బీఐ లిబరలైజ్డ్ రెమిటెన్స్ స్కీమ్‌కు అనుగుణంగా ఉండి, బ్యాంక్ బ్రాంచ్ వెళ్లే అవసరాన్ని తొలగిస్తుంది. ఎన్‌బీబీఎల్ సీఈఓ నూపుర్ చతుర్వేది మాట్లాడుతూ, ఈ సేవ భారతీయుల విదేశీ కరెన్సీ ప్రాప్యతలో కొత్త దశను సూచిస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ ఫీచర్ ఫోన్, క్రెడ్, మొబిక్విక్, ఫెడరల్ బ్యాంక్ మొబైల్ యాప్, ఎస్‌బీఐ నెట్ బ్యాంకింగ్ వంటి ప్లాట్‌ఫామ్‌లలో యాక్టివ్‌గా ఉంది. మొదటి దశలో అమెరికా డాలర్ లావాదేవీలకే పరిమితమైన ఈ సేవ, త్వరలో మరిన్ని కరెన్సీలకు విస్తరించబడనుంది.

## అమెరికాకు తొలి మిలియన్ డాలర్ల మెడ్‌టెక్ ఎగుమతి




భారతదేశంలో వేగంగా ఎదుగుతున్న విభిన్న వ్యాపార సమూహాల్లో ఒకటైన లార్డ్స్ మార్క్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ అమెరికాకు తమ తొలి మెడ్‌టెక్ రవాణాను విజయవంతంగా పూర్తిచేసింది. ఒక మిలియన్ అమెరికా డాలర్ల విలువైన ఈ రవాణా సంస్థ గ్లోబల్ హెల్త్‌టెక్ రంగంలో అడుగుపెట్టిన కీలక ఘట్టంగా నిలిచింది. దేశీయంగా రూపకల్పన చేయబడిన, అభివృద్ధి చేసిన, తయారు చేసిన ఈ సాంకేతిక పరిష్కారాల్లో కాంటాక్ట్‌లెస్ రిమోట్ పేషెంట్ మానిటరింగ్ మరియు కృత్రిమ మేధస్సు ఆధారిత ఎర్లీ వార్నింగ్ సిస్టమ్స్ ఉన్నాయి. ఇవి రియల్‌టైమ్ రోగి పర్యవేక్షణ, అంచనా విశ్లేషణలు మరియు ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్ సమన్వయాన్ని కలిపి వైద్య సంరక్షణలో ముందస్తు నిర్ణయాలకు దోహదపడతాయి. లార్డ్స్ మార్క్ ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ సచిదానంద ఉపాధ్యాయ్ మాట్లాడుతూ, ఈ మైలురాయి భారతదేశాన్ని ఉన్నతమైన మెడ్‌టెక్ ఆవిష్కరణల కేంద్రంగా నిలబెడుతోందని అన్నారు. లార్డ్స్‌మెడ్, లార్డ్స్ మార్క్ బయోటెక్, లార్డ్స్ మార్క్ మైక్రోబయోటెక్ వంటి అనుబంధ సంస్థల ద్వారా సంస్థ వైద్య, బయోటెక్, జనోమ్ టెస్టింగ్ రంగాల్లో విస్తరిస్తూ నాణ్యతా ప్రమాణాలను కాపాడుతోంది. 1998లో స్థాపించబడిన లార్డ్స్ మార్క్ ఇండస్ట్రీస్ ఆరోగ్య సేవల విలువ శ్రేణి అంతటా తన పటిష్ఠ స్థానాన్ని ఏర్పరుచుకుంది.

## టాటా ప్లేలో యాపిల్ మ్యూజిక్ ఉచిత సేవలు




భారతదేశంలో అగ్రగామి కంటెంట్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ టాటా ప్లే, యాపిల్ మ్యూజిక్‌తో భాగస్వామ్యంగా వినియోగదారుల కోసం ఒక అద్భుతమైన ప్రచార ఆఫర్‌ను ప్రకటించింది. ఇకపై టాటా ప్లే బింజ్, మొబైల్ యాప్, మరియు ఫైబర్ సేవలలో యాపిల్ మ్యూజిక్ యొక్క అన్ని ప్రత్యేక ఫీచర్లు సులభంగా అందుబాటులోకి వచ్చాయి. ఈ ఆఫర్‌లో భాగంగా కొత్త వినియోగదారులు నాలుగు నెలల పాటు ఉచిత సబ్‌స్క్రిప్షన్, మరియు అర్హత కలిగిన పాత వినియోగదారులు మూడు నెలల ఉచిత ట్రయల్ పొందవచ్చు. దీని ద్వారా వినియోగదారులు 100 మిలియన్లకు పైగా పాటలు, క్యూరేటెడ్ ప్లేలిస్ట్‌లు, మరియు లైవ్ రేడియో వంటి సేవలను ఒకే ప్లాట్‌ఫామ్‌లో ఆస్వాదించవచ్చు. టాటా ప్లే చీఫ్ కమర్షియల్ అండ్ కంటెంట్ ఆఫీసర్ పల్లవి పురి మాట్లాడుతూ, ఈ భాగస్వామ్యం వినోద అనుభవాన్ని మరింత మెరుగుపరచడానికి తమ కట్టుబాటుకు నిదర్శనమని తెలిపారు. యాపిల్ ఇండియా కంటెంట్ మరియు సర్వీసెస్ డైరెక్టర్ పలాష్ పాండే మాట్లాడుతూ, ఈ సహకారం ద్వారా టాటా ప్లే వినియోగదారులు మరింత వ్యక్తిగతీకరించిన సంగీత అనుభవాన్ని పొందగలరని పేర్కొన్నారు. చందాదారులు ప్రోమో కోడ్ రిడెంప్షన్ ద్వారా ఈ ఆఫర్‌ను పొందవచ్చు, కాగా ఉచిత కాలం ముగిసిన తర్వాత సబ్‌స్క్రిప్షన్ ఆటోమేటిక్‌గా నెలకు రూ.119 చెల్లింపు సేవగా కొనసాగుతుంది.

# 3 రోజుల వరుస నష్టాలకు బ్రేక్..

### మళ్లీ లాభాల్లోకి సూచీలు-సెన్సెక్స్ 319.07 పాయింట్లు నిఫ్టీ 82.05 పాయింట్లు

### -88.71గా డాలరుతో రూపాయి మారకం విలువ



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మూడు రోజుల వరుస నష్టాల అనంతరం నేడు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలకు తోడు ఐటీ, ఫార్మా స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు రాణించాయి. అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ ముగింపు దశకు చేరుకున్న నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్లతో పాటు మన మార్కెట్ సూచీలు రాణించాయి. మదుపర్ల సంపదగా భావించే బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.2 లక్షల కోట్లు పెరిగి రూ.468 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 83,198.20 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,216.28) స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. కాసేపటికే లాభాల్లోకి వచ్చింది. రోజంతా కొనుగోళ్ల మద్దతుతో చివరి వరకు అదే ఒరవడి కొనసాగింది. చివరికి 319.07 పాయింట్ల లాభంతో 83,535.35 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 82.05 పాయింట్ల లాభంతో 25, 574.35 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.71గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, బజాజ్ ఫైనాన్స్, ఏషియన్ పెయింట్స్, టీసీఎస్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ట్రెంట్, ఎటెర్నల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, అల్ట్రాటెక్ సిమెంట్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 64.09 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4082 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# హీరో మోటోకార్ప్ కొత్త ఇలక్ట్రిక్ స్కూటర్ విడుదల




హీరో మోటోకార్ప్ విడా బ్రాండ్ కింద ఎవూటర్ విఎక్స్2 గో 3.4 కిలోవాట్ గంట మోడల్ ని విడుదల చేసింది. రోడ్ ట్రాన్స్‌పోర్ట్ మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ ఈ మోడల్ ను ప్రారంభించారు. కొత్త మోడల్ లో డ్యుయల్ రిమూవబుల్ బ్యాటరీ, 100 కి.మీ. రేంజ్, 6 కిలోవాట్ శిఖర శక్తి, 26 ఎన్ఎమ్ టార్క్, 70 కిమీ/గం గరిష్ఠ వేగం వంటి ప్రత్యేకతలు ఉన్నాయి. ఈ స్కూటర్‌లో జిఫీ, రైడ్ మోడ్‌లు, పెద్ద సీటు, 27.2 లీటర్ల అండర్‌సీట్ స్టోరేజ్, ఇండియన్ రోడ్లకు సరిపోయే సస్పెన్షన్ వంటి సౌకర్యాలు ఉన్నాయి. విడా బ్యాటరీ-అజ-సర్వీస్ (బాస్) మోడల్ ద్వారా ఖర్చు తగ్గించి, దేశవ్యాప్తంగా 4,600ం చార్జింగ్ పాయింట్లు, 700ం సర్వీస్ కేంద్రాల ద్వారా వినియోగదారులకు సౌకర్యం అందిస్తుంది. ఈ మోడల్ ధర రూ. 1,02,000, బాస్ రూ. 60,000 (ప్రారంభంలో), కిలోమీటర్ ప్రకారం రూ. 0.90 చెల్లించవచ్చు. ఎవూటర్ విఎక్స్2 పోర్ట్‌ఫోలియో ఇప్పుడు 2.2 కిలోవాట్ గంట, 3.4 కిలోవాట్ గంట, విఎక్స్2 ప్లస్ మోడల్‌లను కలిగి, వివిధ ప్రయాణ అవసరాలకు అనుగుణంగా కుటుంబాల కోసం రూపొందించబడింది.

# ఐఐఎం అహ్మదాబాద్ బ్లెండెడ్ ఎంబీఏ ప్రారంభం

IIMA
विद्याविनियोगाद्विकासः

భారత ప్రఖ్యాత మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్, ఐఐఎం అహ్మదాబాద్, 2025లో బ్లెండెడ్ ఎంబీఏ ప్రోగ్రాం ప్రారంభం చేసింది. ఇది ప్రత్యేకంగా బిజినెస్ అనలిటిక్స్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)లో నిపుణులుగా మారాలనుకునే ప్రొఫెషనల్స్ మరియు ఉ త్పాదాకుల కోసం రూపొందించబడింది. ఈ రెండు సంవత్సరాల ప్రోగ్రాం నాయకత్వం, వ్యూహం మరియు మేనేజ్‌మెంట్ నైపుణ్యాలను ఆధునిక డేటా-ఆధారిత సాంకేతికతతో కలుపుతుంది.ప్రోగ్రాం భారతీయ మరియు అంతర్జాతీయ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా రూపకల్పన చేయబడింది. డేటా-ఆధారిత నిర్ణయాలు మరియు ఏఐ లో నైపుణ్యం కలిగిన మేనేజ్‌మెంట్ వృత్తిపరులకు పత్యగేదలు ఏర్పడుతున్నాయి. ఇండియాలో డేటా అనలిటిక్స్ మార్కెట్ 2030 వరకు 21,286.4 మిలియన్ల డాలర్ల కి చేరుకోనుందని అంచనా, సీఏజీఆర్ 35.8% గా ఉంది. ఏఐ వ్యవస్థల్లో భారత ప్రపంచంలో మొదటి స్థానం సాధించింది. ప్రొఫెసర్లు భరత భాస్కర్, దిప్తేశ్ ఘోష్ మరియు అనింద్య చక్రవర్తి ప్రోగ్రాం లక్ష్యాలను వివరించారు. ఇది మేనేజ్‌మెంట్ నైపుణ్యాలను, డేటా-ఆధారిత విశ్లేషణలను మరియు ఏఐ సమగ్రతను కలిపి ప్రొఫెషనల్స్‌ను శక్తివంతంగా చేస్తుంది. విద్యార్థులు డేటా-ఫస్ట్ సమస్యలను పరిష్కరించడం, విశ్లేషణ ద్వారా నిర్ణయాలు తీసుకోవడం, మరియు ఏఐ ఆధారిత వ్యాపార మోడల్స్‌ను అమలు చేయడం నేర్చుకుంటారు. బ్లెండెడ్ విధానంలో ప్రోగ్రాం ఆన్‌లైన్ లెర్నింగ్ మరియు ఐఐఎం అహ్మదాబాద్‌లో మూడు ఆన్-క్యాంపస్ మాడ్యూల్స్ కలిగి ఉంటుంది. 20 ప్రత్యేక ఎలక్టివ్స్, కేస్-స్టడీస్, క్యాప్‌స్టోన్ ప్రాజెక్ట్ ద్వారా విద్యార్థులు వ్యాపార సమస్యలను పరిష్కరిస్తారు. మొదటి సంవత్సరం తరవాత పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా పొందే వెసులుబాటు ఉంది. విజయవంతులైనవారు ప్రపంచ ప్రఖ్యాత ఐఐఎం అలుమినై నెట్‌వర్క్ లో చేరతారు.

# వ్యాసాయుల హక్కులు విస్మరించి డబ్ల్యూహెచ్‌ఓ - ఎఫ్‌సిటిసి సిఓపి11

Federation of All India Farmer Associations
FAIFA

భారతదేశంలోని పొట్టుబడి చిరక టొబాకో రైతులు, ఫైఫా ద్వారా ప్రతినిధులు, డబ్ల్యూహెచ్‌ఓ - ఎఫ్‌సిటిసి సిఓపి11 సమావేశంలో పాల్గొనడానికి అనుమతి ఇవ్వకపోవడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల జీవితాలపైనే ప్రభావం ఉన్న నిర్ణయాలు రైతుల మాట వినకుండానే తీసుకోవడం అసంపూర్ణమని ఫైఫా తెలిపారు. ఫైఫా అధ్యక్షుడు బి.ఎస్. మురళీ బాబు రైతులు సమస్యల్లో కాకుండా పాలసీ నిర్ణయాల ఫలితాల బాధితులు అని అన్నారు. సిఓపి11 లో రైతుల ప్రతినిధులుగా లేకుండా వేరే విధంగా నిర్ణయాలు తీసుకోవడం రైతుల హక్కులను అవహేళన చేయడం అని ఫైఫా హెచ్చరించింది. ఎఫ్‌సిటిసి లోని ఆర్టికల్ 17, 18 ప్రకారం రైతుల జీవనాధారాన్ని కాపాడటం, ప్రత్యామ్నాయ పంటలు ను ప్రోత్సహించడం తప్పనిసరిగా ఉంది. భారతదేశం ప్రపంచంలో ముఖ్య టొబాకో ఉత్పత్తిదారులలో ఒకటిగా ఉంది. అమెరికా ఎఫ్‌సిటిసి కి సంతకం చేయలేదని, చైనా దేశీయ రైతులను రక్షిస్తున్నా, భారత రైతులు అంతర్జాతీయ పరిమిత విధానాల వల్ల ఆర్థిక నష్టం, ఋణ పెరుగుదల, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో అస్థిరత ఎదుర్కొంటున్నారు. ఫైఫా సిఓపి11 లో రైతుల హక్కులను గౌరవించి, వారి జీవనాధారానికి హాని కలిగించే ఏ విధమైన నిర్ణయం తీసుకోకూడదని సూచించింది. ఎఫ్‌సిటిసి సారాంశం సహకారం, జీవనాధార రక్షణలో ఉందని, ఫైఫా ప్రతి నిర్ణయంలో రైతుల స్వరాన్ని వినాలంటూ డబ్ల్యూహెచ్‌ఓ, ఎఫ్‌సిటిసి కార్యాలయాన్ని కోరింది.

# దుబాయి ఫిట్‌నెస్ ఛాలెంజ్ 2025: ప్రతిరోజూ కదలడం



నవంబర్ 2025 నుండి దుబాయి ఫిట్‌నెస్ ఛాలెంజ్ 30 రోజుల పాటు జరుగుతుంది. ప్రతిరోజూ కనీసం 30 నిమిషాల వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యకర జీవనశైలిని అలవర్చడానికి నివాసులు మరియు సందర్శకులు ఆహ్వానించబడ్డారు. ఈ ఏడాది "మీ సవాలును కనుగొనండి" అనే థీమ్ తో ను ప్రతిబింబిస్తుంది, సమూహ కలయిక మరియు ఆరోగ్యాన్ని ప్రధానంగా తీసుకురావడం లక్ష్యం. డిఎఫ్‌సి లో యోగా, సైక్లింగ్, రన్నింగ్, హిట్, స్విమ్మింగ్, ప్యాడెల్ వంటి అన్ని రకాల వ్యాయామాలు అందుబాటులో ఉంటాయి. నగరంలోని ఫిట్‌నెస్ విలేజ్‌లు మరియు కమ్యూనిటీ హబ్‌లు ఉచిత శిక్షణ సెషన్లు, కుటుంబాలు, మహిళలు, పిల్లలు, వృద్ధుల కోసం ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేస్తాయి. ప్రతి ఒక్కరు తమకు అనువైన వ్యాయామాన్ని కనుగొని పాల్గొనగలరు. ప్రధాన కార్యక్రమాల్లో దుబాయి రైడ్, దుబాయి రన్, దుబాయి స్టాండ్-అప్ ప్యాడిల్ మరియు దుబాయి యోగా ఉన్నాయి. అంతర్జాతీయ క్రీడా ఈవెంట్స్ కూడా ఉంటాయి, వాటిలో దుబాయి ప్రీమియర్ ప్యాడెల్, దుబాయి ట్రైథ్లాన్, డిపి వరల్డ్ టూర్ ఛాంపియన్‌షిప్, జిసిబాల్ యునైటెడ్ మరియు ఎమిరేట్స్ ఎయిర్‌లైన్ దుబాయి రగ్బీ సెవెన్స్ ఉన్నాయి. ఇవి దుబాయిని ప్రపంచంలో క్రీడ, ఆరోగ్యం, వ్యాయామ కేంద్రంగా ప్రసిద్ధి చెందిస్తున్నాయి. డిఎఫ్‌సి ద్వారా 2024 లో 2.7 మిలియన్ల మంది పాల్గొన్నారు, ఇది 244% వృద్ధిని సూచిస్తుంది. దుబాయి ఎకానమీ %ం% టూరిజం డిపార్ట్‌మెంట్ మరియు దుబాయి స్పోర్ట్స్ కౌన్సిల్ ద్వారా నిర్వహించబడిన ఈ ఛాలెంజ్ ప్రతి ఏడిషన్ లో ప్రజలలో ఫిట్‌నెస్ ప్రేరణను అందిస్తుంది. ఈ కార్యక్రమం ప్రతి ఒక్కరికీ ప్రారంభించడానికి సులభం, ఆనందదాయకం, జీవన శైలిని మార్చే ప్రభావం కలిగిస్తుంది.

# కాప్‌స్టన్ సర్వీసెస్ రెండవ త్రైమాసిక వృద్ధి వివరాలు

KAPSTON
SERVICES LIMITED

కాప్‌స్టన్ సర్వీసెస్ లిమిటెడ్ క్యూలు మరియు అర్ధవార్షిక ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. రెండవ త్రైమాసికంలో మొత్తం ఆదాయం ₹211.27 కోట్లు, గత సంవత్సరం ₹168.34 కోట్లతో పోలిస్తే 25.50 శాతం పెరిగింది. ఐబిటిడిఏ ₹10.57 కోట్లు నమోదు చేసి 41.12 శాతం వృద్ధి సాధించింది. నికర లాభం ₹7.06 కోట్లు, 79.64 శాతం పెరిగింది.అర్ధవార్షికంగా కూడా మొత్తం ఆదాయం ₹402.57 కోట్లు, గత సంవత్సరం ₹321.99 కోట్లతో పోలిస్తే 25.02 శాతం పెరిగింది. ఐబిటిడిఏ ₹20.29 కోట్లు, 43.49 శాతం వృద్ధి చూపించింది. నికర లాభం ₹13.18 కోట్లు, 81.54 శాతం పెరిగింది. కంపెనీ నూతన ఖాతాదారులను పొందడం మరియు ఇప్పటికే ఉన్న ఖాతాదారులతో వ్యవహారాలను పెంపొందించడం ద్వారా వృద్ధిని సాధించింది. ఆటోమేషన్ లో క్రమశిక్షణ మరియు సాంకేతికత అభివృద్ధి ద్వారా సేవా నాణ్యతను పెంచింది.ముఖ్యంగా ఉద్యోగుల శిక్షణ, సాంకేతికత, మరియు సేవా సమర్థతపై దృష్టి పెట్టడం ద్వారా కంపెనీ విశ్వసనీయ భాగస్వామిగా తన స్థానాన్ని బలోపేతం చేసింది. మేనేజ్మెంట్, ఉద్యోగుల మరియు ఇతర వాటాదార్ల కృషికి కృతజ్ఞతలు తెలిపారు.

# జియో-బీఎస్ఎన్ఎల్ ఐసీఆర్ రోమింగ్ కొత్త ప్లాన్స్




రిలయన్స్ జియో, ఇంట్రా సర్కిల్ రోమింగ్ (ఐసిఆర్) రీఛార్జ్ ప్లాన్లను లాంచ్ చేసింది. ఈ కార్యక్రమంలో జియో బీఎస్ఎన్ఎల్‌తో కలిసి పనిచేస్తుంది. ప్రధానంగా జియో కవరేజ్ లేని మారుమూల ప్రాంతాల్లో బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ వినియోగించడానికి ఈ ప్లాన్ ఉద్దేశ్యం. ప్రస్తుతానికి మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో అందుబాటులో ఉన్నాయి.జియో రెండు రకాల ఐసిఆర్ ప్లాన్లను ప్రవేశపెట్టింది. 28 రోజుల వరకు చెల్లుబాటు అయ్యే వీటి ధరలు రూ.396, రూ.196. రూ.396 ప్లాన్‌లో 10జీబీ డేటా, 1000 నిమిషాల టాక్‌టైమ్, 1000 ఎస్ఎమ్ఎస్ లభిస్తాయి. రూ.196 ప్లాన్‌లో 2జీబీ డేటా, 1000 నిమిషాల టాక్‌టైమ్, 1000 ఎస్ఎమ్ఎస్ లభిస్తాయి. ఈ ప్లాన్లు కేవలం బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్‌లో మాత్రమే పనిచేస్తాయి. అంటే జియో సిగ్నల్ లేని ప్రాంతాల్లో మాత్రమే ఈ రోమింగ్ సేవ ఉపయోగపడుతుంది. భవిష్యత్తులో మరిన్ని ప్రాంతాలలో కూడా సేవలు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రణాళికలు జరుగుతున్నాయి. %ఇఆ=% సదుపాయం ద్వారా, మొబైల్ సిగ్నల్ లేని నగరాలు లేదా గ్రామీణ ప్రాంతాల్లో ఇతర టెలికం నెట్‌వర్క్‌లను వినియోగించి టెలికం సేవలను పొందవచ్చు. డిజిటల్ భారత్ నిధి కింద ఏర్పాటు చేసిన టవర్ల ద్వారా ఈ సేవలు అందిస్తున్నాయి. ఈ కొత్త విధానం టెలికం యాక్ట్-2023 ప్రకారం భారత ప్రభుత్వం మంజూరు చేసింది. ఇంట్రా సర్కిల్ రోమింగ్ ప్లాన్ల ద్వారా వినియోగదారులకు నిరంతర కనెక్టివిటీ లభిస్తుంది. ఎక్కడైనా జియో సిగ్నల్ లేని పరిస్థితుల్లో కూడా బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్‌ను ఉపయోగించి డేటా, కాల్, ఎస్ఎమ్ఎస్ సేవలను కొనసాగించవచ్చు. ఇది ముఖ్యంగా గ్రామీణ, పర్వత ప్రాంతాలు, మరియు సిగ్నల్ బ్లాక్ ప్రాంతాల్లో ఉన్న వినియోగదారులకు పెద్ద సౌకర్యం కలిగిస్తుంది. దీని ద్వారా వినియోగదారులు మొబైల్ సేవలలో అవరోధం లేకుండా అనుభవం పొందగలుగుతారు.

## ఆడి క్యూ3, క్యూ5 సిగ్నేచర్ లైన్ కొత్త విలాస శ్రేణి



జర్మనీకి చెందిన ప్రముఖ లగ్జరీ కార్ల తయారీ సంస్థ ఆడి, భారత మార్కెట్లో క్యూ3 మరియు క్యూ5 సిగ్నేచర్ లైన్ వెర్షన్లను విడుదల చేసింది. ఈ ప్రత్యేక ఎడిషన్లు మరింత విలాసవంతమైన డిజైన్ అంశాలు, సాంకేతిక సదుపాయాలు మరియు ప్రత్యేక ఆకర్షణీయ ఫీచర్లతో అందుబాటులోకి వచ్చాయి. క్యూ3 సిగ్నేచర్ లైన్‌లో పార్క్ అసిస్ట్ ప్లస్, కొత్త ఆర్18 ఎస్ డిజైన్ అల్లాయ్ వీల్స్, వెనుక భాగంలో 12-వీ అవుట్‌లెట్ మరియు 2 యూఎస్‌బీ పోర్టులు ఉన్నాయి. క్యూ5 సిగ్నేచర్ లైన్‌లో కొత్త ఆర్19 గ్రాఫైట్ గ్రే అల్లాయ్ వీల్స్ అందించబడ్డాయి. ఇరువురు మోడళ్లలో ఆడి రింగ్స్ ఎంట్రీ ఎల్‌ఈడీ లాంప్స్, డైనమిక్ వీల్ హబ్ క్యాప్స్, మెటాలిక్ కీ కవర్, సువాసన పంపిణీ పరికరం, స్టెయిన్‌లెస్ స్టీల్ పెడల్ సెట్లు వంటి ప్రత్యేక ఆకర్షణలు ఉన్నాయి. ఐదు రంగులలో లభించే ఈ సిగ్నేచర్ లైన్ వేరియంట్లు పరిమిత సంఖ్యలో మాత్రమే అందుబాటులో ఉంటాయి. ఆడి ఇండియా అధిపతి బాల్బీర్ సింగ్ ధిల్లాన్ మాట్లాడుతూ, ఈ ఎడిషన్లు భారత వినియోగదారులకు మరింత ప్రత్యేకమైన విలాస అనుభూతి కలిగిస్తాయని తెలిపారు.

## కోక్ స్టూడియో భారత్ కొత్త గీతం 'తలైవన్ ఒరువన్' శక్తి గీతం




భారతీయ ఆధునిక సంగీతానికి కొత్త రూపాన్ని ఇస్తున్న కోక్ స్టూడియో భారత్, సీజన్ 3లో తన తాజా గీతం తలైవన్ ఒరువన్ ను విడుదల చేసింది. సంగీత దర్శకుడు సంతోష్ నారాయణన్, హిప్‌హాప్ కళాకారులు అఫ్‌ఆఫ్, ఎస్‌వీడీపీ మరియు ఇండియన్ కోరల్ ఎన్సాంబుల్ కలిసి రూపొందించిన ఈ పాట, ధైర్యం, ఐక్యత మరియు మార్పు శక్తిని ప్రతిబింబించే గీతంగా నిలుస్తుంది. నాయకత్వం అంటే అధికారం కాదు, హోదురావడం మరియు ఇతరులకు ప్రేరణ ఇవ్వడం అనే భావనను ఈ పాట ప్రధానంగా చెబుతుంది. తమిళ సంగీత ఆత్మను సజీవంగా ఉంచుతూ, ఇది సమాజాన్ని ఏకం చేసే పిలుపుగా మారింది. ప్రాంతీయ స్వరాలను జాతీయ వేదికపైకి తీసుకురావడంలో కోక్ స్టూడియో భారత్ మరో అడుగు వేసింది. సంతోష్ నారాయణన్ ఈ గీతం నిజమైన భావోద్వేగం మరియు శక్తివంతమైన ఉద్దేశంతో సృష్టించబడిందని పేర్కొన్నారు. ఎస్‌వీడీపీ మరియు అఫ్‌ఆఫ్, తమ అనుభవాలను పంచుకుంటూ, ఇది తమిళ హిప్‌హాప్ గర్వ స్వరమని తెలిపారు. ఇండియన్ కోరల్ ఎన్సాంబుల్ ఈ గీతాన్ని బహుస్వర సమన్వయంతో మరింత గొప్పగా తీర్చిదిద్దింది. తలైవన్ ఒరువన్ ఇప్పుడు దేశవ్యాప్తంగా అందుబాటులో ఉంది.

## డిమెన్షియా సంరక్షణకు సంయుక్త ఆధునిక-ఆయుర్వేద మైత్రి




బెంగళూరు, నవంబర్ 10, 2025: దేశవ్యాప్తంగా డిమెన్షియా పై అవగాహన, సంరక్షణ, మరియు ప్రచారానికి కట్టుబడి ఉన్న డిమెన్షియా ఇండియా అలయన్స్ మరియు అపోలో హాస్పిటల్స్ గ్రూప్‌లోని ప్రముఖ ప్రెసిషన్ ఆయుర్వేద నెట్‌వర్క్ అపోలో ఆయుర్వైద్ హాస్పిటల్స్ మధ్య డిమెన్షియా పై సమగ్ర వైద్యం మరియు అవగాహనను పెంపొందించేందుకు ఒక అవగాహన ఒప్పందం కుదిరింది. భారతదేశంలో వృద్ధ జనాభా వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో, ఈ భాగస్వామ్యం సమయానుకూల నిర్ధారణ, ముందస్తు చికిత్స మరియు సమగ్ర సంరక్షణను ప్రోత్సహించడమే లక్ష్యంగా పెట్టుకుంది. డిమెన్షియాతో బాధపడుతున్న వారిలో సుమారు 90 శాతం మంది నిర్ధారణ లేకుండానే ఉన్నారని అంచనా, ఇది పెద్ద ఆరోగ్య సవాలుగా మారింది. ఈ సందర్భంలో, ఆయుర్వేదంలోని ఐర చికిత్స మరియు రసాయన చికిత్స వంటి సంప్రదాయ జ్ఞానాలను ఆధారంగా తీసుకొని, అపోలో ఆయుర్వైద్ డిమెన్షియా ప్రారంభానికి ఆలస్యం చేయడం, రోగం పురోగతిని తగ్గించడం లక్ష్యంగా ప్రత్యేక ప్రోటోకాళ్లను అమలు చేయనుంది. డిమెన్షియా ఇండియా అలయన్స్ అధ్యక్షురాలు డాక్టర్ రాధా ఎస్ మూర్తి మాట్లాడుతూ, ఈ భాగస్వామ్యం సమాజంలో అవగాహన, శిక్షణ, మరియు సమగ్ర సంరక్షణను కలిపిన ఒక కొత్త నమూనా అవుతుందని పేర్కొన్నారు. ప్రజలలో ముందస్తు గుర్తింపు మరియు జాగ్రత్త చర్యలను ప్రోత్సహిస్తూ, ఈ ఒప్పందం భారత వృద్ధ జనాభా కోసం ఆరోగ్యకరమైన, గౌరవప్రదమైన వృద్ధాప్యానికి దారితీసే కీలక అడుగుగా నిలుస్తుంది.

## భారత్-బహ్రెయిన్ అతి తక్షణ అంతర్జాతీయ చెల్లింపు ఒప్పందం



ముంబైలో ఎన్‌పిసిఐ ఇంటర్నేషనల్ పేమెంట్స్ (ఎన్‌ఐపిఎల్) మరియు బహ్రెయిన్ ఫిన్‌టెక్ కంపెనీ ప్రయోజనం తక్షణ అంతర్జాతీయ రెమిటెన్స్ సేవలను ప్రారంభించేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. భారతదేశంలోని యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపిఐ) మరియు బహ్రెయిన్ యొక్క ఎలక్ట్రానిక్ ఫండ్ ట్రాన్స్‌ఫర్ సిస్టమ్ (ఫాలం) ను కలిపే ఈ భాగస్వామ్యం, రెండు దేశాల మధ్య వక్రపాత రహిత, సురక్షిత, మరియు వేగవంతమైన డబ్బు బదిలీలను సాధ్యమాక్కనుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) మరియు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ బహ్రెయిన్ (సిబిబి) మార్గనిర్దేశంలో ఏర్పడిన ఈ కార్యక్రమం, బహ్రెయిన్‌లోని పెద్ద భారతీయ కమ్యూనిటీకి సౌకర్యాన్ని కలిగించి ఆర్థిక సంబంధాలను బలోపేతం చేస్తుంది. వాస్తవ సమయ చెల్లింపులు, తక్షణ రెమిటెన్స్, డిజిటల్ ఆర్థిక చేర్పు, మరియు వ్యాపార-వ్యక్తిగత వృద్ధికి మద్దతు ఇవ్వడం ఈ భాగస్వామ్య లక్ష్యం.

## యువ నగరాలకు సులభమైన స్మార్ట్ ఎలక్ట్రిక్ వాహనం



బెంగళూరులో న్యూమెరోస్ మోటార్స్ తమ రెండవ ఇలక్ట్రిక్ 2-వీల్ ఎన్-ఫస్ట్ ను ప్రారంభించింది, ఇది సైకిల్ స్వేచ్ఛాన్ని స్కూటర్ ఉపయోగకరతతో మిళితం చేస్తుంది. మొదటి 1,000 కొనుగోలుదారులకు ₹64,999 ప్రారంభ ధరతో లభించే ఎన్-ఫస్ట్, యువ నగర ప్రయాణికులు, ముఖ్యంగా మహిళల కోసం రూపొందించబడింది. ఇటాలియన్ డిజైన్ కంపెనీ వీలాబ్ తో కలిసి రూపొందించిన ఈ వాహనం, గ్లోబల్ ఆస్ట్రెటిక్స్ ను ఇండియాలో తయారైన ఇంజనీరింగ్ నైపుణ్యంతో కలుపుతుంది. పిఎంఎస్ఎం మిడ్-డ్రైవ్ మోటార్, 16-అంగ్ అల్లాయ్, మరియు లిథియమ్ ఇమ్మర్షన్-కూల్డ్ లి-అయాన్ బ్యాటరీలు 91%-%109 కి.మీ. ఐడిసి రేంజ్, స్మార్ట్ కనెక్టివిటీ, ఒటిఏ అప్‌డేట్లు, థర్మల్ మేనేజ్‌మెంట్, లైవ్ ట్రాకింగ్ వంటి ఫీచర్లతో సమగ్రంగా రూపొందించబడింది. అత్యంత కఠినమైన వాతావరణం మరియు నగర రైడింగ్ పరిస్థితులలో పరీక్షించబడిన ఎన్-ఫస్ట్, సురక్షితమైన, స్థిరత్వం, మరియు అధిక శక్తి సామర్థ్యం కలిగిన, నగరానికి అనుకూలమైన అత్యాధునిక ఎలక్ట్రిక్ వాహనం.

## హీరో మోటోకార్ప్ కొత్త ఇలక్ట్రిక్ స్కూటర్ విడుదల




హీరో మోటోకార్ప్ విడా బ్రాండ్ కింద ఎవూటర్ విఎక్స్2 గో 3.4 కిలోవాట్ గంట మోడల్ ని విడుదల చేసింది. రోడ్ ట్రాన్స్‌పోర్ట్ మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ ఈ మోడల్ ను ప్రారంభించారు. కొత్త మోడల్ లో డ్యుయల్ రిమూవబుల్ బ్యాటరీ, 100 కి.మీ. రేంజ్, 6 కిలోవాట్ శిఖర శక్తి, 26 ఎన్ఎమ్ టార్క్, 70 కిమీ/గం గరిష్ఠ వేగం వంటి ప్రత్యేకతలు ఉన్నాయి. ఈ స్కూటర్‌లో జిఫీ, రైడ్ మోడ్‌లు, పెద్ద సీటు, 27.2 లీటర్ల అండర్‌సీట్ స్టోరేజ్, ఇండియన్ రోడ్లకు సరిపోయే సస్పెన్షన్ వంటి సౌకర్యాలు ఉన్నాయి. విడా బ్యాటరీ-అజ-సర్వీస్ (బాస్) మోడల్ ద్వారా ఖర్చు తగ్గించి, దేశవ్యాప్తంగా 4,600ం చార్జింగ్ పాయింట్లు, 700ం సర్వీస్ కేంద్రాల ద్వారా వినియోగదారులకు సౌకర్యం అందిస్తుంది. ఈ మోడల్ ధర రూ. 1,02,000, బాస్ రూ. 60,000 (ప్రారంభంలో), కిలోమీటర్ ప్రకారం రూ. 0.90 చెల్లించవచ్చు. ఎవూటర్ విఎక్స్2 పోర్ట్‌ఫోలియో ఇప్పుడు 2.2 కిలోవాట్ గంట, 3.4 కిలోవాట్ గంట, విఎక్స్2 ప్లస్ మోడల్‌లను కలిగి, వివిధ ప్రయాణ అవసరాలకు అనుగుణంగా కుటుంబాల కోసం రూపొందించబడింది.



"విజ్ఞానం సేవ కోసం ఉండాలి."
సి.వి. రామన్



"ప్రకృతిని అర్థం చేసుకోవడమే విజ్ఞానం."
జగదీష్ చంద్ర బోస్




"శోధన ఒక నిరంతర ప్రయాణం."
హెూమీ భాభా

# ఢిల్లీలో భారీ పేలుడు



● ఎర్ర కోట ప్రాంతంలో ఘటన ●ఐదు కార్లు ధ్వంసం.. 8 లమంది మృతి ●భారీగా ఉగ్రవాదుల డంప్ స్వాధీనం ●12 సూట్ కేసులు, పేలుడు పదార్థం ఉన్న బకెట్, 20 టైమర్లు స్వాధీనం ● పుల్వామాకు చెందిన డాక్టర్ ముజమ్మిల్తో సహా మరికొందరి అరెస్ట్

ఢిల్లీ :ఢిల్లీలోని చారిత్రక ఎర్రకోట (లాల్ ఖిలా) సమీపంలో సోమవారం సాయంత్రం కలకలం రేగింది. ఎర్రకోట మెట్రో స్టేషన్ వద్ద ఉన్న గేట్ నంబర్ 1 సమీపంలో పార్క్ చేసిన ఒక కారులో అకస్మాత్తుగా పేలుడు సంభవించింది. ఈ పేలుడులో ఒకరు మృతి చెందగా, పలువురు గాయపడ్డట్లు తెలుస్తోంది. ఈ పేలుడు ధాటికి ఆ కారు పూర్తిగా దగ్ధమైంది. అంతేకాకుండా, మంటలు వేగంగా వ్యాపించడంతో సమీపంలో పార్క్ చేసి ఉన్న మరో మూడు నుంచి నాలుగు వాహనాలకు కూడా మంటలు అంటుకుని దెబ్బతిన్నట్లు ఢిల్లీ అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపారు.సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో కాసేపు భయాందోళన వాతావరణం నెలకొంది. పేలుడుకు గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ పేలుడు నేపథ్యంలో ఢిల్లీలో కేంద్రం హై అలర్ట్ ప్రకటించింది. ఢిల్లీలోని ప్రధాన ప్రాంతాల్లో భద్రతను పెంచింది మరోవైపు పాకిస్తాన్ ఉగ్రవాద సంస్థ జైషే-మొహమ్మద్ తో సంబంధాలున్నాయన్న అనుమానంతో పుల్వామాకు చెందిన డాక్టర్ ముజమ్మల్ వైద్యుడిని పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ అరెస్టు జరిగిన 10 రోజుల తర్వాత హర్యానా, జమ్మూ కశ్మీర్లలో ఓ భారీ ఉగ్రదాడిని పోలీసులు భగ్నం చేశారు. హర్యానా ఫరీదాబాద్లోని ఓ ఇంట్లో పెద్ద మొత్తంలో పేలుడు పదార్థాలు, ఆయుధాలను సీజ్ చేశారు. పోలీసుల తనిఖీల్లో 360 కిలోల అమ్మోనియం నైట్రేట్, భారీగా ఆయుధాలు, బాంబు తయారీ భాగాలను స్వాధీనం చేసుకున్నారు.

**భారీగా పేలుడు పదార్థాలు స్వాధీనం :** మూడు మ్యాగజైన్లతో అస్సాల్ట్ రైఫిల్, 83 లైవ్ కార్ట్రిడ్జు, ఎనిమిది లైవ్ రౌండ్ల పిస్టల్, రెండు ఖాళీ కార్ట్రిడ్జు, రెండు అదనపు మ్యాగజైన్లు, 12 సూట్ కేసులు, పేలుడు పదార్థం ఉన్న బకెట్, 20 టైమర్లు, నాలుగు బ్యాటరీలు, రిమోట్లు, ఐదు కిలోగ్రాముల హెవీ మెటల్, ఒక వాకీ-టాకీ సెట్ ను పోలీసులు సీజ్ చేశారు. వీటిని భారీ ఉగ్రదాడికి ఉపయోగించేందుకు సిద్ధం చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వీరికి అల్-ఫలాహ్ యూనివర్సిటీలో పనిచేస్తున్న మహిళా వైద్యురాలు సహాయపడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఆమె కారులో అస్సాల్ట్ రైఫిల్ ను పోలీసులు గుర్తించారు.నిందితుడు ఆమెకు తెలియకుండానే కారులో గన్ పెట్టాడా? అనే విషయంపై దర్యాప్తులో ఉందని పోలీసు వర్గాలు తెలిపాయి. ఫరీదాబాద్, సహరన్పూర్లలో అరెస్టుల తర్వాత పుల్వామాకు చెందిన మరో వైద్యుడు డాక్టర్ ఆదిల్ అహ్మద్ రాథర్ను జమ్ము కశ్మీర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

**అసిస్టెంట్ ప్రొఫెసర్ అరెస్ట్ :** ఉగ్ర లింకుల నేపథ్యంలో అల్-ఫలాహ్ విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ముజమ్మల్ ను పది రోజుల క్రితం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ముజమ్మల్ అరెస్టు తర్వాత, ఆదివారం ఫరీదాబాద్లోని అతని నివాసంలో పోలీసులు తనిఖీలు చేశారు. ఒక వాకీ-టాకీ సెట్ ను పోలీసులు సీజ్ చేశారు. వీటిని భారీ ఉగ్రదాడికి ఉపయోగించేందుకు సిద్ధం చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వీరికి అల్-ఫలాహ్ యూనివర్సిటీలో పనిచేస్తున్న మహిళా వైద్యురాలు సహాయపడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.ఈ తనిఖీల్లో భారీగా పేలుడు పదార్థాలు, ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. పేలుడు పదార్థాలను నిల్వ చేయడానికి మాత్రమే నిందితుడు అదనపు గదిని అద్దెకు తీసుకున్నాడని పోలీసులు గుర్తించారు.

# 40 రోజుల అమెరికా షట్‌డౌన్‌కు తెర




● ముగించే దిశగా తొలి అడుగు ● సెనేట్‌లో రిపబ్లికన్లకు అనుకూలంగా ఓటింగ్
● టెస్ట్ ఓటింగ్‌లో అనుకూలంగా 60 ఓట్లు

వాషింగ్టన్ః : అమెరికా చరిత్రలోనే సుదీర్ఘ ప్రభుత్వ షట్డౌన్ను ఆపే దిశగా అడుగులు పడ్డాయి. ప్రభుత్వ శాఖలు, సంక్షేమ పథకాలకు నిధులను విడుదల చేసే తీర్మానంపై తొలిసారిగా సెనేట్లో నిర్వహించిన టెస్ట్ ఓటింగ్లో అనుకూలంగా 60 ఓట్లు పడ్డాయి. వ్యతిరేకంగా 40 మంది సెనేటర్లు ఓట్లు వేశారు. టెక్సాస్ సెనేటర్ జాన్ కార్నిన్ చివరి నిమిషంలో తీర్మానానికి అనుకూలంగా ఓటు వేశారు. ఓటింగ్ సందర్భంగా కొద్ది మంది డెమొక్రాట్ల నుంచి రిపబ్లికన్లకు మద్దతు లభించింది. అయితే అమెరికన్లకు అందించే ఆరోగ్య సంరక్షణ రాయితీల విషయంలో రాజీకి వారు సిద్ధపడలేదు. మొత్తం మీద గత 40 రోజులుగా స్తంభించిన అమెరికా ప్రభుత్వ పాలనను తిరిగి గాడిన పెట్టే వైపుగా కసరత్తు మొదలైంది. 'అఫర్డబుల్ కేర్ యాక్ట్ ట్యాక్స్ క్రెడిట్స్'కు సంబంధించిన బిల్లుపైనా తదుపరిగా ఓటింగ్ను నిర్వహించాలని సెనేట్ నిర్ణయించింది. ఇంకొన్ని రోజుల్లోనే సెనేట్లో ఈ తీర్మానంపై తుది దశ ఓటింగ్ జరగనుంది. ఒకవేళ డెమొక్రాట్లు అభ్యంతరం తెలిపినా, వ్యతిరేకించినా ఈ ప్రక్రియకు అవాంతరం కలగొచ్చు.అమెరికా చరిత్రలోనే సుదీర్ఘ ప్రభుత్వ షట్డౌన్ను ఆపే దిశగా అడుగులు పడ్డాయి. ప్రభుత్వ శాఖలు, సంక్షేమ పథకాలకు నిధులను విడుదల చేసే తీర్మానంపై తొలిసారిగా సెనేట్లో నిర్వహించిన టెస్ట్ ఓటింగ్లో అనుకూలంగా 60 ఓట్లు పడ్డాయి. వ్యతిరేకంగా 40 మంది సెనేటర్లు ఓట్లు వేశారు. టెక్సాస్ సెనేటర్ జాన్ కార్నిన్ చివరి నిమిషంలో తీర్మానానికి అనుకూలంగా ఓటు వేశారు. దీంతో 40 రోజులుగా ఉన్న షట్డౌన్కు తెర పడినట్లు అయ్యింది.ఓటింగ్ సందర్భంగా 8 మంది విపక్ష డెమొక్రటిక్ పార్టీ సెనెటర్ల నుంచి రిపబ్లికన్ పార్టీ సర్కారుకు మద్దతు లభించింది. 8 మంది డెమొక్రాట్లను ట్రంప్ ప్రభుత్వానికి అనుకూలంగా మార్చడంలో న్యూ హ్యాంప్షైర్ మాజీ గవర్నర్ ప్రస్తుత సెనెటర్ జీయెన్ షాహీన్, మయిన్ మాజీ గవర్నర్, ప్రస్తుత సెనెటర్ అంగస్ కింగ్, న్యూ హ్యాంప్షైర్ మాజీ గవర్నర్ ప్రస్తుత సెనెటర్ మాజీ హసన్ చొరవ చూపారు. వారి మధ్యవర్తిత్వం వల్లే ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వివిధ శాఖలకు బడ్జెట్ను విడుదల చేసే 3 వార్షిక వ్యయ బిల్లులకు అనుకూలంగా సెనేట్లోని 8 మంది డెమొక్రాట్లు ఓటు వేశారు. డెమొక్రటిక్ పార్టీకి చెందిన సెనెటర్లు జీయెన్ షాహీన్, అంగస్ కింగ్, మాజీ హసన్, టిమ్ కెయిన్ (వర్జీనియా), డిక్ దర్బిన్ (ఇల్లినాయిస్), జాన్ ఫెట్టర్ మ్యాన్ (పెన్సిల్వేనియా), క్యాథరిన్ కోరెట్జ్ మాస్టో ( నెవాడా), జాకీ రోజెన్ (నెవాడా) తీర్మానానికి అనుకూలంగా ఓట్లు వేశారు.

**చుక్కలు చూపించిన ముగ్గురు రిపబ్లికన్లు :** అధికార రిపబ్లికన్ పార్టీ సెనెటర్లు మైక్ లీ (ఉతా), రిక్ స్కాట్ (ఫ్లోరిడా), రాన్ జాన్సన్ (విస్కాన్సిన్) తీర్మానానికి ఓటు వేసేందుకు వెంటనే సంసిద్ధం వ్యక్తం చేయలేదు. దీంతో వారితో సెనేట్లోని అధికార పార్టీ సారథి జాన్ థ్యూన్ చర్చలు జరిపారు.ఈక్రమంలో జాన్ థ్యూన్ అభిప్రాయంతో ఏకీభవించడానికి వారు ససేమిరా అన్నారు. ఈనేపథ్యంలో నేరుగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వారితో మాట్లాడారు. ఆ తర్వాత ముగ్గురు రిపబ్లికన్ సెనెటర్లు ప్రభుత్వానికి అనుకూలంగా ఓటువేశారు. టెక్సాస్కు చెందిన రిపబ్లికన్ పార్టీ సెనెటర్ జాన్ కార్నిన్ చివరి నిమిషంలో వాషింగ్టన్కు వచ్చి కీలకమైన 60వ ఓటు వేశారు.

ఆరోగ్య సంరక్షణ రాయితీలపై రాజీలేదు : అమెరికా పౌరులకు అందించే ఆరోగ్య సంరక్షణ రాయితీల విషయంలో రాజీకి డెమొక్రాట్లు సిద్ధపడలేదు. ఆ రాయితీ పథకాల అమలు గడువును పొడిగించి తీరాలని వారు డిమాండ్ చేశారు. మొత్తం మీద గత 40 రోజులుగా స్తంభించిన అమెరికా ప్రభుత్వ పాలనను తిరిగి గాడిన పెట్టే వైపుగా కసరత్తు మొదలైంది. ఇంకొన్ని రోజుల్లోనే సెనేట్లో ఈ తీర్మానంపై తుది దశ ఓటింగ్ జరగనుంది. ఒకవేళ డెమొక్రాట్లు అభ్యంతరం తెలిపినా, వ్యతిరేకించినా ఈ ప్రక్రియకు అవాంతరం కలగొచ్చు. జనవరి 1కల్లా గడువు ముగియనున్న 'అఫర్డబుల్ కేర్ యాక్ట్ ట్యాక్స్ క్రెడిట్స్' రాయితీలకు సంబంధించిన బిల్లుపై డిసెంబరు మూడోవారంలోగా ఓటింగ్ను నిర్వహించాలని అమెరికా సెనేట్ నిర్ణయించింది. ఈ బిల్లు అమలు గడువును 6 వారాల పాటు పొడిగించాలని డెమొక్రాట్లు కోరుతున్నారు. విపక్ష డెమొక్రటిక్ పార్టీ సారథి చక్ షూమర్ ఈవివరాలను సెనేట్ వేదికగా వెల్లడించారు.

**ట్రంప్ తొలగించిన ఉద్యోగులంతా తిరిగి విధుల్లోకి :** అమెరికా సెనేట్లో ఓటింగ్ జరిగిన తీర్మానంలో పలు కీలక ప్రతిపాదనలు ఉన్నాయి. అక్టోబరు 1న షట్ డౌన్ మొదలైనప్పటి నుంచి అమెరికా ప్రభుత్వ ఉద్యోగులను పెద్దసంఖ్యలో తొలగిస్తూ ట్రంప్ సర్కారు ఆదేశాలు ఇచ్చింది. ఆ ఆదేశాలను వెనక్కి తీసుకోవాలనేది ఈ తీర్మానంలోని ఒక ముఖ్య ప్రతిపాదన. ఆ ఉద్యోగులందరినీ తిరిగి విధుల్లోకి తీసుకొని, వారికి వెంటనే వేతన బకాయిలను విడుదల చేయాలని అందులో ప్రస్తావించారు.ఉద్యోగుల తొలగింపు ప్రక్రియను జనవరి వరకు నిలుపుదల చేయాలని తీర్మానంలో పేర్కొన్నారు.షట్ డౌన్ వ్యవధిలో (40 రోజుల్లో) కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాల అమలు కోసం సొంత నిధులను వెచ్చించిన రాష్ట్రాలకు వాటిని రీయింబర్స్ చేయాలని తీర్మానంలో పేర్కొన్నారు.

**ఉమ్మడిగా ఏకాభిప్రాయం కుదిరిన బిల్లులపై ఓటింగ్ :** అధికార రిపబ్లికన్ పార్టీ, విపక్ష డెమొక్రటిక్ పార్టీలు ఉమ్మడిగా ఏకాభిప్రాయానికి వచ్చిన అంశాలతో కూడిన బిల్లులపై ఓటింగ్ను నిర్వహించాలని తాజా సెనేట్ తీర్మానంలో ప్రస్తావించారు. అన్ని సంక్షేమ పథకాలు, ప్రభుత్వ శాఖలకు నిధుల విడుదల గడువును జనవరి నెలాఖరు వరకు పొడిగించాలని నిర్ణయించారు. ఇతరత్రా ప్రభుత్వ వ్యయాలకు సంబంధించిన బిల్లులపై తుది నిర్ణయాన్ని తీసుకునేందుకు మరో 2 నెలల సమయాన్ని సెనెటర్లకు 'సెనెట్ అప్రాప్రియేషన్స్ కమిటీ' ఇచ్చింది.

**ట్రంప్ కీలక ప్రకటన :** మరోవైపు అమెరికా ప్రభుత్వ షట్డౌన్పై ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. త్వరలోనే షట్డౌన్ ముగుస్తుందని, దీనిపై అందరికీ అప్డేట్ అందుతుందని ఆయన విలేకరులకు తెలిపారు. జైళ్లలోని ఖైదీలు, అక్రమంగా దేశంలోకి చొరబడిన వాళ్ల వ్యవహారాలకు నిధులను ఇచ్చేది లేదని ట్రంప్ తేల్చి చెప్పారు. ఈవిషయాన్ని విపక్ష డెమొక్రాట్లు అర్థం చేసుకుంటారని భావిస్తున్నట్లు పేర్కొన్నారు.

# హజ్ కోటాపై భారత్, సౌదీ మధ్య ఒప్పందం




● భారత్ నుంచి 1,75,025 మంది యాత్రికులకు అవకాశం
● ఇరుదేశాల మంత్రులు ఒప్పందంపై సంతకాలు

న్యూఢిల్లీ : భారత్, సౌదీ అరేబియా మధ్య ద్వైపాక్షిక హజ్ ఒప్పందం కుదిరింది. హజ్ కోటాపై ఇరుదేశాలు తాజాగా ఒప్పందం చేసుకున్నాయి. ఇందులో భాగంగా 2026 సంవత్సరానికిగాను భారత్ నుంచి 1,75,025 మంది యాత్రికులకు సౌదీ అవకాశం ఇచ్చింది. జెడ్డాలో జరిగిన కార్యక్రమంలో భారత్ తరఫున మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు, సౌదీ మంత్రి తౌఫిక్ బిన్ ఫజ్వాన్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు.

**సౌదీలో కిరణ్ రిజిజు పర్యటన :** మూడు రోజుల సౌదీ అరేబియా పర్యటనకు వెళ్లిన కిరణ్ రిజిజు, ఆ దేశ మంత్రి తౌఫిక్ బిన్ ఫజ్వాన్తో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో ఇరుదేశాల మంత్రులు హజ్ యాత్ర సన్నాహాలను సమీక్షించారు. సమన్వయం, మద్దతు వంటి అంశాల గురించి చర్చించారు. భారతీయ యాత్రికుల కోసం తీర్థయాత్ర ప్రక్రియను మరింత క్రమబద్ధీకరించడానికి ఉమ్మడి నిబద్ధతను పునరుద్ఘాటించారు. యాత్రికులకు సౌకర్యవంతమైన తీర్థయాత్ర అనుభవాన్ని నిర్ధారించడానికి సౌకర్యాలు, రవాణా, వసతి, ఆరోగ్య సేవలను మెరుగుపరచడంపై చర్చలు జరిపారు. ఈ క్రమంలో భారత్, సౌదీ అరేబియా మధ్య ద్వైపాక్షిక హజ్ ఒప్పందం కుదిరింది. ఈ క్రమంలో ఇరుపక్షాలు ఒప్పందంపై సంతకాలు చేశాయి.

**ప్రవాస భారతీయులతో రిజిజు భేటీ :** కిరణ్ రిజిజు ఈ పర్యటన సందర్భంగా హజ్ యాత్ర-2026 కోసం జరుగుతున్న సన్నాహాలను గురించి తెలుసుకోవడానికి జెడ్డాలోని భారత రాయబార కార్యాలయం, కాన్సులేట్ జనరల్ అధికారులతో అంతర్గత సమీక్ష సమావేశాన్ని కూడా నిర్వహించారు. భారతీయ యాత్రికుల సంక్షేమం, సౌకర్యాన్ని నిర్ధారించడానికి సౌదీ అధికారులతో సమన్వయంగా, సన్నిహితంగా ఉండేందుకు కాన్సులేట్ బృందాలు చేసిన ప్రయత్నాలను ఆయన ప్రశంసించారు. యాత్రికులకు అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, సౌకర్యాలపై ప్రత్యక్ష అవగాహన పొందడానికి జెడ్డాలోని టెర్మినల్-1, హరమైన్ స్టేషన్తో సహా జెడ్డా, తైఫ్లోని కీలకమైన హజ్, ఉమ్రా సంబంధిత ప్రదేశాలను కూడా కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు పర్యటించారు. అలాగే జెడ్డా, తైఫ్లోని ప్రవాస భారతీయులనుతోనూ కాసేపు ముచ్చటించారు.

**'ఇరుదేశాల సంబంధాల బలోపేతంలో ఇదొక ముఖ్యమైన అడుగు' :** కాగా, భారత్-సౌదీ అరేబియా మధ్య కుదిరిన ద్వైపాక్షిక హజ్ ఒప్పందంపై కిరణ్ రిజిజు హర్షం వ్యక్తం చేశారు. ఈ డీల్ ఇరుదేశాల సంబంధాలను మరింతగా బలోపేతం చేయడంలో ఒక ముఖ్యమైన అడుగుగా అభివర్ణించారు. సౌదీ అరేబియా మంత్రి డాక్టర్ తౌఫిక్ బిన్ ఫజ్వాన్తో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించానని చెప్పారు. ఇరుదేశాలు ద్వైపాక్షిక హజ్ ఒప్పందంపై సంతకాలు చేశాయని వెల్లడించారు. 2026 సంవత్సరానికి భారతీయ యాత్రికులకు 1,75,025 హజ్ కోటా లభించిందని స్పష్టం చేశారు. "హజ్ యాత్ర 2026పై ఇరుదేశాల మంత్రులం చర్చించుకున్నాం. మా చర్చలు హజ్ యాత్రికులు అందరికీ సురక్షితమైన, సంతృప్తికరమైన దర్శనానికి కల్పించడమనే ఉమ్మడి నిబద్ధతను పునరుద్ఘాటించాయి" అని రిజిజు ఎక్స్ పోస్టో పేర్కొన్నారు.భారత్, సౌదీ అరేబియా మధ్య బలమైన సంబంధాలకు ఈ పర్యటన ఒక ముఖ్యమైన మైలురాయి అని కిరణ్ రిజిజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విభిన్న రంగాల్లో ముఖ్యంగా సాంస్కృతిక మార్పిడి, సమాజ సంక్షేమం కోసం సహకారాన్ని విస్తరించడానికి రెండు దేశాల ఉమ్మడి నిబద్ధతతో ఉన్నాయని తెలిపారు. కాగా, కిరణ్ రిజిజు సౌదీ పర్యటన వల్ల భారత్-సౌదీ అరేబియా మధ్య సంబంధాలు మరింత మెరుగుపడనున్నాయి. అలాగే ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతం కానున్నాయి. అలాగే రిజిజు పర్యటనతో ఇరుదేశాల మధ్య పరస్పర గౌరవం, స్నేహం, సహకార స్ఫూర్తి మరింత బలపడింది. సౌదీ పర్యటనలో కిరణ్ రిజిజుతో అదనపు కార్యదర్శి (గల్ఫ్) అసీమ్ ఆర్. మహాజన్, మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ (హజ్) రామ్ సింగ లతో కూడిన ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం ఉంది. సౌదీ హజ్, ఉమ్రా మంత్రి ఆహ్వానం మేరకు ఈ పర్యటన చేశారు.

# శ్వాస ఆగుతోంది మహాప్రభూ

రోడ్డెక్కిన దిల్లీవాసులు.. పిల్లలు, మహిళలు సైతం అరెస్ట్?



ఢిల్లీ : దిల్లీలో పొగ మంచు ప్రజల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తుంది. వాయు కాలుష్యంతో గాలి నాణ్యత తగ్గిపోతుంది. దీంతో ప్రజలు శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది పడుతున్నారు. శ్వాసకోశ సమస్యలు తీవ్రమవుతున్నాయని ఇండియా గేట్ వద్ద స్థానికులు ఆదివారం "క్లీన్ ఎయిర్" నిరసన చేపట్టారు. "ఎయిర్ ఎమర్జెన్సీ" తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసనలో పాల్గొన్న కొందరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

**నిరసనకారుల అరెస్టు :** కొంతమంది మహిళలు తమ చిన్నారులతో కలిసి నెబ్యులైజర్లు, వైద్య ప్రిస్క్రిప్షన్లు పట్టుకుని నిరసన తెలిపారు. దిల్లీ నగరంలో కాలుష్య సంక్షోభం తీవ్రమవుతుందని నిరసనకారులు ఆరోపిస్తున్నారు. 'మేము ఊపిరి పీల్చుకోలేకపోతున్నాము' అంటూ ఇండియా గేట్ వద్ద దిల్లీవాసులు ప్లకార్డులు ప్రదర్శించారు. నిరసన కారులను పోలీసులు అదుపులోకి తీసుకున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ వీడియోలపై నెటిజన్లు స్పందిస్తూ.. నిరసనకారులపై దాడి చేయడం అమానుషం అన్నారు.నిరసనలను జంతర్ మంతర్కు మార్చాలని ఆందోళనకారులను కోరినట్లు పోలీసులు తెలిపారు. అందుకు నిరసనకారులు అంగీకరించకుండా, మాన్ సింగ్ రోడ్డును దిగ్బంధించారన్నారు. దీంతో తాము జోక్యం చేసుకుని ఆందోళనకారులను అదుపులోకి తీసుకుని, రోడ్డును క్లియర్ చేశామని డీసీపీ దేవేష్ కుమార్ మహలా తెలిపారు. ట్రాఫిక్కు అంతరాయం కలిగించిన వారిని మాత్రమే అదుపులోకి తీసుకున్నామని అన్నారు.

# అసోంలో బహుభార్యత్వం నిషేధ బిల్లు

● పరిమితి అధిగమిస్తే... దోషులకు ఏడేళ్ల జైలు శిక్ష
● అసోం మంత్రివర్గం ఆమోదం - 25న సభలో ప్రవేశపెట్టేందుకు నిర్ణయం

గంమాగఃం : బహుభార్యత్వం నిషేధం దిశగా అసోం అడుగులు వేస్తోంది. దీనికి సంబంధించిన బిల్లును ఈనెల 25న అసెంబ్లీలో ప్రవేశపెట్టేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ విషయాన్ని అసోం ముఖ్యమంత్రి బిశ్వశర్వ వెల్లడించారు. ఇది అమల్లోకి వస్తే సంబంధిత కేసుల్లో దోషిగా తేలినవారికి ఏడేళ్లపాటు కఠిన కారాగార శిక్ష ఉంటుందని చెప్పారు. కొత్తగా నిధిని ఏర్పాటు చేసి బాధిత మహిళలకు పరిహారం అందజేస్తామని ఓ మీడియా సమావేశంలో చెప్పారు. అయితే, ఆరో షెడ్యూల్లోని ప్రాంతాలకు కొన్ని మినహాయింపులు ఉంటాయన్నారు.'జీవిత భాగస్వామి జీవించి ఉన్నప్పుడు లేదా చట్టపరంగా విడాకులు పొందకుండా మరోసారి వివాహం చేసుకున్నవారిపై ఈ చట్టం వర్తిస్తుంది.ఇలాంటి అక్రమ బహుభార్య వివాహం చేసిన వారికి గరిష్టంగా 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించే నిబంధన ఉంటుంది.అదనంగా, ఈ బిల్లు ద్వారా బాధిత మహిళలకు పరిహారం అందించే నిబంధనను కూడా ఉంది. ఇలాంటి వివాహాల వల్ల మహిళలు ఎదుర్కొంటున్న బాధను దృష్టిలో ఉంచుకొని సమాజాన్ని శాస్త్రీయంగా నియంత్రించడమే ఈ చట్టం లక్ష్యం.ఈ బిల్లును నవంబర్ 25న జరిగే అసెంబ్లీ సమావేశంలో ప్రవేశపెట్టి ఆమోదం పొందుతాం'అని ఆయన అన్నారు.లవ్ జిహాద్కు వ్యతిరేకంగా నూతన బిల్లును తీసుకురానున్నట్లు ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ వెల్లడించారు. ఈసారి అసెంబ్లీ సమావేశాల్లో చారిత్రక బిల్లులను ప్రవేశపెట్టనున్నామని తెలిపారు. లవ్ జిహాద్, బహుభార్యత్వం, సత్రాల రక్షణ లాంటి కీలక బిల్లులు సభ ముందుకు రానున్నాయని చెప్పారు. ఈ బిల్లులను సభలో పెట్టి చర్చిస్తామని, డ్రాఫ్ట్ బిల్లులకు కేబినెట్ ఆమోదం తెలిపాక మీడియాకు వివరిస్తామని పేర్కొన్నారు. జిహాద్కు పాల్పడిన వారికి జీవిత ఖైదు విధించే చట్టాలను తీసుకువస్తున్నట్లు గతేడాది సీఎం హిమంత బిశ్వ శర్మ తెలిపారు. బలవంతపు మత మార్పిళ్ల ద్వారా వివాహం చేసుకోవడాన్ని అడ్డుకునేందుకు చట్టాలు అవసరమని చెప్పారు.

కాగా ఇప్పటికే బహుభార్యత్వంపై అసోం ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ అనుమతి లేకుండా ఉద్యోగులు రెండో పెళ్లి చేసుకోకూడదని స్పష్టం చేసింది. ఇది సర్వీస్ నిబంధనలకు వ్యతిరేకమని పేర్కొంది. కొన్ని మతాలు రెండో పెళ్లికి అనుమతి ఇస్తాయని, అయినా సరే ప్రభుత్వ ఉద్యోగులు మాత్రం తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని వివరించింది.



అంతకుముందు చట్ట వ్యతిరేకంగా బాల్య వివాహాలు చేసుకున్న వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంది అసోం ప్రభుత్వం. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా నమోదైన ఎఫ్ఐఆర్ల ఆధారంగా దాదాపు 3వేల మందికి పైగా అరెస్టు చేసింది.మారుమూల ప్రాంతాల్లో అభద్రతతో జీవిస్తున్న స్థానికులకు ఆయుధ లైసెన్సులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు హిమంత బిశ్వ శర్మ తెలిపారు. లైసెన్సుల జారీ ప్రక్రియ వచ్చే ఏడాది ఫిబ్రవరి నుంచి ప్రారంభమవుతుందని వెల్లడించారు. ముప్పు ఉన్న, మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజల నుంచి వచ్చిన డిమాండ్ను సమీక్షించిన అనంతరం రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీఎం హిమంత బిశ్వ శర్మ చెప్పారు.

# 2026 ఏప్రిల్ 10న తమిళనాడు ఎన్నికలు?

బీజేపీ చీఫ్ నాగేంద్రన్ కీలక వ్యాఖ్యలు



చెన్నై: తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలపై ఆ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు నాగేంద్రన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 10న రాష్ట్రంలో ఎన్నికలు జరగనున్నాయని ఓ కార్యక్రమంలో వెల్లడించారు. అయితే ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఈసీ నుంచి అధికారికంగా ఎటువంటి ప్రకటన రాకముందే ఆయన అలా చెప్పడం అందరిని ఆశ్చర్యానికి గురిచేసింది. కాగా, వచ్చే ఏడాది మే 10తో తమిళనాడు అసెంబ్లీ గడువు ముగియనుంది. ధర్మపురిలో నిర్వహించిన ఓ సభలో ఆయనతో పాటు అన్నాడీఎంకే మాజీ మంత్రి కేపీ అన్బళగన్, తదితరులు పాల్గొన్నారు.'రాష్ట్రంలో వచ్చే ఏడాది ఏప్రిల్ 10న ఎన్నికలు జరగనున్నాయి. ఎడప్పాడి పళనిసామి ఎన్డీయే అభ్యర్థి. ఇది బలమైన కూటమిగా నిలుస్తుంది. కేంద్రంలో నరేంద్ర మోదీ, రాష్ట్రంలో పళనిసామి చేతులు కలిపితేనే డబుల్ ఇంజిన్ ప్రభుత్వం పనిచేస్తుంది. కేంద్రం నుంచి నిధులు వస్తాయి. గడిచిన ఐదేళ్లలో రాష్ట్ర ప్రజల కోసం ముఖ్యమంత్రి స్టాలిన్ ఏమీ చేయలేదు. గడిచిన 11ఏళ్లలో ప్రధాని మోదీ రాష్ట్రానికి రూ.14లక్షల కోట్లు ఇచ్చారు. డీఎంకే పాలనను గద్దె దించేందుకు బీజేపీ-అన్నాడీఎంకే కూటమి ఏర్పడింది. ఏప్రిల్ 10న ఎన్నికలు, అంటే 140 రోజులకు కౌంట్డౌన్ మొదలైంది. డీఎంకే ప్రభుత్వానికి పళనిసామి ముందుమాట రాస్తే, బీజేపీ దానికి ముగింపు ఇస్తుంది' అని నాగేంద్రన్ పేర్కొన్నారు. ఈసీ కంటే ముందే ఎన్నికలపై నాగేంద్రన్ ప్రకటన ఇప్పుడు సర్వత్రా ఆసక్తిగా మారింది.మరోవైపు వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తమిళనాట రాజకీయం వేడెక్కుతోంది. ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రణాళికలు రచిస్తున్నాయి. డీఎంకే కూటమి కాంగ్రెస్, వీసీకే, ఎండీఎంకే, కమ్యూనిస్టు పార్టీలు తదితర చిన్న పార్టీలతో బలంగా ఉంది. ఐదేళ్లలో తాము చేసిన అభివృద్ధి, సంక్షేమమే మళ్లీ తమ పార్టీని అధికారంలోకి తెస్తాయని డీఎంకే ధీమా వ్యక్తం చేస్తోంది. బీజేపీతో కలిసి అధికార పీఠం అందుకుంటామని అన్నాడీఎంకే నమ్ముతోంది. అధికార, విపక్షాలు పోటాపోటీగా తలపడుతుంటే ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగాలని విజయ్ నేతృత్వంలోని టీవీకే ప్రయత్నిస్తోంది. దశాబ్దాలుగా రెండు పార్టీల పాలనతో విసిగిపోయిన ప్రజలు మార్పుకు ఓటేస్తారని విజయ్ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. తరచూ సమావేశాలు నిర్వహిస్తూ ప్రజల మద్దతు కూడగట్టుకుంటున్నారు.అటు చిన్న పార్టీలన్నీ ఏదో ఒక కూటమిలో చేరిపోయి ఉనికి కాపాడుకునే యత్నాల్లో ఉన్నాయి. సీమాన్ ఎప్పటిలాగే ఒంటరిగా బరిలోకి దిగే అవకాశం ఉంది. ఇక డీఎండీకే పరిస్థితి అస్పష్టంగా ఉంది. మరో వైపు తండ్రీకొడుకుల గొడవతో పీఎంకే పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. అయితే ఎన్డీయే నుంచి మాజీ ముఖ్యమంత్రి ఒ.పన్నీర్సెల్వం, ఏఎంఎంకే వైదొలగటం, పలు సమస్యలతో కూటమి బీటలు వారుతోంది. వచ్చే ఎన్నికల్లో విజయం సాధించేందుకు, బలమైన డీఎంకే కూటమిని ఎదుర్కొనేందుకు అన్నాడీఎంకే నేతృత్వంలో బలమైన కూటమి ఏర్పాటు కావాలనే స్వరాలు వినిపిస్తున్నాయి.

# బీహార్ ఎన్నికలు పార్టీలకు చావోరేవో'



పట్నా : బీహార్ ఎన్నికలలో రెండవ దశ ఓటింగ్ కొన్ని ప్రాంతీయ పార్టీలకు చావోరేవోగా మారాయని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. వాస్తవానికి బీహార్ రెండవ దశ ఎన్నికల్లో అనేక అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఇక్కడ పోటీలో ఉన్న చిన్న పార్టీల విజయ అవకాశాలు ఏకంగా ఎన్నికల ఫలితాన్ని మార్చే అవకాశం ఉందని చెబుతున్నారు. పెద్ద పార్టీల వ్యూహాల మధ్య, హిందుస్తానీ అవామ్ మోర్చా , వికాస్షీల్ ఇన్సాన్ పార్టీ , రాష్ట్రీయ లోక్ మోర్చా ఉంఐఉం : హిందుస్తానీ అవామ్ మోర్చా : బీహార్ రెండవ దశ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ మాజీ ముఖ్యమంత్రి జితన్ రామ్ మాంఝీకి చెందిన హిందుస్తానీ అవామ్ మోర్చా కు చాలా కీలకం. ఆ పార్టీ ఇమామ్గంజ్, బారాచట్టి, టికారి, అత్రి, సికంద్ర, కుటుంబ నియోజకవర్గాలలో పోటీ చేస్తోంది. ఈ ప్రాంతాలలో కు బలమైన పట్టు ఉంది. మాంఝీ కోడలు దీపా మాంఝీ ఇమామ్గంజ్ నుంచి, ఆయన వదిన జ్యోతి మాంఝీ బారాచట్టి నుంచి పోటీ చేస్తున్నారు. ఎన్నికల్లో పార్టీ విజయం సాధించి లో తన స్థానాన్ని నిలబెట్టుకోవడంపై పార్టీ ప్రత్యేక దృష్టిసారించింది. ఈ ఎన్నికల్లో సాధించే స్థానాలతో భవిష్యత్ రాజకీయాల్లో గొప్ప పాత్ర పోషించవచ్చని పార్టీ ఆశిస్తోంది.

**వికాస్షీల్ ఇన్సాన్‌పార్టీ :** రెండవ దశ ఓటింగ్ వికాస్షీల్ ఇన్సాన్ పార్టీ అధినేత ముఖేష్ సాహ్నికి రాజకీయంగా కీలకమైనదిగా భావిస్తున్నారు. సాహ్నికి మహా కూటమి ఉప ముఖ్యమంత్రి పదవిని హామీ ఇచ్చింది. కాబట్టి ఆయన పార్టీ పనితీరు ఈ స్థానాన్ని దక్కించుకునే అవకాశాలతో నేరుగా ముడిపడి ఉందని రాజకీయ వర్గాలు పేర్కొన్నాయి. వీఐపీ దాదాపు 15 స్థానాల్లో పోటీ చేస్తోంది. సాహ్నీ మొదట్లో 40 నుంచి 50 సీట్లు డిమాండ్ చేశారు. పార్టీకి నిషాద్ కమ్యూనిటీలో గణనీయమైన పట్టు ఉంది, సాహ్నీ ఎక్కువగా ఈ ఓటు బ్యాంకుపై ఆధారపడుతున్నారు. బీహార్ జనాభాలో 36 శాతం మంది అత్యంత వెనుకబడిన తరగతులు కు చెందినవారు. ఈ సమాజంలో సాహ్నీ పార్టీ తన పట్టును బలోపేతం చేసుకోవడానికి ప్రయత్నిస్తోంది. రెండవ దశలో బాగా పనిచేస్తే, మహా కూటమిలో దాని స్థానం, భవిష్యత్తులో పోటీ చేసే స్థానాల సంఖ్య మరింత బలపడతాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

నేషనల్ పీపుల్స్ ఫ్రంట్ : ఈ దశ ఉపేంద్ర కుష్వాహా రాష్ట్రీయ లోక్ మోర్చా కు కూడా కీలకం. ఆరు సీట్లలో పోటీ చేస్తోంది, వాస్తవానికి ఈసారి పార్టీ ప్రభావం అది గెలిచే సీట్ల సంఖ్య కంటే దాని ఓట్ల విభజన సామర్థ్యాలపై ఎక్కువగా ఆధారపడి ఉంటుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఉపేంద్ర కుష్వాహా కోయరి (కుష్వాహా) కమ్యూనిటీకి చెందిన ప్రముఖ నాయకుడు. ఆయన మద్దతు అనేక నియోజకవర్గాలలో నిర్ణయాత్మక పాత్ర పోషించవచ్చని అంటున్నారు. కుష్వాహా భార్య స్నేహలత ససారాం నుంచి పోటీ చేస్తున్నారు. ఆమె విజయం లేదా ఓటమి పార్టీ నైతికతను ప్రత్యక్షంగా ప్రభావితం చేస్తుంది. లో కుష్వాహా పాత్ర ఈ దశ ఫలితాలపై ఆధారపడి ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**ఆల్ ఇండియా మజ్లిస్-ఇ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్:** బీహార్ ఎన్నికలలో రెండవ దశ అసదుద్దీన్ ఓవైసీ పార్టీ కి కూడా చాలా కీలకం. ముఖ్యంగా సీమాంచల్ ప్రాంతంలో కిషన్గంజ్, అరారియా, పూర్ణియా వంటి ముస్లింలు ఎక్కువగా ఉన్న నియోజకవర్గాలలో పోటీ చేస్తోంది. 2020 ఎన్నికలలో ఈ పార్టీ బీహార్లో ఐదు సీట్లను గెలుచుకుంది, ఇప్పుడు ఆ ప్రదర్శనను పునరావృతం చేయాలని యోచిస్తుంది. ముస్లిం ఓట్లను ఏకీకృతం చేసి రాష్ట్రంలో తనను తాను ప్రధాన శక్తిగా నిలబెట్టుకోవాలని చూస్తోంది. పార్టీ వ్యూహం అభివృద్ధి, విద్య, అణగారిన వర్గాల సాధికారతపై దృష్టి పెట్టింది. సీమాంచల్లో పనితీరు భవిష్యత్తులో బీహార్ రాజకీయాల్లో పార్టీ శాశ్వత స్థానాన్ని ఏర్పరచుకోగలదా లేదా అనేది నిర్ణయిస్తుంది.ఉపేంద్ర కుష్వాహా కోయరి (కుష్వాహా) కమ్యూనిటీకి చెందిన ప్రముఖ నాయకుడు. ఆయన మద్దతు అనేక నియోజకవర్గాలలో నిర్ణయాత్మక పాత్ర పోషించవచ్చని అంటున్నారు. కుష్వాహా భార్య స్నేహలత ససారాం నుంచి పోటీ చేస్తున్నారు. ఆమె విజయం లేదా ఓటమి పార్టీ నైతికతను ప్రత్యక్షంగా ప్రభావితం చేస్తుంది. రెండవ దశ ఓటింగ్ ఈ పార్టీల మనుగడకు ముడిపడి ఉన్నాయి. వంటి పార్టీలు పొత్తులలో తమ స్థానాలను బలోపేతం చేసుకోవడానికి ప్రయత్నిస్తుండగా, వంటి పార్టీలు తమ స్వతంత్ర గుర్తింపు, రాజకీయ ప్రభావాన్ని నొక్కి చెప్పడానికి చూస్తున్నాయి.



# డిసెంబర్ 10న ఛలో ఢిల్లీ

● ఓబీసీల జాతీయ సెమినార్ ● 77 సంవత్సరాల చరిత్రలో ఏ పార్టీ ప్రభుత్వం కులగణన చేయలేదు
● ఆ ఘనత మోడికే దక్కింది ● మోడీ నాయకత్వంతోనే చట్ట సభలలో రిజర్వేషన్లు సాధిస్తాం
● జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బి.సి లకు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి డిమాండ్ చేస్తూ ఓబీసీ జాతీయ సెమినార్లు జరపాలని డిసెంబర్ 10న చలో ఢిల్లీ కార్యక్రమం ఏర్పాటు చేసి చేసినట్లు రాజ్యసభజాతీయ బీసీ సంఘం అధ్యకులు ఆర్. కృష్ణయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, కర్నాటక, ఒరిస్సా రాష్ట్రాల నుండి పెద్ద యెత్తున పోల్గొంటారని రాజ్యసభ సభ్యులు తెలిపారు, ప్రొఫెసర్లు, మేదావులు మరియు ఈ సెమినార్ లో 8 మంది కేంద్రమంత్రులు, 20 మంది వివిద పార్టీలకు చెందిన పార్లమెంట్ సభ్యులు పాల్గొంటారని తెలిపారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తొలిసారిగా జనగణనలో కులగణన చేపడుతుంది. ఇది దేశచరిత్రలో రికార్డు, 76 సంవత్సరాల చరిత్రలో ఈ పార్టీ కూడా కులగణన చేయలేదు. కులగణన తర్వాత బి.సి.లకు అన్ని రంగాలలో ముఖ్యంగా ఆర్థిక, రాజకీయ, సామజిక, విద్యా, ఉద్యోగ రంగాలలో జనాభా ప్రకారం వాటా లభిస్తుంది. అన్ని కోణాలలో కులగణన తర్వాత సమాజంలో విప్లవాత్మక మైన మార్పు వస్తుందన్నారు. 75 కోట్లకు పైగా ఉన్న బీసీ వర్గాల చిరకాల కులగణన డిమాండ్ను కేంద్రం గౌరవించినట్లుగా ఆయన పేర్కొన్నారు. 1931లో బ్రిటిష్ ప్రభుత్వం తీసిన లెక్కల తరువాత నరేంద్ర మోడి ప్రభుత్వం సాహసిపోతా నిర్ణయం-తీసుకుందని ప్రశంసించారు. ఇది చరిత్ర యన్నారు. కుల గణన తర్వాత బీసీలకు చట్టసభలలో 50% రిజర్వేషన్లు, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ, జనాభా ప్రకారం విద్య, ఉద్యోగ రిజర్వేషన్లు పెంపు వంటి నిర్ణయాలు కూడా తీసుకుంటారని కృష్ణయ్య ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీల ఆశలకు ఆశయాలకు అలాగే డిమాండ్లకు అనుగుణంగా ప్రధానమంత్రి నిర్ణయాలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బి.సి.లు అన్ని రంగాలలో అభివృద్ధి మోడీ ద్వారాని జరుగుతుందన్నారు. బీసీలకు రిజర్వేషన్లను జనాభా గ్రూపులుగా వర్గీకరణ చేయడానికి జస్టిస్ రోహిణీ అధ్యక్షతని కమిటీ నియమించారు ఆ రిపోర్ట్ ప్రకారం గ్రూపులు చేస్తున్నారు అలాగే ప్రత్యేక సంక్షేమ పథకాల రూపకల్పన, అవసరమైన బడ్జెటు కేటాయింపు, కార్యాచరణ ప్రణాళిక అమలులో ముందడుగు వంటివాటికి మార్గం సుస్పష్టం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. స్థానిక సంస్థలలో బి.సి రిజర్వేషన్ల స్థానాలను వంచి కేటాయించడానికి ఉపయోగపడుతుంది. బీజేపీ పార్టీ బి.సి వర్గానికి చెందిన నరేంద్ర మోడినే ప్రధాన మంత్రిగా చేసారు. అంతే కాదు 27 మంది మంత్రులను, నలుగురు గవర్నర్లను చేసారు. అలాగే ఒక గిరిజన మహిళను రాష్ట్రపతి చేసారు. సుప్రీం కోర్టు చీప్ జస్టిస్ ఒక దళితున్ని చేశారు. మొత్తం దేశంలో యున్న ఉన్నత పదవులన్నీ బీసీ/ఎసీ/ఎస్టీ లాకి ఇచ్చారు. గతం ఆ పార్టీ అయిన ఇలా ఇచ్చారా! అని ప్రశ్నించారు. ఇది సామాజిక న్యాయ చరిత్రలో ముందడుగుయన్, వ్యాఖ్యానించారు. దీనితో బి.సి.ల లెక్కలు ఎక్కగా ఖచ్చితమైన సంఖ్య తెలుపుతారు. అప్పుడే అన్ని రంగాలలో వాటా లభిస్తుంది. పార్లమెంట్ లో బి సి బిల్లు పెట్టి అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలలో 50 శాతం రిజర్వేషన్లు పెట్టాలి. కేంద్రం లో బి.సి లకు ప్రతేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసి 2 లక్షల కోట్లతో ప్రతేక అభివృద్ధి పథకం ప్రకటించాలి. బిసిల విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లను 25 శాతం నుంచి 50 శాతం పెందాలి. బి సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి. ఈ మేరకు రాజ్యాంగాన్ని సవరించాలి. బి.సి ల విద్య- ఉద్యోగ రిజర్వేషన్లు పై యున్న క్రిమిలేయర్ ను తొలగించాలి. బి.సి లకు పారిశ్రామిక పాలసీ లో 50 శాతం కోటా ఇవ్వాలి. హై కోర్టు సుప్రీంకోర్టు జడ్జిల నియమాకంలో రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలి. ప్రైవేటు రంగం లో లకు రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలి. కేంద్రంలో ఖాళీగా యున్న 16 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు

## అందెశ్రీ పార్థివ దేహానికి మంత్రి వాకిటి శ్రీహరి నివాళులు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : లాలగూడలోని ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియంలో ప్రముఖ కవి,రచయిత అందెశ్రీ పార్థివ దేహానికి మంత్రి వాకిటి శ్రీహరి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అందెశ్రీ అకాల మరణం తెలంగాణ సాహిత్య లోకానికి తీరని లోటని అన్నారు.అందెశ్రీ రచించిన రచనలు ప్రత్యేక రాష్ట్ర అవసరాన్ని నొక్కి చెప్తూ ప్రతీ ఒక్కరిలోనూ ఉద్యమ స్ఫూర్తి ని రగిలించిందని తెలిపారు.రాష్ట్రం సిద్ధించడంలో ఆయన పాత్ర కీలకమైందని గుర్తు చేశారు.అందే శ్రీ ఎప్పటికీ ప్రజల గుండెల్లో జీవించి ఉంటారన్నారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని,ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా లాలగూడ ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియంలో అభిమానులు కడసారి చూసేందుకు వీలుగా అక్కడ ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు.

## అందెశ్రీ మృతికి మంత్రి శ్రీధర్ బాబు సంతాపం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ హఠాన్మరణం పట్ల రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణ సమాజానికి, సాహితీ లోకానికి ఇది ఎప్పటికీ పూడ్చలేని లోటు అని పేర్కొన్నారు. మలిదశ ఉద్యమ కెరటమై, రాష్ట్ర సాధన ఆకాంక్షను కోట్లాది ప్రజల గుండెల్లో బలంగా నిలిపిన చారిత్రక గీతాన్ని అందించిన మహనీయుడు "అందెశ్రీ" అని కొనియాడారు. ఆయన కలం నుండి జాలువారిన ప్రతి పదం, తెలంగాణ చరిత్రకు నిలువెత్తు సాక్ష్యమన్నారు. ఆయన సాహితీ సంపద, ముఖ్యంగా "జయ జయహే తెలంగాణ" గీతం ఉన్నంత వరకు "అందెశ్రీ" మన గుండెల్లో చిరస్మరణీయులుగా నిలిచిపోతారన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## అందెశ్రీ మృతి తెలంగాణ సమాజానికి తీరని లోటు : మంత్రి సీతక్క

తెలంగాణ బ్యూరోప్రతినిధిః ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ ఆకస్మిక మృతి తెలంగాణ సమాజానికి తీరని లోటు అని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సంతాప ప్రకటన విడుదల చేశారు. అందెశ్రీ మృతిపట్ల మంత్రి సీతక్క తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజా సాహిత్యానికి, స్వరాష్ట్ర ఉద్యమానికి అందెశ్రీ అందించిన స్ఫూర్తి, సేవలు అపూర్వమని ఆమె పేర్కొన్నారు. ఆయన అకాల మరణం సాహిత్య లోకానికే కాకుండా మొత్తం తెలంగాణ సమాజానికి తీరని లోటు అని తెలిపారు. స్వరాష్ట్ర సాధనలో ఆయన రచనలు, గీతాలు ప్రజల్లో చైతన్యం, ఉద్యమ స్ఫూర్తిని రగిలించాయని గుర్తుచేశారు. అందెశ్రీ రచించిన "జయ జయహే తెలంగాణ" గీతం రాష్ట్ర గీతంగా ప్రతి తెలంగాణ బిడ్డ గర్వంగా ఆలపిస్తోందని అన్నారు. తెలంగాణ ఉన్నంతవరకు అంది శ్రీ అందించిన చైతన్యం సజీవమని తెలిపారు. అందెశ్రీ కుటుంబ సభ్యులకు మంత్రి సీతక్క ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## అందెశ్రీ మృతి పట్ల మంత్రి పొన్నం సంతాపం

తెలంగాణ బ్యూరోప్రతినిధిః ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ మృతిపట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.. తెలంగాణ ఉద్యమంలో అందే శ్రీ రాసిన జయజయహే తెలంగాణ గీతం రాష్ట్ర ఏర్పాటులో సబ్బండ వర్గాలకు ఒక్కతాటి మీదకు తీసుకొచ్చి ప్రజల్లో స్ఫూర్తిని నింపిందని గుర్తు చేసుకున్నారు. ఆయన మరణం తెలంగాణ సమాజానికి తీరని లోటు అని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో అందే శ్రీ తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన అకాల మరణం తనను తీవ్రంగా కలచివేసిందన్నారు. ఆయన మృతి పట్ల ప్రగడ సంతాపం వ్యక్తం చేశారు.
అందెశ్రీ కుటుంబ సభ్యులకు మంత్రి సానుభూతి తెలియజేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

# సింగరేణి భవిష్యత్ కోసం సంపూర్ణ సహకారం

● సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ● సింగరేణికి సీఎండీ ఎన్.బలరామ్‌కు అభినందన



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వ దిశా నిర్దేశంలో అంతర్జాతీయ సంస్థగా ఎదుగుతున్న సింగరేణికి సుస్థిర భవిష్యత్ అందించడానికి ప్రతీ ఉద్యోగి భాగస్వామి కావాలని, ముఖ్యంగా పని సంస్కృతిని మెరుగు పరుస్తూ ప్రతీ ఒక్క ఉద్యోగి తనకు కేటాయించిన షిఫ్ట్ లో 8 గంటల పూర్తి సమయాన్ని కంపెనీ కోసం పనిచేసేందుకు యాజమాన్యం తీసుకుంటున్న చర్యలకు గుర్తింపు కార్మిక సంఘం సహకారం అందించాలని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ కోరారు. సోమవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో గుర్తింపు కార్మిక సంఘం అయిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ తో జరిగిన 39వ నిర్మాణాత్మక సమావేశంలో ఆయన మాట్లాడారు.
బొగ్గు రంగంలో పోటీని తట్టుకునేందుకు బొగ్గు ధరలను తగ్గించామని, ఈ నేపథ్యంలో ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం అనివార్యమని, అప్పుడే సంక్షేమ కార్యక్రమాలను కూడా కొనసాగించడానికి, ఉపాధి కల్పనకు అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. ఉత్పత్తి ఖర్చు తగ్గించాలంటే ఉద్యోగులు పూర్తి పని గంటలు సద్వినియోగం చేస్తూ యంత్రాలను పూర్తిగా వినియోగించాలన్నారు. విధులకు గైర్హాజరు అవుతున్న కార్మికులు విధులకు హాజరయ్యేలా అవగాహన కల్పించాలని, తద్వారా క్రమశిక్షణను పెంచడం సాధ్యమవుతుందన్నారు. రక్షణ, నాణ్యత పెంపుదలకు మరింత కృషి జరగాలన్నారు.
సింగరేణి సంస్థ రానున్న రోజుల్లో దేశంలోని 10 రాష్ట్రాల్లో కార్యకలాపాలు నిర్వహించేలా విస్తరణ ప్రణాళికలను రూపొందించుకుని ముందుకు సాగుతున్నట్లు సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ తెలిపారు. బొగ్గు రంగానికే పరిమితమైన సంస్థను 5 వేల మెగావాట్ల పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి చేసేలా తీర్చిదిద్దేందుకు వీలుగా సింగరేణి గ్రీన్ ఎనర్జీ , అలాగే విశ్వవ్యాప్తంగా కీలక ఖనిజ అన్వేషణ, మైనింగ్కు సింగరేణి గ్లోబల్ లిమిటెడ్ కంపెనీలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. సింగరేణిలో ఉన్న 40 వేల మంది ఉద్యోగులు, సంస్థపై ఆధారపడిన 30 వేల మంది కాంట్రాక్టు కార్మికుల భవిష్యత్ దృష్ట్యా కొత్త బొగ్గు గనులను వేలంలో దక్కించుకోవడానికి కృషి చేస్తున్నామని, తద్వారా సింగరేణికి మరో వందేళ్ల భవిష్యత్ ఉంటుందన్నారు.
300 కోట్ల వ్యయంతో వెయ్యి క్వార్టర్ల నిర్మాణం ...
సింగరేణి ఉద్యోగులకు దేశంలోనే ఏ కంపెనీలో లేని విధంగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, వీటిని మరింత పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సీఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. ఉద్యోగులకు విశాలమైన డబుల్ బెడ్రూమ్ ఇండ్ల నిర్మాణం కోసం 300 కోట్లకు పైగా వెచ్చించి గోదావరిఖని, శ్రీరాంపూర్, మణుగూరు, కొత్తగూడెం, భూపాలపల్లి తదితర ప్రాంతాల్లో వెయ్యి క్వార్టర్ల నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అలాగే అత్యాధునిక వైద్య సేవలు అందించడానికి గోదావరిఖనిలో వచ్చే రెండు నెలల్లో క్యాథ్ ల్యాబ్ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. హైదరాబాద్ లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు కోసం చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఉద్యోగుల పిల్లలకు జాతీయ స్థాయి విద్యా బోధనను అందించేందుకు ఇప్పటికే రామగుండం-2 ఏరియాలో సీబీఎస్ఈ స్కూల్ను ప్రారంభించామని, ఇతర ప్రాంతాల్లోనూ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఉద్యోగుల సంక్షేమం తమ బాధ్యత అని, కానీ కంపెనీ మనుగడ విషయంలో పని సంస్కృతిని మెరుగుపరిచే బాధ్యతను పంచుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో పాల్గొన్న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. సింగరేణిని అంతర్జాతీయ కంపెనీగా తీర్చిదిద్దడానికి సీఎండీ ఎన్.బలరామ్ తీసుకుంటున్న చొరవను ప్రత్యేకంగా అభినందించారు. సింగరేణిని కాపాడటానికి తమ యూనియన్ తరఫున ఎన్నో త్యాగాలు చేసిన విషయాన్ని ప్రస్తావించారు. కార్మికులకు సొంత ఇంటి పథకాన్ని రూపొందించాలని, కొత్తగూడెంలో క్యాథ్ ల్యాబ్ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. విశ్రాంత కార్మికులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేలా చూడాలన్నారు. కొత్తగూడెం భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకుని అక్కడ సింగరేణి ఆధ్వర్యంలో థర్మల్ పవర్ ప్లాంట్ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. సింగరేణి పుట్టినిల్లు అయిన ఇల్లందు భవిష్యత్ కోసం కొత్త ప్రాజెక్టును త్వరగా ప్రారంభించాల్సిందిగా కోరారు. సింగరేణిలో పనిచేస్తున్న ఒప్పంద కార్మికుల కోసం ఈఎస్ఐ సేవలు అందించేందుకు యాజమాన్యం తీసుకున్న చొరవను అభినందించారు. అలాగే కొత్తగూడెం బస్టాండ్ ఆధునికీకరణ కోసం సామాజిక బాధ్యత నిధులను కేటాయించిన యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.
గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పలు సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకువచ్చారు. సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ గుర్తింపు కార్మిక సంఘం ద్వారా వివరించిన సమస్యలపై నిబంధనల మేరకు పరిశీలించి చర్యలు తీసుకుంటామని, ఆర్థిక పరమైన సమస్యలపై కమిటీలు వేసి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమానికి డైరెక్టర్(పర్సనల్) గౌతమ్ పొట్రు స్వాగత ఉపన్యాసం చేశారు. డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), కె.వెంకటేశ్వర్లు (పి అండ్ పి), ఎం.తిరుమల రావు (ఈ అండ్ ఎం) , జీఎం(కో ఆర్డినేషన్) టి.శ్రీనివాస్, జీఎం(పర్సనల్) ఐఆర్, పీఎం కవితా నాయుడు, ఇతర జీఎంలు పాల్గొన్నారు. గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రెటరీ శ్రీ రాజ్ కుమార్ తో పాటు వివిధ ఏరియాల నుండి హాజరైన గుర్తింపు కార్మిక సంఘం ప్రతినిధులు అనేక సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో పాల్గొన్న కార్మిక నాయకులు కొందరు మాట్లాడుతూ.. సంస్థ ఛైర్మన్ ఎన్. బలరామ్ ఎంతో సాదాసీదాగా కార్మికులతో కలిసిపోయి వారి సమస్యలు తెలుసుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. ఆయన ఒక ఛైర్మన్ గా కంటే ప్రజల మనిషిగా కార్మికుల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారన్నారు.

# ధరణి పోయి భూ భారతి వచ్చినా తప్పని తిప్పలు!

● క్షేత్రస్థాయిలో చూస్తే వెంచర్లు, రెవెన్యూ రికార్డుల్లో సాగు భూములు ● ప్లాట్లుగా మార్చిన భూమికి ఇంకా రద్దు కాని పాసు పుస్తకాలు ● ధరణి పోయి భూ భారతి వచ్చినా అవే బాధలంటున్న బాధితులు



హైదరాబాద్ : రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలంలో 2006లో ఒక ఎకరం స్థలాన్ని ప్లాట్లుగా మార్చి విక్రయాలు జరపగా పలువురు కొనుగోలు చేసి అక్కడ నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. ఆ స్థలాన్ని రెవెన్యూశాఖ సాగు భూమిగా ఇంకా కొనసాగిస్తూ పట్టాపాసు పుస్తకాలు రద్దు చేయడం లేదు. భూ భారతి పోర్టల్లో ఉన్న ఆటోమేటిక్ విధానంతో చేతులు మారే ప్రమాదం ఉందని బాధితులు లబోదిబోమంటున్నారు.
వెంచర్లు, ప్లాట్లుగా మారుతున్న భూములను వెంటనే సాగు భూముల జాబితా నుంచి తప్పించకపోవడంతో కొనుగోలు చేసిన యజమానులు నానా అవస్థలు పడుతున్నారు. రెవెన్యూ, రిజిస్ట్రేషన్ల శాఖల మధ్య సమన్వయ లోపం కూడా దీనికి ఒక కారణం. భూములు కొనుగోలు చేసిన వారికి రెండోసారి ఆ భూములపై హక్కులున్నాయంటూ వాదిస్తున్న వారికి వివాదాలు తలెత్తుతున్నాయి. ఖరీదైన భూములున్న మహానగరం హైదరాబాద్లోనే కాదు, మహబూబ్‌నగర్, ఖమ్మం, కరీంనగర్, వరంగల్ తదితర జిల్లాల్లోనూ ఇలాంటి వివాదాలు తరచూ వెలుగు చూస్తుండటం అధికారులు సర్వసాధారణంగా మారింది.
వెంటనే తొలగించకపోతే ముప్పు
ఏదైనా సాగు భూమిని నివాస స్థలాలుగా మార్చే ముందు సంబంధిత తహసీల్దార్ నుంచి నాలా అనుమతులు తీసుకోవాలి. ఒక్కసారి నాలా అనుమతులు వస్తే నిబంధనల ప్రకారం వెంటనే పట్టా పాసుపుస్తకాలు రద్దు కావాలి. 2017 భూ దస్త్రాల ప్రక్షాళన సందర్భంగా(ఎల్ఆర్‌యూపీ-ధరణి) ల్యాండ్ క్లాసిఫికేషన్ సరిగ్గా రికార్డు కాలేదు. దీంతో స్థలాలుగా మారిన భూములకు పట్టా పాసుపుస్తకాలు ఇంకా కొనసాగుతున్నాయి. రాష్ట్రంలో 11 లక్షల ఎకరాలు ఇలా సాగుభూములుగానే ఉన్నట్లు ఎల్ఆర్‌యూపీ సమయంలో అధికారులు గుర్తించారు. కొంత మేరకు సరిచేసే ప్రయత్నం చేసినా ఆ ప్రక్రియ పూర్తిగా జరగలేదు. ఈ నిర్లక్ష్యమే ఇప్పుడు ఆ స్థలాలు కొనుగోలు చేసిన వారి కొంపముంచేలా చేస్తోంది.
బెదిరింపులు వసూళ్లు : రిజిస్ట్రేషన్ల శాఖ నిబంధనల ప్రకారం స్లాట్ నమోదైతే రిజిస్ట్రేషన్ - మ్యుటేషన్ ప్రక్రియను తిరస్కరించే అధికారం అధికారులకు లేదు. ఈ నిబంధనను ఆసరాగా చేసుకుని కొందరు పాత పహాణీలు, పాసుపుస్తకాలను (రద్దుకానివి) అడ్డుగా పెట్టుకుని అన్యాయంగా క్రయవిక్రయాలకు దిగుతున్నారు. హైదరాబాద్‌లో ఎక్కడో ఒక చోట కనీసం వంద గజాల స్థలమైనా మనకు ఉండాలని రూ.లక్షలు పోసి కొందరు కొనుగోలు చేస్తున్నారు. ఇలాంటి వారిని రద్దుకాని పట్టా పాసుపుస్తకాలు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. స్థలాలుగా మారితే మాకేం. మేం ఈ భూమిని కొనుగోలు చేశాం. ఇక్కడి నుంచి వెళ్లిపోండి. మాకు పాసుపుస్తకాలు ఉన్నాయి. హక్కులు మావే అంటూ స్థానికంగా ఉన్న కొందరి అండదండలతో నేరుగా బెదిరింపులకు పాల్పడుతున్నారు. కొందరు ఎంతో కొంత నగదు ముట్టజెటప్పి రాజీ చేసుకుంటున్నారు. అధికారులకు ఫిర్యాదు చేసినా పెద్దగా పట్టించుకున్న దాఖలాలు లేవన్న అభిప్రాయం నెలకొని ఉంది. ఈ సమస్యను ఏం చేయాలంటే ఇలాంటి సమస్యల విజ్ఞప్తులు స్వీకరించి సమగ్ర విచారణ జరపాలి. స్థలాలకు పట్టా పాసుపుస్తకాలు జారీ చేసిన వారిని, రద్దు చేయనివారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. చట్టంలోని లొసుగులను ఆసరాగా చేసుకుంటున్న వారిని గుర్తించి వారిపై పోలీసులు క్రిమినల్ కేసులు పెట్టాలి నాలా అనుమతి ఇచ్చాక పాసుపుస్తకం వెంటనే రద్దయ్యేలా చూడాలి. రిజిస్ట్రేషన్ - మ్యుటేషన్‌కు సర్వే పటం జోడించే పాలసీ అమలయ్యే వరకు నిశిత పర్యవేక్షణ చాలా అవసరం. అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలో సత్యసాయినగర్ కాలనీగా ఏర్పడిన ప్రాంతంలో 1995 సంవత్సరం నుంచి ప్లాట్ల కొనుగోలు విక్రయాలు జరుగుతూనే ఉన్నాయి. అయినప్పటికీ అక్కడ కొంత విస్తీర్ణానికి ధరణి చట్టంలోని కొన్ని లొసుగులను ఆసరాగా చేసుకుని 2022లో కొందరు పట్టా పాసుపుస్తకాలు సంపాదించారు. ఇప్పుడు ఆ భూమిని విక్రయిస్తామంటూ అందులో ప్లాట్ల యజమానులను బెదిరిస్తున్నారు. ఇటీవల ఆ భూమిని పరిశీలించిన క్షేత్రస్థాయి అధికారులు కూడా అక్కడ ప్లాట్లే ఉన్నాయని తేల్చి చెప్పారు. భూ భారతిలో మాత్రం వాటిని తొలగించడం లేదు. పలువురు ఇప్పటికే ఈ సమస్యపై ఫిర్యాదు చేశారు.

## టీడీపీ కేంద్ర కార్యాలయంలో సీపీ బ్రౌన్ జయంతి వేడుకలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం సీపీ బ్రౌన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పర్చూరి అశోక్ బాబు, శ్రీశైలం దేవస్థానం బోర్డు సభ్యుడు ఏవీ రమణ, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ బ్రౌన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నేతలు నివాళులర్పించారు. అనంతరం నేతలు మాట్లాడుతూ.. తెలుగు భాషా ప్రాచుర్యానికి పదకోశ అభివృద్ధికి అపార కృషి చేసిన సీపీ బ్రౌన్ సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన శ్రమ వలన తెలుగు భాషకు కొత్త జీవం లభించిందని టీడీపీ ప్రభుత్వం తెలుగు అభ్యున్నతికి నిరంతర కృషి చేస్తుందని అన్నారు. సీపీ బ్రౌన్ చూపించిన మార్గం కొత్త తరానికి స్ఫూర్తిదాయకమని నేతలు అభిప్రాయపడ్డారు.

# తెలంగాణ యువతకు గొప్ప శుభవార్త



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర యువతకు ఆత్మవిశ్వాసాన్ని నింపుతున్న అగ్నివీర్ రిక్రూట్మెంట్ ర్యాలీ హన్మకొండలో ఘనంగా ప్రారంభమైంది. దేశ సేవలో భాగమవ్వాలని కలలుకనే వేలాది యువకులకు ఈ ర్యాలీ ఆశాకిరణంగా మారింది. హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ జెండా ఊపి ఈ రిక్రూట్మెంట్ ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీని ఆర్మీ చెన్నై జోన్, సికింద్రాబాద్ రిక్రూట్మెంట్ ఆఫీసు సమన్వయంతో నిర్వహిస్తున్నారు. నవంబర్ 22 వరకు కొనసాగే ఈ ర్యాలీలో తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి సుమారు ఎనిమిది వేల మంది యువకులు పాల్గొననున్నారు. ప్రతి రోజు రెండు నుంచి మూడు జిల్లాలకు చెందిన అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ నిర్వహించనున్నారు. ప్రతిరోజూ ఉదయం నాలుగు గంటలకే ఫిజికల్ టెస్టులు ప్రారంభమవుతాయి. రన్నింగ్, లాంగ్ జంప్, చెస్ట్ మేజర్‌మెంట్, జిగ్‌జాగ్ రన్, చిన్‌అప్స్ వంటి పరీక్షలతో పాటు ఫిజికల్ ఫిట్నెస్ మరియు మెడికల్ టెస్టులు కూడా నిర్వహిస్తున్నారు. ఒక్కో రోజు సుమారు 800 మందికి ఈ పరీక్షలు జరుగుతుండగా, మొత్తం రిక్రూట్మెంట్ కాలంలో దాదాపు 7956 మంది యువకులు మెడికల్ టెస్టులకు హాజరుకానున్నారు. టెస్టులకు ముందు ప్రతి అభ్యర్థి సర్టిఫికేట్లు పూర్తిగా పరిశీలించి, అర్హులైన వారినే మైదానంలోకి అనుమతిస్తున్నారు. పరీక్షల నిర్వహణకు అధికారులు కఠినమైన భద్రతా చర్యలు తీసుకున్నారు. అగ్నివీర్ నియామక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరుగుతోందని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఏ వ్యక్తి లేదా సంస్థ ద్వారా ఉద్యోగం పొందవచ్చని ఎవరైనా చెబితే నమ్మవద్దని యువతకు హెచ్చరికలు జారీ చేశారు. ఇలాంటి మోసపూరిత చర్యలు గమనిస్తే వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచిస్తున్నారు. రిక్రూట్మెంట్ ప్రాంగణం భద్రత కోసం దాదాపు 200 మంది పోలీసులు విధులు నిర్వహిస్తున్నారు. అర్హులైన అభ్యర్థులు మాత్రమే గ్రౌండ్‌లోకి ప్రవేశించేందుకు కఠిన నిబంధనలు అమలు చేస్తున్నారు. ఈ రిక్రూట్మెంట్ ద్వారా వేలాది మంది తెలంగాణ యువతకు ఆర్మీలో సేవ చేసే అవకాశం లభించనుంది, ఇది రాష్ట్ర గర్వకారణంగా నిలుస్తోంది.

## అందెశ్రీ మరణం పట్ల మాజీ సీఎం తీవ్ర దిగ్భ్రాంతి

● కవిగా తన పాటలతో, సాహిత్యంతో, కీలక పాత్ర పోషించిన అందెశ్రీ
● అందెశ్రీ మరణం తెలంగాణకు తీరని లోటు ● మాజీ సీఎం కేసీఆర్

తెలంగాణ బ్యూరోప్రతినిధి: ప్రముఖ కవి, 'జయ జయ హే తెలంగాణ' ఉద్యమ గీత రచయిత, డాక్టర్ అందెశ్రీ మరణం పట్ల తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి మరణం పట్ల విచారం తెలుపుతూ తన సంతాపం ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన సాంస్కృతిక ఉద్యమంలో, కవిగా తన పాటలతో, సాహిత్యంతో, కీలక పాత్ర పోషించిన అందెశ్రీ మరణం తెలంగాణకు తీరని లోటని అన్నారు. ఉద్యమ కాలంలో అందెశ్రీతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. అందెశ్రీ మరణంతో శోకతప్త హృదయులైన కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. దివంగత అందెశ్రీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఇక, ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ గారి అకాల మరణం బాధాకరం అని ఎక్స్ వేదికగా మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు. అందెశ్రీ కుటుంబ సభ్యులకు, అభిమానులకు నా ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తున్నాను.. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను అన్నారు. అలాగే, ప్రముఖ కవి, రచయిత, డా. అందెశ్రీ అకాల మరణం పట్ల భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అందెశ్రీ మరణం పట్ల విచారం తెలుపుతూ, కేటీఆర్ గారు తన ప్రగాఢ సంతాపం ప్రకటించారు. వారి మరణం తెలంగాణ సాహితీ లోకానికి, రాష్ట్రానికి తీరని లోటని ఆయన అన్నారు. అందెశ్రీ మరణంతో శోకసముద్రంలో మునిగిన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. డా. అందెశ్రీ పవిత్ర ఆత్మకుశాంతి చేకూరాలని కేటీఆర్ ప్రార్థించారు.

# రాజీవ్ స్వగృహ ఓపెన్ ప్లాట్ల విక్రయం

● 163 ప్లాట్లకు బహిరంగ వేలం -17,18 తేదీల్లో నిర్వహణ ● రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ నవంబరు 15



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : స్వగృహ కార్పొరేషన్ ద్వారా అభివృద్ధి చేసిన లే అవుట్లలో నివాస భవనాల నిర్మాణానికి అనువైన ప్లాట్లను బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నారు. హైదరాబాద్ నగరానికి సమీపంలో ఉన్న తొర్రూర్, బహదూర్ పల్లి, కుర్మల్ గూడ ప్రాంతాల్లోని 163 ఓపెన్ ప్లాట్లను నవంబర్ 17, 18 తేదీల్లో బహిరంగ వేలం ద్వారా విక్రయిస్తున్నట్లు తెలంగాణ రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ వి.పి.గౌతం తెలిపారు. అవుటర్ రింగ్ రోడ్ కు అతి చేరువలోని తొర్రూర్ ప్రాంతంలో 200 %-% నుంచి 500 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న125 ప్లాట్లు, కుర్మల్ గూడ లో 200-300 చదరపు గజాల విస్తీర్ణంలోని 25 ప్లాట్లు, బహదూర్ పల్లిలో 200 -1000 గజాల్లోని 13 ప్లాట్లను విక్రయానికి నోటిఫికేషన్ విడుదల చేశారు. ఎటువంటి వివాదాలు లేని, ఈ ప్లాట్లలో తమ అభిరుచులకు అనుగుణంగా ఇండ్లను నిర్మించుకోవచ్చని, ఈ లే అవుట్లలో ఇప్పటికే మౌలిక వసతుల కల్పన కూడా పూర్తి అయ్యింది. ఈ ప్లాట్ల కొనుగోలుకు ఆసక్తి ఉన్న వారు ఈ నెల 15 వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని మేనేజింగ్ డైరక్టర్ వివరించారు. పెద్ద అంబర్ పేట్ లోని అవికా కన్వెన్షన్ లో నవంబరు 17,18 తేదీల్లో తొర్రూర్ ప్రాంతంలోని 125 ప్లాట్లకు, 18 వ తేదీ మధ్యాహ్నం నుంచి బహదూర్ పల్లి, కుర్మల్ గూడల్లోని ప్లాట్లకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఎండి గౌతమ్ పేర్కొన్నారు.
నచ్చిన ప్లాట్ ఎంపిక కోసం తరలి వస్తున్న ప్రజలు
రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ ఆధ్వర్యంలోని ఓపెన్ ప్లాట్ల విక్రయాలపై అనేక మంది ఆసక్తి కనపరుస్తున్నారు. తొర్రూర్ లోని ప్రాజెక్టు సైట్ లోని ప్లాట్లను స్వయంగా చూసుకుని నచ్చిన ప్లాట్ల నెంబర్లను నోట్ చేసుకుంటున్నారు. ముఖ్యంగా మౌలిక సదుపాయాల గురించి వాకబుచేస్తూ, ఇప్పటికే ఈ లే అవుట్ లో ఇండ్లు కట్టుకుని నివసిస్తున్న వారితో మాట్లాడటం తోపాటు, ప్లాట్ల వాస్తును చూసుకుంటూ సందడి చేస్తున్నారు. తొర్రూర్ లే అవుట్ లో ఉన్న885 ప్లాట్లలో విడతల వారీగా ఇప్పటివరకు 517 ప్లాట్లను విక్రయించారు. మిగిలిన వాటిలో ప్రస్తుతం 125 ప్లాట్లకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నారు. ఈ ప్రాంతంలో గృహావసరాల భూములకున్న డిమాండ్ ఉండటంతో, శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో కొనుగోలుదారులు ఆసక్తి కనపరుస్తున్నారు.



# అవనికేగిన అందెశ్రీ

## మూగబోయిన తెలంగాణ గీతిక గొంతు

**జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం గేయ రచయిత**
**అట్టడుగు స్థాయి నుండి డాక్టరేట్ వరకు ఎదిగిన తీరు**

*గొర్ల కాపరిగా తనదైన శైలిలో అందెశ్రీ పాటలు పాడుతున్నప్పుడు విని పులకరించిపోయిన శృంగేరి మఠానికి సంబంధించిన స్వామీ శంకర్ మహారాజ్ ఆయనను చేరదీసి ఆ గొంతుకు, సాయం చేయటంతో ఎన్నో వందల పాటు రచించి రాష్ట్రవ్యాప్తంగా ప్రసిద్ధం అయ్యారు అందెశ్రీ . అటు సినీ దర్శకుడు, నటుడు, నిర్మాత నారాయణ మూర్తి సినిమాలతో వచ్చిన అవకాశం వినియోగించుకుని ఎన్నో పాటలు రాసారాయన. విప్లవాత్మక సినిమాల విజయం వెనుక ఈ పాటలున్నాయనటంలో సందేహం లేదు. . తెలంగాణ, ప్రకృతి లాంటి అంశాలపై అందెశ్రీ చేసిన గేయరచన అందరినీ ఆనంద డోలికలలో ముంచెత్తిందనే చెప్పాలి. అందెశ్రీ అశువు కవిత్వం చెప్పటంలో దిట్ట. 2006లో గంగ సినిమాకు గానూ నంది పురస్కారాన్ని అందుకున్నారు.*
*బతుకమ్మ సినిమా కోసం అందెశ్రీ మాటలు కూడా రాసారు. అందెశ్రీ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించినందుకుగాను 2025 జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా రూ.కోటి నగదు పురస్కారాన్ని అందుకున్న ఆయన సోమవారం ఆకస్మిక మరణ తెలంగాణ సాహిత్య లోకానికి తీరని లోటు. అందెశ్రీగురించి ఓ సారి పరికిస్తే....*

## తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర



తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ జననీ జయ కేతనం రచించిన ప్రముఖ కవి అందెశ్రీ ఇక లేరు. మూడు రోజుల క్రితం ఆరోగ్యానికి గురైన అందెశ్రీని చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారు జామున అస్తమించారు. గ్రామీణ గీతాలతో పాటు చైతన్య పూరిత గీతాలు, సినీ గేయ గీతాలు రచించిన అందెశ్రీ జాతీయ అవార్డును సైతం దక్కించుకున్నారు. మల్లి విడత తెలంగాణ ఉద్యమ పోరాటంలో అందెశ్రీ కీలక భూమిక పోషించారు. ఎంతోమంది కళాకారులను ప్రోత్సహిస్తూ జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం అంటూ ఆయన రాసిన గీతం కాంగ్రెస్ అధికారంలోకి రాగానే జాతీయగీతంగా ప్రకటించింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. గ్రామీణ ప్రాంతంలో జన్మించిన అందెశ్రీ చదువు రాకపోయినా ఎన్నో గీతాలు రాసి అవార్డులు రివార్డులు సంపాదించి కోట్లాదిమంది ప్రేక్షకులను సంపాదించుకున్నారు. అందెశ్రీ రచించిన గేయానికి ఆయన ఉద్యమ నేపథ్యానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి కాంగ్రెస్ సర్కార్ 15 ఆగస్టు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అందెశ్రీ కు కోటి రూపాయల చెక్కును అందజేశారు. అందెశ్రీ.. 1961 జులై 18వ తేదీన జన్మించారు. ఈయనది.. వరంగల్ జిల్లా జనగాంలోని మద్దూరు స్వస్థలం. అందెశ్రీ చిన్నప్పటి వయస్సులో తండ్రిని కోల్పోయాడు. తల్లె తనను పెంచి పోషించింది. చదుకోలేకపోయినా కూడా పల్లె బాషల్లో జానపద గీతాలు, కథలు విని స్ఫూర్తి పొందారు. శృంగేరి మఠ స్వామీ శంకర్ మహారాజ్ ఆయన పాటలు విని, రచనలకు ప్రోత్సహించారు.అందెశ్రీ.. పూర్తిపేరు అందె ఎల్లయ్య. రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ రచించారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన కీలక పాత్ర పోషించారు. అందెశ్రీకి తెలంగాణ ప్రజల గొంతుకగా పేరుంది. ఈయన జీవితం కాపరిగా ప్రారంభమై, కవిత్వంతో తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి పోషించారు. అందెశ్రీ.. కవిగాను, సినీ గేయ రచయితగా ప్రసిద్ధి చెందారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన అందెశ్రీ.. మలిదశ ఉద్యమంలో "తెలంగాణ ధూంధాం" కార్యక్రమ రూపకర్తగా, 10 జిల్లాల్లో స్ఫూర్తి కలిగించారు. ఈయన రచనలు ప్రకృతి, పల్లె జీవితం, సామాజిక న్యాయం, తెలంగాణ గొంతుకలపై ఆధారపడి ఉన్నాయి.

### అవార్డులు... రివార్డులు...



అందెశ్రీ పాటకు అవార్డులు, రివార్డులు, బిరుదులు దాసోహమన్నాయి. ఆయన మాట, పాట విద్యార్థులకు పాఠాలయ్యాయి. ఎంత ఎత్తు ఎదిగినా ఒదిగి ఉండే నిగర్వి అందెశ్రీ. జయజయహే అంటూ అందె శ్రీ రాసిన గీతం.. ఒక గీతమే కాదు.. తెలంగాణ తల్లికి అందెశ్రీ అలంకరించిన అక్షర సుమమాలు అవి. ఈ గేయం తెలంగాణ రాష్ట్ర గీతంగా మారడం ప్రజాకవిత్వానికి ప్రతీక. అందెశ్రీ అకాల మరణం కేవలం సాహితీ లోకానికే కాదు. యావత్ తెలంగాణ ప్రజానీకానికి, పల్లెపాటలకు తీరని లోటు. కానీ ఆయన మాటలు, పాటలు అజారమరం. అసమాన్యం. అందుకే ఆయన కారణజన్ముడయ్యారు.

### ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

అందెశ్రీ మరణ వార్త తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి అందెశ్రీకి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు చేయాలని సూచించారు. దానికి సంబంధించిన ఏర్పాట్లను పోలీసు లాంఛనాలతో జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు జారీ చేశారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం తరఫున అంత్యక్రియలను నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోంది. స్తులో భాగంగా మంగళవారం ఘట్కేసర్ ప్రాంతంలో కవి అందె శ్రీ కి అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

### ప్రముఖుల నివాళి

అందెశ్రీ మరణ వార్త విన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆయన ఇంటికి వెళ్లి అందెశ్రీ పార్థివ దేహానికి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందే శ్రీ గొప్ప రచయిత అని ఆయన లేని లోటు తీర్చలేనిది అన్నారు. ఒక శిఖరం కూలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. మాజీ సీఎం కేసీఆర్, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, కవులు కళాకారులు, మేధావులు, విజ్ఞులు, బుద్ధి జీవులతో పాటు ఎమ్మెల్సీ కోదండరాం, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు అందె శ్రీ కి సంతాపాన్ని ప్రకటించారు.

### మనసును కదిలించే అద్భుత గీతాలు

అందెశ్రీ కలం నుండి పుట్టిన 'కొమ్మ చెక్కితే బొమ్మరా', 'ఎల్లిపోతున్నావా తల్లి', 'చూడు తెలంగాణ', 'అల్లంత దూరం చూడు', 'ఆడ బ్రతుకు' వంటి పాటలు భావోద్వేగంతో నిండినవి. ఇవి ఆయన సాహిత్య గాఢతను, తెలంగాణ పట్ల ఉన్న ప్రేమను ప్రతిబింబిస్తాయి.అదేవిధంగా 'ఎర్ర సముద్రం' సినిమాలోని 'మాయమైపోతున్నడమ్మా మనిషన్న వాడు' పాట మానవత్వం గురించి చెప్పిన అద్భుత గీతంగా నిలిచింది. ఈ పాటలు అందెశ్రీని సాహిత్య చరిత్రలో చిరస్మరణీయుడిగా నిలబెట్టాయి.అందెశ్రీ రాసిన ప్రతి పాట తెలంగాణ మనసును తాకుతూ, స్ఫూర్తినిస్తూ, కాలాతీతమైన కవిత్వంగా నిలిచిపోయింది.

## తెలంగాణ రాష్ట్ర గీతం



జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం
ముక్కోటి గొంతుకలు ఒక్కటైన చేతనం
తరతరాల చరిత గల తల్లీ నీరాజనం
పదపదాన నీ పిల్లలు ప్రణమిల్లిన శుభతరుణం

జై తెలంగాణ జైజై తెలంగాణ
జై తెలంగాణ జైజై తెలంగాణ

భీమకవికి చనుబాల బీజాక్షరమైన తల్లి
హాలుని గాథాసప్తశతికి ఆయువులూదిన నేల
బృహత్కథల తెలంగాణ కోటి లింగాల కోన

జై తెలంగాణ జైజై తెలంగాణ
జై తెలంగాణ జైజై తెలంగాణ

ప్రజల భాషలో కావ్య ప్రమాణాలు ప్రకటించిన
తెలుగులో తొలి ప్రజాకవి 'పాలకుర్కి' సోమన్న
రాజ్యాన్ని ధిక్కరించి రాములోరి గుడిని గట్టి
కవిరాజై వెలిగె దిశల 'కంచర్ల గోపన్న'

జై తెలంగాణ జైజై తెలంగాణ
జై తెలంగాణ జైజై తెలంగాణ

కాళిదాస కావ్యాలకు భాష్యాలను రాసినట్టి
'మల్లినాథసూరి' మా మెతుకు సీమ కన్నబిడ్డ
ధూళికట్ట నేలినట్టి భౌద్ధానికి బంధువతడు
ధిజ్ఞాగుని గన్న నేల ధిక్కారమే జన్మహక్కు

జై తెలంగాణ జైజై తెలంగాణ
జై తెలంగాణ జైజై తెలంగాణ

'పోతన'దీ పురిటిగడ్డ.. 'రుద్రమ'దీ వీరగడ్డ
గండరగండడు 'కొమురం భీముడే' నీ బిడ్డ
కాకతీయ కళాప్రభల కాంతి రేఖ రామప్ప
గోలుకొండ భాగ్యనగరి గొప్ప వెలుగు చార్మినారు

జై తెలంగాణ జైజై తెలంగాణ
జై తెలంగాణ జైజై తెలంగాణ

రాచకొండ ఏలుబడిగ రంజిల్లిన రేచర్ల
'సర్వజ్ఞ సింగ భూపాలుని' బంగరుభూమి
వాణీ నా రాణి అంటూ నినదించిన కవి కులరవి
'పిల్లలమర్రి పినవీరభద్రుడు' మాలో రుద్రుడు

జై తెలంగాణ జైజై తెలంగాణ
జై తెలంగాణ జైజై తెలంగాణ

'సమ్మక్క'లు 'సారక్క'లు సర్వాయి పాపన్నలు
సబ్బండ వర్ణాల సాహసాలు కొనియాడుతు
ఊరూర పాటలైన 'మీరసాబు' వీరగాథ
దండు నిడిపే పాలమూరు 'పండు గొల్ల సాయన్న'

జై తెలంగాణ జైజై తెలంగాణ
జై తెలంగాణ జైజై తెలంగాణ

కవిగాయక వైతాళిక కళల మంజీరాలు
డప్పు, ఢమరుకము, డక్కి, శారద స్వరనాదాలు
పల్లవుల చిరుజల్లుల ప్రతి ఉల్లము రంజిల్లగ
అనునిత్యము నీ గానం అమ్మ నీవే మా ప్రాణం

జై తెలంగాణ జైజై తెలంగాణ
జై తెలంగాణ జైజై తెలంగాణ

జానపద జనజీవన జావళీలు జాలువార
జాతిని జాగృతపరిచే గీతాల జనజాతర
వేలకొలదిగా వీరులు నేల ఒరిగి పోతెనేమి
తరుగనిదీ నీ త్యాగం మరువనదీ శ్రమ యాగం

జై తెలంగాణ జైజై తెలంగాణ
జై తెలంగాణ జైజై తెలంగాణ

బడుల గుడులతో పల్లెల ఒడలు పులకరించాలి
విరిసే జనవిజ్ఞానం నీ కీర్తిని పెంచాలి
తడబడకుండా జగాన తల ఎత్తుకొని బ్రతుక
ఒక జాతిగ నీ సంతతి ఓయమ్మ వెలగాలి.

జై తెలంగాణ జైజై తెలంగాణ
జై తెలంగాణ జైజై తెలంగాణ



### తెలంగాణ రాష్ట్ర గీతంగా అందెశ్రీ జయ జయహే తెలంగాణ

తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం, పల్లెనీకు వందనములమ్మో, మాయమై పోతున్నడ మ్మో మనిషన్నవాడు, గలగల గజ్జెలబండి, కొమ్మ చెక్కితే బొమ్మరాతోపాటు జన జాతరలో మన గీతం, యెల్లిపోతున్నావా తల్లి, చూడ చక్కని పాటలు రాశారు.2006లో గంగ సినిమాకు పాటలు రాసి నంది పురస్కారం గెలిచారు. బతుకమ్మ సినిమాకు సంభాషణలు రాశారు. విప్లవాత్మక సినిమాలకు పాటలు అందించారు. ప్రధానంగా అందెశ్రీకి తెలంగాణ, దేశవ్యాప్తంగా అనేక పురస్కారాలు లభించాయి.కాకతీయ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. అశువు కవిత్వం చెప్పడంలో అందెశ్రీ దిట్ట. 2014లో అకాడమి ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ డాక్టరేట్, 2015లో దాశరథి సాహితీ పురస్కారం, అదే ఏడాది రావూరి భరద్వాజ సాహితీ పురస్కారం అందుకున్నారు. 2022లో అందెశ్రీకి జానకమ్మ జాతీయ పురస్కారం లభించింది. 2024లో దాశరథీ కృష్ణమాచార్య సాహితీ పురస్కారం, లోక్ నాయక్ పురస్కారం కూడా అందెశ్రీ అందుకున్నారు.

### చదువుకోకపోయినా సహజ ప్రతిభ

పెద్దగా చదువు లేకపోయినా తన సహజ ప్రతిభతో సాహిత్య రంగంలో శిఖరాగ్రాన నిలిచారు. తన కవితలు, పాటల ద్వారా తెలంగాణ రైతు, కార్మిక, పేద ప్రజల మనోగతాన్ని ప్రతిబింబిస్తూ ప్రజాకవి పాత్ర పోషించారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్ర మరువలేనిది. జయజయహే తెలంగాణ అన్నా.., జైబోలో తెలంగాణ అంటూ స్వరాష్ట్ర కాంక్షను రగిలించి, తెలంగాణ ఆత్మగౌరవాన్ని జ్వలింపచేయడంలో ఆయనకు ఆయనే సాటి. తన పాటల ద్వారా సామాజిక న్యాయం, స్వాభిమానాన్ని చాటిచెప్పిన మహా మనిషి అందెశ్రీ. ఆయన పాట రాశారంటే.. ఒక తెలియని ఉత్సాహం, భవిష్యత్ పై ఆశ కనిపిస్తాయి.

### సామాజిక సమస్యలే కవిగా మారిన అందెశ్రీ

సామాజిక సమస్యలను కవితాత్మకంగా చూపాలన్న సంకల్పం ఆయనను ప్రజాకవిగా మార్చింది. నదీ గమనం ఆయన మనసును మార్చింది. ఒక్క మనదేశమే కాదు ప్రపంచంలోని అన్ని ప్రముఖ నదులనూ సందర్శించారు. సరికొత్త అణ్వేషణ సాగించారు. నదీ ప్రవాహం నుంచి ఎన్నెన్నో పాటలు వెల్లువలా రాసుకున్నారు. ఆయన అక్షరాల్లో తెలంగాణ మాండలికం ప్రతిధ్వనిస్తుంది. మాయమౌతున్న మనిషిని చేయితో పట్టుకొచ్చిన మనీషి అందెశ్రీ. గల గల గజ్జెల బండి అంటూ పల్లె ప్రకృతి సౌందర్యాన్ని ప్రతింబింబింపజేసినా, స్వగ్రామంపై భావోద్వేగంతో పల్లే నీకు వందనములమ్మో అని రాసినా, బాల్యంలోనే దూరమైన తల్లిని స్మరించుకుంటూ మాతృప్రేమను వర్ణించేలా చూడా చక్కని తల్లి చుక్కల్లో జబిల్లి అని పాట రాసినా ఆయన గుండె లోతుల్లోనుంచి వచ్చిన పదాలే అవి. జన జాతరలో మన గీతం అంటూ రాసి తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని రగిలించారు. కొమ్మ చెక్కితే బొమ్మరా కొలిచి మొక్కితే అమ్మరా అంటూ పల్లెటూరి మనస్తత్వాలను కళ్లకు కట్టారు.

**తెలంగాణ బ్యూరో ప్రతినిధి : విద్య వెంకట్**
**9391618181**



## ప్రకృతే నా బడి, పల్లెటూరే నా గురువు...

### అందెశ్రీ నోటి మాట...

ప్రకృతే నా బడి, పల్లెటూరే నా గురువు.. ఇదీ ప్రముఖ కవి అందెశ్రీ నోటి మాట. అన్నట్లుగానే పల్లె, ప్రకృతి చుట్టూ అందెశ్రీ పాటలు, సాహిత్య జీవితం గడిచింది. ఆయన అసలైన జీవిత సంపద 'పద' సంపదే. అని సాహితీ వేత్తల ప్రశంసలు అందుకున్న సుకవి, ప్రజాకవి, ప్రకృతి కవి మన అందెశ్రీ. మట్టిలో నుంచి వచ్చిన మాటలే ఆయన పాటలు. పాటలకు సాహిత్యానికి విద్యార్హత ముఖ్యం కాదు.. మనసు ముఖ్యం అని నిరూపించిన మహా కవి మన అందెశ్రీ. ఆయన కలమే కాదు.. గళం కూడా మహాద్భుతం. ఉద్యమ గీతాలైనా, ఉద్వేగాన్ని పెంచే పాటలైనా, ఓదార్చే మాటలైనా, హుషారు పెంచే అక్షరాలైనా అన్నీ అందెశ్రీ సొంతం. ప్రజాకవిత్వానికి ఆయనో ప్రతినిధి. అందెశ్రీ అక్షరం సూటిగా, లోతుగా, మానవతా విలువలతో నిండి ఉంటుంది. అందుకే ఆయన అభ్యుదయ కవి అయ్యారు.

# వరల్డ్ కప్ ఫైనల్స్‌కు తీసుకెళ్లిన కెప్టెన్లు



## 50ఏళ్ల లో ఆరుగురే!

క్రికెట్లో వరల్డ్ కప్ గెలవడం అనేది ప్రతీ కెప్టెన్కు ఒక కల. అది పురుషుల క్రికెట్ అయినా, మహిళల టోర్నీ అయినా. వంద కోట్ల మంది ఆశలను మోస్తూ, జట్టును నడిపించి, ఫైనల్ వరకు తీసుకెళ్లడం అంటే మాటలు కాదు. 1975 నుంచి ఇప్పటి వరకు జరిగిన పురుషుల, మహిళల వన్డే వరల్డ్ కప్ చరిత్రలో, టీమ్ఇండియా ఎన్నోసార్లు ఆ అద్భుతానికి దగ్గరగా వచ్చింది. కానీ, ఆరుగురు కెప్టెన్లు మాత్రమే టీమ్ఇండియాను వన్డే వరల్డ్కప్ టోర్నమెంట్లో ఫైనల్దాకా తీసుకెళ్లారు. ఆరుగురిలో ముగ్గురు కెప్టెన్లే భారత్ను విశ్వవిజేతగా నిలుపగలిగారు. మరి టీమ్ఇండియా మహిళల, పురుషుల జట్టును తుదిపోరు దాకా

**తీసుకెళ్లిన సారథులు ఎవరో చూసేద్దాం!**

తొలి వరల్డ్ కప్ భారత్ క్రికెట్ చరిత్రలో మొదటి అద్భుతం ఇది. 1983లో, అసలు ఎవరికీ అంచనాలు లేని టైమ్లో, కపిల్ దేవ్ నాయకత్వంలోని భారత జట్టు ఏకంగా ఫైనల్కు చేరింది. ఫైనల్లో అప్పటి కింగ్స్, వెస్టిండీస్ను ఢీకొట్టింది. మొదట బ్యాటింగ్ చేసి 183 పరుగులకే ఆలౌట్ అయినా, ఆ తర్వాత 'కపిల్ డెవిల్స్' చేసిన బౌలింగ్ మ్యాజిక్కు, వివ్ రిచర్డ్స్ క్యాచ్కు చరిత్ర సలాం కొట్టింది. వెస్టిండీస్ను చిత్తు చేసి, టీమ్ఇండియాకు మొదటి వరల్డ్ కప్ అందించిన గ్రేట్ కెప్టెన్గా కపిల్ దేవ్ రికార్డుల్లో నిలిచిపోయారు.

**20 ఏళ్ల నిరీక్షణ– 'దాదా' మ్యాజిక్ :** కపిల్ అద్భుతం తర్వాత, మళ్లీ టీమ్ఇండియా ఫైనల్ చేరడానికి 20 ఏళ్లు పట్టింది. 2003లో సౌరభ్ గంగూలీ నాయకత్వంలో, టీమ్ఇండియా ఒక కొత్త ఫైటింగ్ స్పిరిట్తో టోర్నీలో అదరగొట్టింది. సచిన్, సెహ్వాగ్, నెహ్రా ఇలా ప్రతీ ఒక్కరూ చెలరేగడంతో ఫైనల్కు దూసుకెళ్లింది. కానీ, ఫైనల్లో అప్పటికే హ్యాట్రిక్ విజయాలతో ఉన్న ఆస్ట్రేలియా చేతిలో భారత్ దారుణంగా ఓడిపోయింది. గంగూలీ కెప్టెన్గా కప్ గెలవకపోయినా, ఫైనల్ వరకు తీసుకెళ్లిన 'దాదా'గా నిలిచిపోయాడు.

**ఒకే ఒక్క 'రాణి'– రెండుసార్లు ఫైనల్!**

మహిళల క్రికెట్లో ఈ రికార్డు కేవలం మిథాలీ రాజ్ పేరు మీదే ఉంది. టీమ్ ఇండియాను రెండుసార్లు వన్డే వరల్డ్ కప్ ఫైనల్కు తీసుకెళ్లిన ఏకైక కెప్టెన్ మిథాలీ రాజ్. 2005లో ఆస్ట్రేలియా చేతిలో ఓడిపోయి రన్నరప్గా నిలిచాం. ఆ తర్వాత, 12 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత, 2017లో ఇంగ్లాండ్లో జరిగిన వరల్డ్ కప్లో మరోసారి జట్టును ఫైనల్కు చేర్చింది. ఆ ఫైనల్లోనూ భారత్కు నిరాశ మిగిలింది. ఇంగ్లాండ్ చేతిలో 9 పరుగుల స్వల్ప తేడాతో ఓడిపోయింది. రెండుసార్లు కప్ మిస్ అయినా, మిథాలీ మాత్రం మహిళల జట్టుకు లెజెండరీ కెప్టెన్గా మిగిలిపోయింది.

**28 ఏళ్ల తర్వాత– 'కెప్టెన్ కూల్' సిక్సర్ :** 2011 ఏప్రిల్ 02. 28 ఏళ్ల నిరీక్షణకు తెరదించిన రోజు. సొంతగడ్డపై జరిగిన వరల్డ్ కప్లో ఎంఎస్ ధోనీ మ్యాజిక్ చేశాడు. ఒత్తిడిని చిరునవ్వుతో జయిస్తూ, జట్టును ఫైనల్కు చేర్చాడు. ఫైనల్లో శ్రీలంకపై గంభీర్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఇక ధోనీ చివరి వరకు నిలిచి, ఆ ఐకానిక్ సిక్సర్తో ఇండియాకు రెండో వరల్డ్ కప్ అందించాడు. కపిల్ దేవ్ తర్వాత భారత్కు వన్డే వరల్డ్ కప్ అందించిన రెండో కెప్టెన్గా ధోనీ చరిత్ర సృష్టించాడు.

**అన్నీ గెలిచినా– ఫైనల్లో ఓటమి :** 2023 వరల్డ్ కప్– ప్రతీ టీమ్ఇండియా క్రికెట్ ఫ్యాన్కు ఇది మర్చిపోలేని గాయం. రోహిత్ శర్మ కెప్టెన్సీలో టీమ్ఇండియా ఆడిన తీరు అద్భుతం. టోర్నీ మొత్తం వరుసగా 10 మ్యాచ్లు గెలిచి, ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా ఫైనల్కు చేరింది. దీంతో మూడో కప్ పక్కా అని అందరూ ఫిక్స్ అయ్యారు. కానీ, అహ్మదాబాద్లో జరిగిన ఫైనల్లో మళ్లీ ఆస్ట్రేలియా చేతిలోనే బారత్కు ఓటమి తప్పలేదు. రోహిత్ కెప్టెన్సీ అద్భుతమే అయినా, కప్ మాత్రం అందని ద్రాక్షగానే మిగిలింది.

**112 ఏళ్ల కలను నెరవేర్చిన 'కౌర్' సేన :** పురుషుల జట్టు 2023లో మిస్ చేసుకున్న కలను, మహిళల జట్టు 2025లో సొంతగడ్డపై సాధించి చూపించింది. హర్మన్ప్రీత్ కౌర్ నాయకత్వంలోని భారత జట్టు, 112 ఏళ్ల మహిళల క్రికెట్ చరిత్రలో తొలిసారి వరల్డ్ కప్ గెలిచి చరిత్ర సృష్టించింది. 2017లోసచిన్, సెహ్వాగ్, నెహ్రా ఇలా ప్రతీ ఒక్కరూ చెలరేగడంతో ఫైనల్కు దూసుకెళ్లింది. కానీ, ఫైనల్లో అప్పటికే హ్యాట్రిక్ విజయాలతో ఉన్న ఆస్ట్రేలియా చేతిలో భారత్ దారుణంగా ఓడిపోయింది. ఫైనల్లో 9 పరుగుల తేడాతో ఓడిపోయి నిలిచింది. దీంతో భారత్కు వరల్డ్ కప్ అందించిన మూడో కెప్టెన్గా కపిల్, ధోనీ సరసన హర్మన్ప్రీత్ కౌర్ నిలిచిపోయింది.

# టీ20ల్లో అభిషేక్ శర్మే టాప్



పొట్టి ఫార్మాట్లో అభిషేక్ శర్మ సంపూర్ణ ఓపెనర్ అని ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్ కెవిన్ పీటర్సన్ కొనియాడాడు. దీనికి సంబంధించి సోషల్మీడియాలో పోస్ట్ పెట్టాడు. 'అభిషేక్ శర్మ టీ20ల్లో పరిపూర్ణ ఓపెనర్. అలాగే అతడు ధైర్యమున్న, నైపుణ్యమున్న బ్యాటర్. ఇందులో ఆశ్చర్యపోవడానికి ఏమీ లేదు' అని పేర్కొన్నాడు. అభిషేక్ శర్మకు సంబంధించిన ఆసక్తికరమైన రహస్యాన్ని అతడి గురువు, టీమ్ఇండియా మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ బయటపెట్టాడు. బ్యాట్ల విషయంలో అతడికున్న సెంటిమెంట్ను గురించి వెల్లడించాడు. 'మనం అభిషేక్ శర్మ నుంచి ఏమైనా తీసుకోవచ్చు. కానీ అతడి నుంచి బ్యాట్ను మాత్రం ఎవరూ తీసుకోలేరు. అభిషేక్ దీనికోసం పెద్ద యుద్ధమే చేస్తాడు. అవసరమైతే ఏడుస్తాడు కూడా! కానీ అతడు తన దగ్గరున్న వాటిలోంచి.. ఒక్కటంటే ఒక్క బ్యాట్ కూడా ఎవరికీ ఇవ్వడు. అతడి దగ్గర పది బ్యాట్లున్నా.. అతడు మాత్రం పైకి నాకు రెండే బ్యాట్లున్నాయి' అని అంటాడని యువరాజ్ సింగ్ వెల్లడించాడు. అలాగే.. 'అతడు నా బ్యాట్లన్నీ తీసుకుంటాడు. కానీ అతడివి మాత్రం నాకు అస్సలు ఇవ్వడు' అని యువరాజ్ అన్నాడు. ఆ సమయంలో అక్కడే ఉన్న అభిషేక్ శర్మ.. యువరాజ్ వ్యాఖ్యలతో నవ్వులు చిందించాడు. అభిషేక్ శర్మను తీర్చిదిద్దడంలో యువరాజ్ సింగ్ కీలకపాత్ర పోషించాడు. అతడు కొన్నాళ్లు అభిషేక్కు శిక్షణ ఇచ్చాడు. బ్యాటింగ్లో మెలకువలు నేర్పిన విషయం తెలిసిందే.

**జురెల్కు చోటుందా!**

ఇటీవల ముగిసిన ఆసీస్ టూర్లో భాగంగా టీ20ల్లో అభిషేక్ శర్మ అద్భుతంగా రాణించాడు. అయిదు మ్యాచుల్లో 163 పరుగులతో సిరీస్లో అత్యధిక పరుగుల వీరుడిగా నిలిచాడు. ప్లేయర్ ఆఫ్ది సిరీస్ను కైవసం చేసుకున్నాడు. మరో ఓపెనర్ శుభ్మన్ గిల్తో కలిసి ఈ సిరీస్లో మొత్తంగా 188 పరుగుల భాగస్వామ్యాన్ని నమోదు చేశాడు. ఆస్ట్రేలియాలో ఆసీస్పై ఇదే అత్యుత్తమ పార్ట్నర్షిప్. వీరు సౌతాఫ్రికా బ్యాటర్లైన డెవాల్డ్ బ్రెవిస్, ట్రిస్టాన్ స్టబ్స్ ఈ సంవత్సరంలో సాధించిన 187 పరుగుల భాగస్వామ్యం రికార్డును అధిగమించారు. అలాగే అభిషేక్ శర్మ గబ్బా వేదికగా జరిగిన అయిదో టీ20లో తన కెరీర్లో 1000 పరుగుల మైలురాయిని అందుకున్నాడు. అతడు ఈ ఫీట్ను కేవలం 528 బంతుల్లోనే సాధించడం విశేషం.

# 11 బంతుల్లోనే హాఫ్ సెంచరీ

## వరుసగా 8 సిక్సులు

క్రికెట్లో అరుదైన రికార్డు నమోదైంది. ఓ బ్యాటర్ కేవలం 11 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించి చరిత్ర సృష్టించాడు. ఈ ఇన్నింగ్స్లో అతడు వరుసగా ఎనిమిది సిక్సు బాదడం మరో విశేషం. అంటే సిక్సుతోనే అతడు 48 పరుగులు చేశాడన్నమాట. ఇంతకీ ఇది ఏ మ్యాచ్లో నమోదైంది? ఈ **విధ్వంసం సృష్టించింది ఎవరో తెలుసా?**

మేఘాలయ బ్యాటర్ అకాశ్ కుమార్ చౌదరి ఈ అరుదైన ఘనత సాధించించాడు. తాజాగా రంజీ ట్రోఫీ ప్లేట్ గ్రూప్ మ్యాచ్లో అరుణాచల్ ప్రదేశ్తో జరుగుతున్న మ్యాచ్లో ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్కు వచ్చిన ఆకాశ్ విధ్వంసం సృష్టించాడు. ఈ క్రమంలోనే ఫస్ట్ క్లాస్ క్రికెట్ హిస్టరీలోనే అత్యంత వేగవంతమైన అర్ధ శతకం బాదిన బ్యాటర్గా ఆకాశ్ రికార్డుల్లోకెక్కాడు. ఇదివరకు ఈ రికార్డు వేన్ వైట్ (లీసెస్టర్షైర్) పేరిట ఉండేది. అతడు 2012లో లీసెస్టర్షైర్– ఎసెక్స్తో జరిగిన మ్యాచ్లో 12 బంతుల్లో హాఫ్ సెంచరీ చేశాడు. అప్పట్నుంచి ఈ రికార్డ్ తన పేరిట ఉండగా, తాజాగా ఆకాశ్ బద్దలుకొట్టాడు.

**వరల్డ్ రికార్డ్ కూడా!**

ఈ మ్యాచ్లో ఆకాశ్ వరుసగా ఎనిమిది సిక్సర్లు బాదాడు. ఇందులో ఆరు సిక్సు ఒకే ఓవర్లో బాదడం విశేషం. ఈ క్రమంలో ప్రపంచంలోనే ఫస్ట్ క్లాస్ క్రికెట్లో వరుసగా ఎనిమిది సిక్సు బాదిన తొలి ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. ఇది రంజీ ట్రోఫీ రికార్డు మాత్రమే కాదు, ఫస్ట్ క్లాస్ క్రికెట్ చరిత్రలోనూ అత్యంత వేగవంతమైన అర్ధ సెంచరీ కూడా. డొమెస్టిక్, ఇంటర్నేషనల్ క్రికెట్లో వేగవంతమైన హాఫ్ సెంచరీ.కాగా, తొలుత బ్యాటింగ్ చేసిన మేఘాలయ తొలి ఇన్నింగ్స్ను 628–6 (127 ఓవర్లు) స్కోర్ వద్ద డిక్లేర్డ్ చేసింది. ఓపెనర్ అర్పిత్ (207 పరుగులు) డబుల్ సెంచరీతో అదరగొట్టగా, రాహుల్ దలాల్ (144 పరుగులు), కిషన్ లింగ్దో (119 పరుగులు) శతకాలతో రాణించారు. అనంతరం తొలి ఇన్నింగ్స్ను ప్రారంభించిన అరుణాచల్ ప్రదేశ్ 73 పరుగులకే ఆలౌట్ అయింది. మేఘాలయ స్పిన్నర్ ఆర్యన్ (4/16) అద్భుతమైన ప్రదర్శనతో మెరిశాడు. ఆరోన్ 2, దీపు సంగ్మా 2, ఆకాశ్, స్వస్తిక్ తలా 1 వికెట్ తీసుకున్నారు.

ఫస్ట్– క్లాస్ క్రికెట్లో అత్యంత వేగవంతమైన అర్ధ సెంచరీలు

11 బంతులు – ఆకాశ్ కుమార్ అరుణాచల్ ప్రదేశ్ (2025)



12 బంతులు – వేన్ వైట్ ఎసెక్స్ (2012)
13 బంతులు – మైఖేల్ వాన్ వురెన్ గ్రిక్వాలాండ్ వెస్ట్ (1984/85)
14 బంతులు – నెడ్ ఎకర్స్లీ ఎసెక్స్ (2012)
15 బంతులు – ఖలీద్ మహమూద సర్గోధ (2000/01)
15 బంతులు – బందిప్ సింగ్ త్రిపుర (2015/16)

# టీమిండియా కెప్టెన్‌కు నో ప్రమోషన్



భారత మహిళల జట్టుకు తొలి వన్డే వరల్డ్కప్ టైటిల్ను అందించిన కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ను ఘనంగా సత్కరించేందుకు పంజాబ్ ప్రభుత్వం సిద్ధమైంది. వరల్డ్కప్ గెలిచిన జట్టులో పంజాబ్ రాష్ట్రం నుంచి హర్మన్తో పాటు హర్లీన్ డియోల్, అమన్జోత్ కౌర్ ఉన్నారు.వీరి ముగ్గరికి తలా రూ.1.5 కోట్లు చొప్పున నగదు బహుమతి ఇవ్వాలని భగవంత్ మాన్ సర్కార్ నిర్ణయించున్నట్లు తెలుస్తోంది. పంజాబ్ సర్కార్ త్వరలోనే సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం.

**హర్మన్కు నో ప్రమోషన్ :** ప్రస్తుతం డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఉన్న హర్మన్ను ఎస్పీగా ప్రమోట్ చేయనున్నట్లు వార్తలు వచ్చాయి. కానీ సర్వీస్ నిబంధనల ప్రకారం ఎస్పీగా పదోన్నతి పొందాలంటే ఆమె కనీసం 12 నుంచి 15 సంవత్సరాలు సర్వీస్ చేసి ఉండాలి. ఈ క్రమంలోనే హర్మన్ ప్రమోషన్కు బదులగా క్యాష్ ప్రైజ్ అందుకోనుంది. కాగా 2017 వన్డే ప్రపంచకప్లో అద్భుతమైన ప్రదర్శన తర్వాత హర్మన్ను పంజాబ్ ప్రభుత్వం డీఎస్పీ ఉద్యోగంతో సత్కరించింది.కానీ ఆమె గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన చౌదరి చరణ్ యూనివర్సిటీ యూజీసీ గుర్తింపు లేకపోవడంతో వివాదస్పదమైంది. దీంతో హర్మన్ను డీఎస్పీ నుండి కానిస్టేబుల్గా డిమోట్ చేశారు. అయితే ఆ తర్వాత ఆమె లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ నుండి డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ద్వారా తన డిగ్రీని పూర్తి చేసి తిరిగి డీఎస్పీగా నియమించబడింది. అయితే భారత విజయంలో కీలక పాత్ర పోషించిన హర్లీన్ డియోల్, అమన్జోత్ కౌర్లకు ప్రభుత్వ ఉద్యోగం లభించే అవకాశముంది.

# నెవెస్ హెడర్‌తో అగ్రస్థానం లోకి



జోవో నెవెస్ చివరిలో గెలిచిన పారిస్ సెయింట్-జర్మైన్ ఆదివారం లియాన్ను 3–2 తేడాతో ఓడించి లీగ్ 1లో అగ్రస్థానానికి తిరిగి వచ్చింది, స్ట్రాస్బోర్గ్ లిల్లేను ఓడించడంతో ఇమాన్యుయేల్ ఎమెఘూ రెండు గోల్స్ చేశాడు. వారాంతపు మ్యాచ్లో అగ్రస్థానంలోకి ప్రవేశించింది, కానీ శనివారం బ్రెస్ట్ను 3–0 తేడాతో ఓడించిన చిరకాల ప్రత్యర్థి మార్సెయిల్ చేతిలో ఓడిపోయి ఒక పాయింట్ ఆధిక్యంలో ఉంది. గ్రూపమా స్టేడియంలో నెవెస్ 95వ నిమిషంలో హెడర్తో గోల్ చేసే వరకు లూయిస్ ఎన్రిక్ జట్టు ఆధిక్యాన్ని పునరుద్ధరించే అవకాశం జారిపోయినట్లు అనిపించింది. ప్రస్తుత ఛాంపియన్స్ ఇప్పుడు 27 పాయింట్లతో రెండవ స్థానంలో ఉన్న మార్సెయిల్ కంటే రెండు పాయింట్ల ఆధిక్యంలో ఉంది."స్థితిస్థాపకత అనేది నాకు నచ్చిన పదం" అని %ూా+% కోచ్ లూయిస్ ఎన్రిక్ అన్నారు.అతను ఇలా అన్నాడు: "ఈ మ్యాచ్ గెలవడానికి మేము సరైన మనస్తత్వాన్ని చూపించాము. ఇది ముఖ్యం ఎందుకంటే ప్రతికూల పరిస్థితుల్లో, మేము గెలుస్తాము మరియు మేము లీగ్ 1లో మొదటి స్థానంలో ఉన్నాము."ఈ విజయం ఛాంపియన్స్ లీగ్లో బేయర్న్ మ్యూనిచ్ చేతిలో వారం మధ్యలో ఓటమి పాలైన తర్వాత" మంచి ప్రోత్సాహాన్నిచ్చింది.చివరి ఓటమి లియోన్ను ఏడో స్థానానికి నెట్టి, అగ్రస్థానంలో ఉన్న వారి కంటే ఏడు పాయింట్లు వెనుకబడి ఉంది.26 నిమిషాల్లో వారెన్ జైర్-ఎమెరీ విటిన్హా బంతిని పైకి దూసుకెళ్లడంతో సందర్శకులు ముందుకు సాగారు.స్క్వేర్ పాస్ కోసం మధ్యలో ఎంపికలు లేకపోవడంతో, 19 ఏళ్ల ఆటగాడు బదులుగా రాస్పింగ్ డ్రైవ్ను విడుదల చేయాలని నిర్ణయించుకున్నాడు, అది డొమినిక్ గ్రీఫ్ను అతని సమీప పోస్ట్ వద్ద దాటింది.నాలుగు నిమిషాల తర్వాత లియోన్ స్పందించాడు, అఫోన్సో మోరీరా డీప్ నుండి పరుగుతో ఆఫ్సైడ్ ట్రాప్ను ఎగరవేసి, లూకాస్ చెవాలియర్ను దాటడంతో.కానీ మూడు నిమిషాల్లోనే స్ఫుటమైన ఖ్విచా క్వారట్స్?లియా ముగింపు ద్వారా ఆధిక్యాన్ని తిరిగి పొందడంతో ఆతిథ్య జట్టు ఆనందం కోపంగా మారింది.జార్జియన్ను ఓడించే ముందు, టానర్ టెస్మాన్పై విటిన్హా బంతిని తిరిగి గెలవాలని సవాలు చేయడాన్ని నిరసిస్తూ లియోన్ ఆటగాళ్ళు రిఫరీ చుట్టూ త్వరగా గుమిగూడారు.పోర్చుగీస్ ఆటగాడు టెస్మాన్ వెనుక నుండి నేరుగా వెళ్ళినట్లు అనిపించింది, కానీ సమీక్ష తర్వాత స్ట్రైక్ చెల్లుబాటు అయింది.అసిస్టెంట్ కోచ్ జార్జ్ మాసియల్ తన ప్రతిచర్యకు పసుపు కార్డును పొందాడు."మేము వీడియో రిఫరీయింగ్ గురించి మాట్లాడాలి. ఫ్రెంచ్ ఫుట్బాల్ అద్భుతమైన లీగ్ను కలిగి ఉంది, కానీ నిజమైన ఉత్పత్తిని కలిగి ఉండటానికి, మీరు మైదానంలో మూడు జట్లు తమ పనిని చేయాలి" అని మాసియల్ మ్యాచ్ తర్వాత కోపంగా అన్నాడు.లియాన్ వారి అదృష్టాన్ని చూసి విరామానికి వెళ్ళినప్పుడు నికోలస్ టాగ్లియాఫికో విరామానికి నాలుగు నిమిషాల ముందు వుద్వర్న్ను కొట్టాడు.

**యాన్ హృదయ విదారకం :** కానీ ఐన్స్లీ మైట్ల్యాండ్-నైల్స్ రెండవ అర్ధభాగంలో ఐదు నిమిషాలకు టైలర్ మోర్టన్ బంతిని టాప్ నుండి అద్భుతమైన లాఫ్టెడ్ ఫినిషింగ్తో ఆ నిరాశలను తగ్గించారు.ఆ 24 నిమిషాల కోలాహలం తర్వాత మ్యాచ్ మరింత దిగజారింది, దీని ఫలితంగా రెండు జట్లు మార్పులను ప్రకటించాయి, నాలుగు గోల్స్ వచ్చాయి.లియోన్ను ఓడించడానికి చెవాలియర్ మరియు అతని డిఫెన్స్ చివరి డిచ్ హీరోయిక్స్ను ప్రదర్శించాల్సి రావడంతో %ూా+% 80 నిమిషాల్లో అకస్మాత్తుగా రెడ్ అలర్ట్లో పడింది.లీ కాంగ్–ఇన్తో గొడవకు దిగినందుకు రెండవ పసుపు రంగు తీసుకున్న తర్వాత టాగ్లియాఫికో గాయం సమయంలో అవుట్ అయ్యాడు.ఫలితంగా వచ్చిన ఫ్రీ–కిక్ కార్నర్ కోసం వెనుకబడిపోయింది మరియు ఆ సెట్–పీస్ నుండి చిన్న నెవెస్ ఆతిథ్య జట్టును ఆశ్చర్యపరిచాడు.తొడ సమస్యతో స్ట్రాస్బర్గ్ యొక్క చివరి ఐదు లీగ్ అవుట్లను కోల్పోయిన తర్వాత, ఎమెఘూ తిరిగి వచ్చి లిల్లేపై 2–0 తేడాతో విజయం సాధించాడు.హాఫ్ టైమ్లో ఇరువైపులా అతను చేసిన గోల్స్ లియామ్ రోసెనియర్ జట్టును 22 పాయింట్లతో నాల్గవ స్థానానికి చేర్చాయి.సీజన్లో నాల్గవ ఓటమికి గురైన తర్వాత లిల్లే ఐదవ స్థానానికి పడిపోయాడు మరియు ఇప్పుడు స్ట్రాస్బర్గ్ కంటే రెండు పాయింట్ల వెనుకబడి ఉన్నాడు."ఈ మ్యాచ్ మా ఇటీవలి కొన్ని మ్యాచ్ల మాదిరిగానే ఉంది" అని లిల్లే కోచ్ బ్రూనో జెనెసియో అన్నారు."మేము చాలా చెత్తగా ఆడామని లేదా ప్రత్యర్థి మాకంటే గొప్పవారని మీరు చెప్పలేరు. మేము చేసిన తప్పులు మాకు చాలా నష్టం కలిగించాయి మరియు మాకు వైవిధ్యం మరియు చొరవ లేదు."డిఫెండర్ నాథన్ న్గోయ్ తలని క్లియర్ చేసిన డియెగో మోరిరా క్రాస్ను మోకాలికి బాగా సర్దుబాటు చేయడం ద్వారా అరగంట తర్వాత ఎమెఘూ ఆతిథ్య జట్టుకు ఆధిక్యాన్ని అందించాడు.62 నిమిషాల్లో ఫ్రెంచ్ 2018 ప్రపంచ కప్ విజేత ఆలివర్ గిరౌడ్ చేసిన వినాశకరమైన బ్యాక్పాస్ ఎమెఘూను వన్–ఆన్–వన్ ద్వారా పంపింది మరియు 22 ఏళ్ల ఆటగాడు ఎటువంటి తప్పు చేయలేదు.మిగతా చోట్ల, లోరియంట్ మరియు టౌలౌస్ బ్రిటనీలో 1–1తో డ్రాగా ముగించారు.

# బుమ్రా కంటే వరుణ్ ఎంతో బెటర్



పేస్ గుర్రం జస్ప్రీత్ బుమ్రాపై భారత మాజీ క్రికెటర్, ప్రముఖ కామెంటేటర్ సుబ్రమణ్యం బద్రీనాథ్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. ప్రస్తుతం భారత జట్టుకు బుమ్రా కంటే స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఎక్కువ విలువైనవాడని సుబ్రమణ్యం అభిప్రాయపడ్డాడు. చక్రవర్తి గత కొంత కాలంగా అద్భుతంగా రాణిస్తున్నాడని, అందుకే టీ20ల్లో వరల్డ్ నంబర్ బౌలరయ్యాడని అతడు కొనియాడాడు.కాగా ప్రస్తుతం ప్రపంచ క్రికెట్లో అత్యుత్తమ బౌలర్ అంటే అందరికి టక్కున గుర్తు వచ్చేది బుమ్రానే. అయితే బుమ్రా గత కొంతకాలంగా ఫిట్నెస్ సమస్యల వైట్ బాల్ క్రికెట్కు అంతగా ప్రాధన్యం ఇవ్వడం లేదు. అతడు ఎక్కువగా టెస్టు ఫార్మాట్పై దృష్టిసారించాడు. ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్కు దూరమైన బుమ్రా, టీ20 సిరీస్లో ఆడాడు. ఇప్పుడు సౌతాఫ్రికాతో టెస్టు సిరీస్కు సిద్ధంకానున్నాడు.అయితే ఆ తర్వాత జరిగే వన్డే, టీ20 సిరీస్కు అందుబాటులో ఉంటాడో లేదో ఇంకా స్పష్టత లేదు. పొట్టి ప్రపంచకప్కు సమయం దగ్గరపడుతున్నందున సఫారీలతో టీ20లు బుమ్రా ఆడే అవకాశముంది. బుమ్రా ప్రస్తుతం టెస్టుల్లో నంబర్ వన్ బౌలర్గా కొనసాగుతున్నాడు. టీ20ల్లో అయితే బుమ్రా 29 ర్యాంక్లో ఉన్నాడు."వరుణ్ చక్రవర్తి ప్రపంచంలోనే నంబర్ వన్ టీ20 బౌలర్ ఎందుకు అయ్యాడో అతడి గణాంకాలే చెబుతున్నాయి. అతడు బుమ్రా కంటే ఎక్కువ విలువైనవాడు.

# సూర్య సినిమా

## 'జూటోపియా 2'లో శ్రద్ధా వాయిస్

డిస్నీ అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న యానిమేటెడ్ చిత్రం 'జూటోపియా 2' హిందీ వెర్షన్ ప్రకటించిన ప్రత్యేక కార్యక్రమంలో నటి శ్రద్ధా కపూర్ పాల్గొంది. ఈ సందర్భంగా ఆమె, సినిమాలోని ధైర్యవంతమైన మరియు చురుకైన పోలీస్ ఆఫీసర్ జూడీ హాప్స్‌కి హిందీ వాయిస్ ఇవ్వడం పట్ల తన ఆనందాన్ని వ్యక్తం చేసింది. ఈ చిత్రం నవంబర్ 28న భారతదేశవ్యాప్తంగా ఇంగ్లీష్, హిందీ, తమిళం, తెలుగు భాషల్లో విడుదల కానుంది. శ్రద్ధా మాట్లాడుతూ, జూడీ హాప్స్ పాత్ర తన వ్యక్తిత్వానికి చాలా దగ్గరగా ఉందని చెప్పింది. "జూడీ చాలా ఫోకస్డ్, ఎనర్జీతో నిండిపోయిన కేరెక్టర్. ఆమె సీరియస్‌గా ఉండాల్సినప్పుడు ఉంటుంది, అలాగే ఎమోషన్ అవసరమైనప్పుడు మృదువుగా కూడా మారుతుంది. ఆమె లాంటి పాత్రని డబ్ చేయడం నాకు చాలా సరదాగా, ఉత్సాహంగా అనిపించింది," అని శ్రద్ధా వెల్లడించింది. అలాగే, యానిమేటెడ్ పాత్రకి వాయిస్ ఇవ్వడం ఒక కొత్త స్వేచ్ఛతో కూడిన అనుభవమని ఆమె చెప్పింది. "బాల్యంలో మనం చాలామందిని అనుకరించే వాళ్లం. ఇప్పుడు ఒక ఫన్నీ, కూల్ బన్నీకి వాయిస్ ఇవ్వడం చాలా ఎంజాయ్‌మెంట్‌గా అనిపించింది. జూడీ కోపంగా ఉన్నప్పుడు, సరదాగా ఉన్నప్పుడు లేదా సీరియస్‌గా మాట్లాడినప్పుడు ఆ ఎమోషన్‌కి తగినట్టుగా నా వాయిస్‌ని మార్చుకోవడం చాలా క్రియేటివ్‌గా అనిపించింది.




## 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' హ్యూమరస్ టైటిల్ గ్లింప్స్

మాస్ మహారాజా రవితేజ, కిషోర్ తిరుమల దర్శకత్వం వహిస్తున్న అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ #RT76తో అలరించబోతున్నారు . ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని హై ప్రొడక్షన్ వాల్యూస్ తో నిర్మిస్తున్నారు. జీ స్టూడియోస్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. ఇందులో రవితేజ సరసన ఆషికా రంగనాథ్, డింపుల్ హయతి కథానాయికలుగా నటిస్తున్నారు. మేకర్స్ హ్యూమరస్ గ్లింప్స్ ద్వారా సినిమా టైటిల్‌ను రిలీజ్ చేశారు. దర్శకుడు కిషోర్ తిరుమల వాయిస్ ఓవర్‌లో వివరించిన టెంపుల్ అనౌన్స్మెంట్ తో గ్లింప్స్ ప్రారంభమవుతుంది. ఈ అనౌన్స్మెంట్ గురించి రవితేజ క్యారెక్టర్ మాట్లాడుతూ.. 'నా జీవితంలోని ఇద్దరు ఆడాళ్లు నన్ను రెండు ప్రశ్నలు అడిగారు. సమాధానం కోసం చాలా ఆలోచించాను. గూగుల్ ఏఐ అన్నిటిని అడిగాను. మేబి వాటికి పెళ్లి కాకపోవడం వల్ల నన్ను ఇంకా కన్ఫ్యూజ్ చేశాయి. అనుభవం ఉన్న మగాళ్ళని ముఖ్యంగా మొగుళ్ళని అడిగాను. ఆశ్చర్య పోయారే తప్పా ఆన్సర్ మాత్రం ఇవ్వలేకపోయారు. అలాంటి ప్రశ్న మిమ్మల్ని ఏ ఆడవాళు ఆడకూడదని, పెళ్లయిన వాళ్ళకి నాలాంటి పరిస్థితి ఎదురవకూడదని కోరుకుంటూ.. మీ ఈ రామసత్యనారాయణ చెప్పేది ఏమిటంటే.. భర్త మహాశయులకు విజ్ఞప్తి" అంటూ తనను రామ సత్యనారాయణగా పరిచయం చేసుకోవడం, భర్త మహాశయులకు విజ్ఞప్తి టైటిల్ రివిల్ కావడం అదిరిపోయింది. రవితేజ చాలా రోజుల తర్వాత ఫ్యామిలీ ఫ్రెండ్లీ ఎంటర్టైనర్ చేయడం రిఫ్రెషింగ్‌గా ఉంది. తన అద్భుతమైన కామెడీ టైమింగ్, స్క్రీన్ ప్రెజెన్స్‌తో తన వెర్సటిలిటీని ప్రజెంట్ చేశారు. దర్శకుడు కిషోర్ తిరుమల టచ్‌తో టైటిల్ ఫ్యామిలీ ఫీలింగ్ కలిగించింది. గ్లింప్స్ చూస్తే సినిమా పక్కా ఎంటర్టైనింగ్‌గా, మనసుని హత్తుకునేలా ఉండబోతోందని అనిపిస్తోంది. టైటిల్ గ్లింప్స్ ద్వారా, భర్త మహాశయులకు విజ్ఞప్తి' 2026 సంక్రాంతి సందర్భంగా రిలీజ్ కానుందని మేకర్స్ ప్రకటించారు. ఇలాంటి ఫ్యామిలీ ఎంటర్టైనర్ కి సంక్రాంతి పర్ఫెక్ట్ సీజన్.



## నవంబర్ 21న పాంచ్ మినార్

యంగ్ ట్యాలెంటెడ్ రాజ్ తరుణ్ హీరోగా రామ్ కడుముల దర్శకత్వంలో రూపొందిన క్రైమ్ కామెడీ ఎంటర్ టైనర్ 'పాంచ్ మినార్'. గోవింద రాజు ప్రజెంట్ చేస్తున్న ఈ చిత్రాన్ని కనెక్ట్ మూవీస్ ఎల్ఎల్‌పి బ్యానర్ పై మాధవి, ఎమ్ఎస్ఎమ్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన సాంగ్స్, టీజర్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ సినిమా రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేశారు. నవంబర్ 21న ఈ చిత్రం విడుదల కానుంది. రాజ్ తరుణ్, అజయ్ ఘోష్, రాశి సింగ్, శ్రీనివాస్ రెడ్డి ఇంటెన్స్ లుక్‌లో కనిపించిన రిలీజ్ డేట్ పోస్టర్ ఇంట్రస్టింగ్ గా వుంది. ఈ చిత్రంలో రాశి సింగ్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. అజయ్ ఘోష్, బ్రహ్మాజీ, శ్రీనివాస్ రెడ్డి, నితిన్ ప్రసన్న, రవి వర్మ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ట్యాలెంటెడ్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. ఆదిత్య జవ్వాది డీవోపీ కాగా ప్రవీణ్ పూడి ఎడిటర్. 'బేబీ' సురేష్ భీమగాని ఆర్ట్ డైరెక్టర్.



## "గత వైభవం" విజువల్లీ స్పెక్టాక్యులర్

ఎస్ఎస్ దుష్యంత్, ఆషికా రంగనాథ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఎపిక్ ఫాంటసీ డ్రామా గత వైభవ. సింపుల్ సుని దర్శకత్వంలో సర్వెగర సిల్వర్ స్క్రీన్స్, సుని సినిమాస్ బ్యానర్స్ పై దీపక్ తిమ్మప్ప, సుని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఈ నెల 14న విడుదలకు సిద్ధమవుతోంది. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ఈ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో, ఉత్తర అమెరికా, కెనడాలో విడుదల చేయనున్నారు. ఫిల్మ్ ట్రైలర్ రిలీజ్ చేశారు. ఇది నాలుగు విభిన్న కాలాలని చూపిస్తూ అద్భుతమైన ప్రపంచాన్ని ప్రజెంట్ చేసింది. ప్రారంభంలో పోర్చుగీస్ కాలానికి విజువల్స్ ఆకట్టుకున్నాయి. పెద్ద నౌకలో రంధ్రం ఏర్పడి ప్రమాదంలో ఉన్న హీరో, అతని టీం కథని చూపించారు. ఆ తర్వాత కథ దేవలోకానికి మారుతుంది, అక్కడ ఒక ప్రేమ కథ ఆకట్టుకుంది. తర్వాత రాజుల యుగంలోని గ్రామీణ ప్రేమకథలోకి మారుతుంది. తర్వాత ఆధునిక కాలానికి వస్తుంది. ఈ విభిన్న యుగాల్లోనూ హీరో-హీరోయిన్ల ప్రేమ ఎలా కొనసాగుతుందో, ప్రతి యుగంలో ఎదుర్కొనే సవాళ్లు ఎలా ఉంటాయో అద్భుతంగా చూపించారు. చివరికి వారు ప్రజెంట్‌లో కలుస్తారా అన్నది ఆసక్తికరంగా మారింది. దర్శకుడు సునీ అంబీషస్ విజన్ ప్రతి ఫ్రేమ్‌లో కనిపించింది. నలుగురు ఆర్ట్ డైరెక్టర్లు శివకుమార్, ఉల్లాస్ హైదూర్, రఘు మైసూరు ప్రతి యుగానికీ ప్రత్యేకమైన ప్రపంచాన్ని సృష్టించి ప్రొడక్షన్ డిజైన్‌కి ప్రాణం పోశారు. విలియం జె. డేవిడ్ సినిమాటోగ్రఫీ విజువల్ డెప్త్‌తో ఆకట్టుకోగా, జూదా సాండీ సంగీతం ఎమోషన్ ని ఎలివేట్ చేసింది.



## మేల్ ఫెర్టిలిటీ నేపథ్యంగా లవ్ స్టోరీ 'సంతాన ప్రాప్తిరస్తు'

విక్రాంత్, చాందినీ చౌదరి జంటగా నటిస్తున్న సినిమా "సంతాన ప్రాప్తిరస్తు". ఈ సినిమాను మధుర ఎంటర్ టైన్ మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే అందించారు. "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా ఈ నెల 14న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో మూవీ హైలైట్స్ తెలిపారు నిర్మాతలు



మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి. నిర్మాత మధుర శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ... నేను, డైరెక్టర్ సంజీవ్ రెడ్డి పదేళ్లుగా కలిసి జర్నీ చేస్తున్నాం. నేను నిర్మించిన "లేడీస్ అండ్ జెంటిల్ మేన్" మూవీకి రైటర్ గా పనిచేశాడు. ఆ సినిమాకు అప్పటి ఏపీ ప్రభుత్వ నంది పురస్కారాల్లో తృతీయ ఉత్తమ చిత్రంతో పాటు బెస్ట్ ఎడిటర్ గా నవీన్ నూలికి అవార్డ్ వచ్చింది. నవీన్ నూలికి ఎడిటర్ గా తొలి చిత్రమది. ఆ తర్వాత అల్లు శిరీష్ హీరోగా సంజీవ్ దర్శకత్వంలో ఏబీసీడీ రూపొందించాం. సంజీవ్ అహ నా పెళ్లంట అనే వెబ్ సిరీస్ కూడా చేశాడు. ఈ స్క్రిప్ట్ ను సంజీవ్ బాగా హ్యాండిల్ చేశారు. మేము 50 రోజులు షూటింగ్ అనుకుంటే ఆల్ మోస్ట్ అనుకున్నది అనుకున్నట్లే చిత్రీకరణ జరుపుతూ వెళ్లాడు. ఏ కారణంతోనూ సినిమా షూటింగ్ ఆలస్యం కాలేదు. వర్షం కారణంగా ఒకట్రెండు రోజులు షూటింగ్ ఆపాం. అలా మొత్తం 56 డేస్ లో "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా షూటింగ్ పూర్తి చేశాం.

- "సంతాన ప్రాప్తిరస్తు" స్క్రిప్ట్ ను కొందరు పేరున్న హీరోలకు చెప్పాం. హీరోకు స్పెర్మ్ కౌంట్ తక్కువగా ఉంటుంది. ఈ అంశం వల్ల వాళ్లు ఇమేజ్ కు ఇబ్బంది అవుతుందని మూవీ చేయలేదు. బాలీవుడ్ లో ఆయుశ్మాన్ ఖురానా ఇలాంటి డిఫరెంట్ సబ్జెక్ట్స్ చేస్తూ స్టార్ గా ఎదిగాడు. మనవాళ్లు కూడా ఆయనలా ప్రయత్నించవచ్చు. ఆ తర్వాత కొత్త అబ్బాయితో వెళ్దాం ఎలాంటి ఇమేజ్ ఇబ్బందులు ఉండవని విక్రాంత్ ను తీసుకున్నాం.
- మేల్ ఫెర్టిలిటీ సమస్య నేపథ్యంగా సినిమా ఉన్నా, మంచి ప్యాడింగ్ ఆర్టిస్టులతో ఎంటర్ టైనింగ్ గా సినిమా ఉంటుంది. కామెడీ ఎక్కడా కావాలని ఇరికించినట్లు ఉండదు. చాలా ఆర్గానిక్ గా ఉంటుంది. ఇప్పటి ట్రెండ్ ఎంటర్ టైన్ మెంట్ ఎలా ఉంటుందో అలాంటి ఫన్ క్రియేట్ చేశాం. వెన్నెల కిషోర్, తరుణ్ భాస్కర్, అభినవ్ గోమటం, మురళీధర్ గౌడ్..ఇలా కాస్టింగ్ అంతా మిమ్మల్ని బాగా ఎంటర్ టైన్ చేస్తారు. స్క్రిప్ట్ వరకే నేను ఇన్వాల్వ్ అయ్యాను. డైరెక్షన్ మొత్తం సంజీవ్ చూసుకున్నాడు. మంచి లవ్ స్టోరీ, ఎమోషన్ ఉన్న క్లీన్ ఎంటర్ టైనింగ్ మూవీ మాది. సామజవరగమన తర్వాత మళ్లీ తెలుగులో వస్తున్న క్లీన్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ "సంతాన ప్రాప్తిరస్తు".

నిర్మాత నిర్వి హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ..."సంతాన ప్రాప్తిరస్తు" సినిమాతో నిర్మాతగా మీ ముందుకు రావడం హ్యాపీగా ఉంది. నేను ఐటీ సెక్టార్ నుంచి వచ్చాను. "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా ఐటీ ఎంప్లాయ్ నేపథ్యంగా ఉంటుంది కాబట్టి మా ఫ్రెండ్స్ అంతా బాగా రిలేట్ అవుతున్నారు. ట్రైలర్ వాళ్లకు బాగా నచ్చింది. సెన్సబుల్ ఇష్యూను, సెన్సిటివ్ గా చూపిస్తూ సెన్సేషన్ క్రియేట్ చేయాలని ఈ సినిమాను ప్రారంభించాం.

- యూఎస్‌లో మాది సక్సెస్ ఫుల్ కంపెనీ. అమెరికాలో టాప్ 200 కంపెనీస్‌లో తెలుగు వారివి నాలుగు కంపెనీలు ఉన్నాయి. అందులో మా ఫ్రెండ్లీ కన్సల్టెన్సీ ఒకటి.

## సందీప్ కిషన్ హీరోగా "సిగ్మా" పవర్‌ఫుల్ లుక్

దక్షిణాదిలోని అత్యంత విశ్వసనీయ, హై ప్రొడక్షన్ వాల్యూస్, గ్లోబల్ ప్రమోషనల్ రీచ్ గల ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ సుబాస్కరన్ లైకా ప్రొడక్షన్స్ నిర్మాణంలో జాసన్ సంజయ్ దర్శకత్వంలో యాక్షన్-అడ్వెంచర్ కామెడీ "సిగ్మా" చిత్రం 65 రోజుల షూటింగ్ విజయవంతంగా పూర్తి చేసుకున్నట్లు అనౌన్స్ చేశారు. నాలుగు నెలల పాటు జరిగిన షూటింగ్ ఇప్పుడు సినిమా షెడ్యూల్‌లో 95% పూర్త యింది. ఈ చిత్రానికి "సిగ్మా" అనే టైటిల్ ఫిక్స్ చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో హీరో సందీప్ కిషన్ యాక్షన్ అవతార్ కనిపించారు. బంగారం, నోట్ల కట్టల మధ్య కూర్చొని, తన చేతికి బ్యాండేజ్ కడుతు న్నట్లుగా కనిపించిన సందీప్ లుక్ అదిరిపో యింది. ఈ పవర్ ఫుల్ ఫస్ట్ లుక్ పోస్టర్ ద్వారా హీరో పాత్రలోని ఇన్‌టెన్స్ యాంగి ల్‌తో పాటు సినిమా ట్రెజర్ హంట్ కథాం శాన్ని సూచిస్తోంది. "సిగ్మా" కథ ఒక ధైర్య శాలి, నియమాలకు అతీతమైన వ్యక్తి నేపథ్యంలో వుంటుంది. అతని ప్రయాణం థ్రిల్లింగ్ ట్రెజర్ హంట్, హై-స్టేక్స్ క్రిమినల్ హీస్ట్ అంశాలతో కలిపి, యాక్షన్, అడ్వెంచర్‌గా వుంటుంది. ఈ చిత్రంలో సందీప్ కిషన్ పూర్తి స్థాయి యాక్షన్ హీరోగా అలరించనున్నారు. భాషా, ప్రాంతీయ హద్దులను దాటి అతని నటన ప్రేక్షకులను ఆకట్టుకుంటూ, అతడిని పాన్-ఇండియన్ స్టార్‌గా నిలబెడుతుంది ఈ చిత్రంలో ఫరియా అబ్దుల్లా, రాజు సుందరం, అన్బు థాసన్, యోగ్ జాపీ, సంపత్ రాజ్, కిరణ్ కొండ, మహాలక్ష్మి, సుదర్శనన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మరికొన్ని ఎక్సయిటింగ్ అతిథి పాత్రలు ఉన్నాయి.



## స్ట్రీమింగ్‌కి రెడీ అయిన "మిత్రమండలి"

బన్నీ వాస్ సమర్పణలో బివి వర్క్స్, సప్త అశ్వ మీడియా వర్క్స్ బ్యానర్స్ పై విజయేందర్ రచనా దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం 'మిత్ర మండలి'. ప్రియదర్శి, నిహారిక ఎన్ ఎం హీరో హీరోయిన్లుగా జంటగా నటిస్తూ వెండి తెరపై ప్రేక్షకులను ఎంతగానో అలరించారు. కళ్యాణ్ మంతెన, భాను ప్రతాప, విజయేందర్ రెడ్డి తీగల నిర్మించిన ఈ చిత్రానికి ఆర్ ఆర్ ధ్రువన్ సంగీతాన్ని అందించగా సిద్ధార్థ సినిమాటోగ్రఫీ చేశారు. ఈ చిత్రంలో బ్రహ్మానందం, వెన్నెల కిషోర్, సత్య, విష్ణు ఓయు, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా, వీటీవీ గణేష్ తదితరులు ముఖ్యపాత్రలు పోషించారు. ఈ ఏడాది అక్టోబర్ 16వ తేదీన విడుదలైన ఈ చిత్రం థియేటర్లలో ప్రేక్షకుల నుండి మంచి ఆదరణ పొందింది. అదేవిధంగా ఇప్పుడు దేశవ్యాప్తంగా అమెజాన్ ప్రైమ్ లో టాప్ ౨2 ట్రెండింగ్ లో నిలిచింది. ప్రస్తుతం టాప్ ౨1 ట్రెండింగ్ లో ఉన్న కాంతార చిత్రానికి పోటీగా నిలుస్తూ మరింత వేగంగా ప్రేక్షకులను అలరిస్తూ మిత్ర మండలి దూసుకు వెళ్తోంది. ఒక పట్టణంలోని నలుగురు మిత్రుల మధ్య జరిగే ఫన్నీ సన్నివేశాలను సహజంగా గా చూపిస్తూ, వారి మధ్య జరిగే సన్నివేశాలను, సందర్భాలను పూర్తి స్థాయిలో వినోదభరితంగా చూపించిన ఈ చిత్రం ప్రేక్షకులను పూర్తిస్థాయిలో వినోదపరిచింది.



## క్రిస్మస్ సందర్భంగా డిసెంబర్ 25న 'దండోరా'

నేషనల్ అవార్డ్ గెలుచుకున్న చిత్రం 'కలర్ ఫోటో'..బ్లాక్‌బస్టర్ మూవీ 'బెదురులంక 2012' చిత్రాలను నిర్మించి అందరి దృష్టిని ఆకర్షించిన లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత రవీంద్ర బెనర్జీ ముప్పానేని రూపొందిస్తోన్న తాజా చిత్రం 'దండోరా'. మురళీకాంత్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ మూవీ చిత్రీకరణ దశలో ఉంది. తాజాగా ఈ సినిమాను క్రిస్మస్ సందర్భంగా డిసెంబర్ 25న రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన పోస్టర్ రిలీజైంది. పోస్టర్‌ను గమనిస్తే ఇన్నోవేటివ్‌గా ఉంది. ఓ ఖాళీ ప్రాంతంలో తవ్విన గొయ్యి కనిపిస్తోంది. అందులో ఈ ఏడాదికి డ్రామటిక్‌గా ముగింపునిస్తున్నాం అనే



క్యాప్షన్‌తో రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. ఇప్పటికే వెర్సటైల్ ప్రమోషనల్ కంటెంట్‌తో ఎక్స్‌పెక్టేషన్స్ పెంచుకుంటోన్న దండోరా సినిమా సామాజిక స్పృహను కలిగించే అంశంతో తెరకెక్కుతోంది. అగ్ర వర్ణాలకు చెందిన అమ్మాయిల ప్రేమించి పెళ్లి చేసుకున్నా, అగ్ర వర్ణాలకు ఎదురు తిరిగినా ఎలాంటి దౌర్జన్యకాండ జరుగుతున్నాయనే అంశాన్ని ఆధారంగా చేసుకుని దండోరా సినిమాను తెరకెక్కిస్తున్నారు. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో మన పురాతన ఆచారాలు, సాంప్రదాయాలను ఆవిష్కరిస్తూనే వ్యంగ్యం, చక్కటి హాస్యం, హృదయాన్ని హత్తుకునే భావోద్వేగాల కలయికగా ఈ సినిమాను ఆవిష్కరిస్తున్నారు.


PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044